మరవరాని మన చరిత్ర
రూ॥40/-
పేజీలు:40

నవచేతన పబ్లిషింగ్ హౌస్
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(అబిడ్స్),హిమాయత్‌నగర్, కొండాపూర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్ హన్మకొండ.

www.prajapakasham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★



రెండవ ఎఎన్ఎంలను రెగ్యులర్ చేసే వరకు పోరాటం 03

సంపుటి 07, సంచిక: 228 | శుక్రవారం | 19-07-2024 | కరీంనగర్ Published from: Karimnagar, Hyderabad, Khammam, Mahabubnagar పేజీలు: 8+8 | వెల రూ. 5.00






# రుణమాఫీ సంబురం

రైతు రుణమాఫీ అమలు చేయడంపై తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వేడుకలు మిన్నంటాయి. బ్యాంకులకు అప్పు పడిన రైతుల రుణాలను సాయంత్రం చిన్న క్లిక్ రూ.లక్ష వరకు మాఫీ చేయడంతో సన్న, చిన్నకారు రైతులలో ఆనందాన్ని నింపింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం లబ్ధిచేకూర్చడంపై రైతులు సంబరాల్లో మునిగిపోయారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. 32 జిల్లాల్లో రైతులతో పాటు కాంగ్రెస్ శ్రేణులు కలిసి పెద్దఎత్తున బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. పొలాలు, కల్లాలు, రైతువేదికలు రైతుల ఆనందో త్సాహాలతో నిండిపో యాయి. గురువారం ఉదయం పొలాలలకు వెళ్ళిన రైతులు సాయ ంత్రం రుణమాఫీ ప్రక్రియ జరగడంతో ఆనందంతో ఇంటికి తిరిగి రావడం కనిపించింది. ఏ గ్రామంలో చూసినా రైతు పంట రుణ మాఫీ గురించి చర్చించు కున్నారు. ఇక తమ కష్టాలు తీరాయని, సాఫీగా వ్యవసాయం చేసుకుంటామని రైతులు ధీమాను వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలనాగేశ్వరరావు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.రుణమాఫీ ప్రక్రియను గురువారం ప్రారంభించిన ప్రభుత్వం లక్ష రూపాయల వరకు రుణమున్న 10,83,004 మందికి రైతులకు సంబంధించి 11,50,193 ఖాతాల్లో రూ.6098.93 కోట్లను ఏకకాలంలో జమ చేసింది. దీంతో పంట రుణాలకు సంబంధించి బ్యాంకులకు ఇప్పటివరకు లక్ష వరకు అప్పులున్న రైతులందరూ రుణ విముక్తులయ్యారు. రెండవ దశలో రూ.1.50లక్షల వరకు, చివరిగా రూ.2 లక్షల వరకు ఉన్న రైతుల రుణాలను ఆగస్టు లోపు చెల్లించి దాదాపుగా 40 లక్షలమంది రైతులను రుణ విముక్తి చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

దేశానికే అన్నం పెడుతున్న అన్నదాతలను రుణ విముక్తి చేసే గొప్ప కార్యక్రమంలో పాల్గొని దేశానికి ఆదర్శంగా నిలబడే అవకాశం తెలంగాణ ప్రజలు నాకు ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉంది. నా 16 ఏళ్ల రాజకీయ జీవితంలో ఈరోజు మరుపురాని రోజు.రుణమాఫీకి రేషన్ కార్డు ప్రాతిపదిక కాదు. రుణమాఫీకి పాస్ బుక్కే కొలబద్ద. భూమి ఉండి, ఆ భూమికి పాసు బుక్ ఉండి, పాసుబుక్కుపై రుణం తీసుకుంటే దానిని మాఫీ చేస్తాం. కొందరు దొంగలు చేసే దొంగ మాటలను నమ్మొద్దు.'

–ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

## కాంగ్రెస్ మాట ఇస్తే శిలాశాసనం

దేశానికే ఆదర్శంగా తెలంగాణ ప్రభుత్వం

రైతులకు రుణమాఫీ చెక్కులు అందజేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు

ప్రజాపక్షం/హైదరాబాద్

ఇప్పటి వరకు ఆ మోడల్, ఈ మోడల్ అని పలువురు చెప్పుకున్నారు. రూ.2 లక్షల రైతు రుణమాఫీతో ఇక నుంచి తెలంగాణ ప్రభుత్వం దేశానికి, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా, నమూనాగా నిలుస్తుంది. కాంగ్రెస్ మాట ఇస్తే శిలా శాసనమని రుణ మాఫీ ప్రక్రియ ప్రారంభం ద్వారా మరోసారి రుజువు అయింది. దేశానికే అన్నం పెడుతున్న అన్నదాతలను రుణ విముక్తి చేసే గొప్ప కార్యక్రమంలో, పాల్గొని దేశానికి ఆదర్శంగా నిలబడే అవకాశం తెలంగాణ ప్రజలు తనకు ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉంది'' అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. జడ్‌పిటిసి సభ్యునిగా, ఎంఎల్‌సిగా, ఎంఎల్‌ఎగా, తరువాయి 2లో

## ఇతర అప్పుల్లో జమ చేయొద్దు

బ్యాంకర్ల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన రైతు రుణమాఫీ నిధులను ఇతర అప్పులకు ఎట్టి పరిస్థితుల్లో జమ చేయవద్దని, తద్వారా రైతులను ఇబ్బందిపెట్టవద్దని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు బ్యాంక్ అధికారులకు సూచించారు. రైతు రుణమాఫీ నిధులను బ్యాంకర్లు జమ చేసుకుని, భవిష్యత్ అవసరాల కోసం రైతులకు వెంటనే రుణాలు మంజూరు చేయాలన్నారు. రైతు రుణమాఫిపైన హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో బ్యా ంకర్ల సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశంలో భట్టితో పాటు వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు తరువాయి 2లో

## 23 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

24న శాసనమండలి సమావేశం

25వ తేదీన బడ్జెట్ !



ప్రజాపక్షం/హైదరాబాద్

శాసనసభ బడ్జెట్ సమావేశాలు ఈనెల 23 నుంచి ప్రారంభం కానున్నాయి. ఆ మరుసటి రోజు 24న శాసనమండలి సమావేశాలు నిర్వ హించనున్నారు. ఈ నెల 25న పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయి. దీనికి సంబంధించి నోటిఫికేషన్‌ను గవర్నర్ గురువారం జారీ చేశారు. సుమారు పది రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. మొదటి రోజున అసెంబ్లీలో కంటోన్మెంట్ తరువాయి 2లో

## రోడ్లపై వ్యర్థాల వల్లే..

వీధి కుక్కల స్వైర విహారంపై హైకోర్టు ఆగ్రహం



ప్రజాపక్షం/హైదరాబాద్

చిన్నారులపై వీధికుక్కల దాడిపై తెలంగాణ హైకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. కుక్కలదాడిని రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటూ అసహనం వ్యక్తం చేసింది. శునకాల బారి నుంచి పిల్లలను రక్షించేందుకు పరిష్కార మార్గాలను అన్వేషించాలని సూచించింది. వచ్చేవాయిదాకు పరిష్కార మార్గాలతో రావాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. వాదనల సందర్భంగా జిహెచ్‌ఎంసి పరిధిలో 3.80 లక్షలవీధి కుక్కలున్నాయని ప్రభుత్వం తెలిపింది. వాటిని సంరక్షణ తరువాయి 2లో

## పరీక్షా కేంద్రాల వారీగా 'నీట్' ఫలితాలు ప్రకటించండి

ఎన్‌టిఎకు సుప్రీంకోర్టు ఆదేశం

20వ తేదీ మధ్యాహ్నం 12 గంటలలోపు వెబ్‌సైట్‌లో ఉంచాలని సూచన

విచారణ 22కు వాయిదా




**న్యూఢిల్లీ :** నీట్‌యుజి పేపర్ లీకేజీ, పరీక్ష నిర్వహణలో అవకతవకలపై విచారణ జరుపుతున్న భారత సర్వోన్నత న్యాయస్థానం పరీక్ష కేంద్రం, నగరాల వారీగా వాటి ఫలితాలు ప్రకటించాలని ఎన్‌టిఎను గురువారం ఆదేశించింది. ఈ నెల 20వ తేదీ మధ్యాహ్నం 12 గంటలలోపు వాటిని వెబ్‌సైట్ లో అందుబాటులో ఉంచాలని పేర్కొంది. నీట్ యుజి సంబంధిత పిటిషన్‌లను ఈనెల 22న తిరిగి విచారిస్తామని సుప్రీంకోర్టు పేర్కొంది. పరీక్ష కేంద్రాల వారీగా ఫలితాలను వెల్లడించేటప్పుడు విద్యార్థుల వివరాలు కనిపించకుండా చూడాలని సూచించింది. అంతకుముందు విస్తృత స్థాయిలో అక్రమాలు జరిగాయని(లీక్ అయ్యిందని) గుర్తిస్తేనే రీటెస్ట్‌కు ఆదేశించగలమని కోర్టు స్పష్టం చేసింది. అలాగే పిటిషనర్లకు వచ్చిన కనీస మార్కులపై సమాచారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.సొలిసిటర్ జనరల్ వెల్లడించిన వివరాల ప్రకారం, కేవలం 131మంది విద్యార్థులు మాత్రమే రీటెస్ట్ కోరుతున్నారు. తీర్పు కోసం ఎదురుచూస్తున్నారు!సామాజిక పరిణామాల దృష్ట్యా నీట్ పరీక్షకు సంబంధించిన పిటిషన్ల విచారణకు తాము ప్రాముఖ్యం ఇస్తామని సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్ తెలిపారు. ఈ వ్యవహారంలో కోర్టు నుంచి ఎలాంటి తీర్పు వస్తుందోనని లక్షలాది మంది విద్యార్థులు ఎదురు చూస్తున్నారని సిజెఐ అన్నారు. అలాగే పిటిషనర్లు, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నుంచి మరింత సమాచారాన్ని అడిగారు. 'మొత్తంగా మెడికల్ సీట్లు ఎన్ని ఉన్నాయి? పిటిషన్లు వేసిన విద్యార్థులు నీట్ పరీక్షలో పొందిన కనీస మార్కులు ఎన్ని? అసలు ఎంతమంది విద్యార్థులు కోర్టును ఆశ్రయించారు?' అని న్యాయవాదుల్ని తరువాయి 2లో

## ఉద్రిక్తంగా చలో రాజ్‌భవన్



కార్మిక సంఘాల నేతలు అరెస్టు

శ్రావణపల్లి బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించాలి

కేంద్రలోని బిజెపి ప్రభుత్వం బొగ్గు బావుల వేలం రద్దు చేయాలని కార్మిక సంఘాల నేతల డిమాండ్

ప్రజాపక్షం / హైదరాబాద్



సింగరేణికి శ్రావణపల్లి బొగ్గు బ్లాకును కేటాయించాలని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బొగ్గు బావుల వే లాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మిక సం ఘాలు నిర్వహించిన ఛలో రాజ్‌భవన్ కార్యక్రమం ఉద్రిక్తంగా మారింది. వివిధ కార్మిక సంఘాల నాయకులు, సింగరేణి కార్మికులు ఖైరతాబాద్ రైల్వే స్టేషన్ నుండి రాజ్‌భవన్‌కు వెళ్లి గవర్నర్‌కు వినతి పత్రం ఇచ్చేందుకు ప్రయత్నించగా వారిని పోలీసులు అనుమతించలేదు. రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసేందుకు అనుమతి లేదని, అనుమతి లేకుం డా రాజ్‌భవన్‌కు వెళ్లవద్దని కార్మిక సంఘాల నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కార్మిక నేతలకు, పోలీసులకు మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. ఈ సందర్భంగా ఆయా నేతలను పోలీసులు అరెస్టు చేశారు. బొగ్గు గనుల ప్రైవేటీకరణను నిలిపివేయాలని, శ్రావణపల్లి బొగ్గు బ్లాక్ ను సింగరేణికి కేటాయించాలని కార్మికులు నినదించారు. ఈ సందర్భంగా కార్మిక సం ఘాల నాయకులు మాట్లాడుతూ బొగ్గు గనుల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకునే వరకు ఉద్యమిస్తామని ప్రకటించారు. బొగ్గు గనుల వేలం పాటలోఆదాని, అంబాని లాంటి వారు పాల్గొని తమ గ్రూప్‌లకు బొగ్గు గనులను తీసుకునేందుకు ధరలు పెంచితే ఆ స్థాయిలో సింగరేణి లాంటి సంస్థలు ధరలు పెంచలేవని, అప్పుడు బడా బాబులకే అవి దక్కుతాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అదే జరిగితే కార్మికుల పరిస్థితి ఏమిటని వారు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి.యూసుఫ్ మాట్లాడుతూ బొగ్గు గనులను వేలం వేస్తే భవిష్యత్తులో బొగ్గు ధరలు విపరీతంగా పెరిగి బొగ్గు లభ్యమవ్వడం కష్టమౌతుందని ఫలితంగా విద్యుత్ ఛార్జీలు పెరిగే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వ రంగంలో సింగరేణి ఉండడం వల్ల వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉన్నాయని, అది ప్రైవేటు చేతికి వెళితే ఆ ఉద్యోగులు, కార్మికుల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతుందన్నారు. రాష్ట్ర ప్ర భుత్వం కూడా ఈ విషయంలో అంటీ ముట్టనట్టుగా మా ట్లాడుతోందని, కొత్తగా బొగ్గు గనులు వస్తే అవి కేంద్రం ఆధీనంలోకి తీసుకునే అవకాశాలు ఉంటాయి తప్పితే సింగరేణికి నష్టం ఉండదనడం శోచనీయమన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో తరువాయి 2లో

## డిఎస్‌సి వాయిదా పిటిషన్‌పై విచారణ 28కి వాయిదా




ప్రజాపక్షం/హైదరాబాద్

ప్రభుత్వం నిర్వహిస్తున్న డిఎస్‌సి పరీక్షను నిలిపివేసేలా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని దాఖలైన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని, విద్యా శాఖకు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 28కి వాయిదా వేసింది. ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేయడానికి విద్యాశాఖ ఈ ఏడాది ఫిబ్రవరిలో జారీ చేసిన నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని కోరుతూ పలువురు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ పుల్లా కార్తిక్ విచారణ చేపట్టారు. డిఎస్‌సి తరువాయి 2లో

## 'భద్రాద్రి'లో కుండపోత వాన



జిల్లాలో556 మి.మీ వర్షపాతం

తాలిపేరు, కిన్నెరసాని,పెద్దవాగు ప్రాజెక్టుల నుండి నీరు విడుదల

పిడుగుపాటుకు ఇద్దరు మృతి

భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి ప్రమాదపు అంచున పెద్దవాగు



ప్రజాపక్షం/భద్రాచలం

అల్పపీడన ద్రోణి ప్రభావంతో భద్రాద్రి జిల్లాలో కుండపోత వాన కురుస్తోంది. గడిచిన 24 గం.లలో జిల్లాలో 556 మి.మీ వర్షపాతం నమోదైంది. అత్యధికంగా చంద్రుగొండ మండలంలో 60 మిమీ, అత్యల్పంగా చర్ల మండలంలో 3 మి.మీ వర్ష పాతం నమోదైంది. ఆకాశానికి చిల్లు పడినట్లుగా ఎకధాటిగా వాన పడుతుండటంతో జనజీవనానికి అంతరాయం ఏర్పడింది. జిల్లాలోని వాగులు వంకలు పొంగి పొర్లు తున్నాయి. తాలిపేరు, కిన్నెరసాని, పెద్దవాగు ప్రాజెక్టులతో పాటు పలుసుబొంద,మూక మామిడి ప్రాజెక్టులు నీటితో నిండటంతో జలకళ సంతరించుకుంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రాజెక్టుల్లో జలకళ ఉట్టిపడుతోంది. చర్లలో గల తాలిపేరు ప్రాజెక్టు భారీగా వరద నీరు వచ్చి చేరింది. దీంతో ప్రాజెక్టు గేట్లు ఎత్తి 87303 క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న గోదావరి నదిలోనికి విడుదల చేశారు. అదే విధంగా కిన్నెరసాని ప్రాజెక్టు గేట్లు ఎత్తిన అధికారులు 1000 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. నీటి విడుదల ఆగిపోయేంత వరకు సుమారు 40 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అశ్వారావుపేట సమీపంలోని పెద్దవాగు ప్రాజె క్టు గేట్లను లేపి 30 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. పెద్దవాగు ప్రాజెక్టు దిగువ ప్రాంతాలు తరువాయి 8లో



## రెడ్ అలెర్ట్

4 రోజులు భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు

ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్రంలో రాగల నాలుగు రోజుల పాటు అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు ప్రకటించారు. ఈ మూడురోజుల పాటు పలు జిల్లాలకు రెడ్ అలెర్ట్‌ను జారీ చేశామని వెల్లడించారు. దక్షిణ, పరిసర ఉత్తర బంగాళాఖాతంలో ఒక అల్పపీడనం ఏర్పడినట్లు తెలిపారు. దీని అనుబంధ ఆవర్తనం మధ్య ట్రోపోస్ఫియర్ వరకు విస్తరించి, ఎత్తుకు వెళ్లే కొద్దీ నైరుతి దిశ వైపు వంగి ఉందన్నారు. పశ్చిమ మధ్య ఆనుకొని ఉన్న వాయువ్య బంగాళాఖాతం పరిసరాల్లో ఉన్న అల్పపీడనం సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందన్నారు. వాయువ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడిందని, రాబోయే రెండుమూడు రోజుల్లో బలపడి వాయువ్య దిశగా ఒడిశా తీరం వైపు కదిలే అవకాశం తరువాయి 8లో

## పట్టాలు తప్పిన చండీగఢ్–డిబ్రూగఢ్ ఎక్స్‌ప్రెస్‌రైలు

నలుగురు మృతి, మరో 20 మందికి గాయాలు



**గోండా/న్యూఢిల్లీ :** ఉత్తరప్రదేశ్‌లో మరో రైలు ప్రమాదం సంభవించింది. చండీగఢ్–డిబ్రూగఢ్ ఎక్స్‌ప్రెస్‌రైలు పట్టాలు తప్పింది. ఎక్స్‌ప్రెస్‌కు చెందిన నాలుగు బోగీలు గురువారం పట్టాలు తప్పడంతో నలుగురు మృతి చెందారు. మరో 20 మంది గాయపడ్డారు. మధ్యాహ్నం 2.35 గంటల ప్రాంతంలో ప్రమాదం జరిగినట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు, అధికారులు వెంటనే అక్కడకు తరువాయి 8లో



# వ్యూహాత్మకంగా ముందుకు

## ముగిసిన చైనా కమ్యూనిస్టు పార్టీ ఉన్నత స్థాయి సమావేశం

**బీజింగ్:** చైనా అధికార కమ్యూనిస్టు పార్టీ ఉన్నత స్థాయి సమావేశం గురువారం ముగిసింది. వ్యూహాత్మకంగా ముందుకు వెళ్లాలని సమావేశం తీర్మానించింది. దేశ సాంకేతిక శక్తిని పెంపొందించడం, జాతీయ భద్రతను పటిష్టం చేయడం లక్ష్యంగా విధానాలను ఆమోదించింది. సమావేశం ముగిసినప్పుడు విడుదల చేసిన ప్రకటనలో, స్థూలమైన అంశాన్ని మాత్రమే ప్రస్తావించారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, భవిష్యత్ ప్రణాళికలపై పూర్తి వివరాలను రెండు రోజుల్లో వెల్లడించే అవకాశం ఉందని పార్టీ తన ప్రకటనలో పేర్కొంది. కంప్యూటర్ చిప్‌లు, కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్/ ఎఐ) వంటి రంగాల్లో పాశ్చాత్య దేశాల అధునాతన సాంకేతిక పరిజ్ఞానానికి దీటుగా చైనా ఎదగాల్సిన అవసరాన్ని ఈ సమావేశం గుర్తించింది. ఈ రెండు అంశాల్లో చైనాపై అమెరికాతోపాటు ఐరోపా దేశాలు కూడా ఆంక్షలు అమలు చేస్తున్న నేపథ్యంలో, స్వయంసమృద్ధ సాంకేతిక పరిజ్ఞానంపై దృష్టి సారించాల్సి ఉందని అభిప్రాయపడింది. కాగా, కొవిడ్19 మహమ్మారి అనంతరం చైనాలో రియల్ ఎస్టేట్ రంగం దిగాలుపడింది. తిరోగమనంలోకి వెళ్లిపోయింది. కమ్యూనిస్టు పార్టీ ఉన్నత స్థాయి సమావేశంలో ఈ విషయంపై ఎలాంటి నిర్ణయం తీసుకున్నారనేది ఆసక్తి రేపుతున్నది. విదేశీ పెట్టుబడిదారులు సైతం చైనా రియల్ ఎస్టేట్ తీరుతెన్నులను గమనిస్తున్నారు. మార్కెట్లు కూడా రియల్ ఎస్టేట్ భవిష్యత్తు పరిణామాలను గురించి తెలుసుకుంటున్నాయి. గృహాలను కొనుగోలు చేసేందుకు కుటుంబాలను ప్రోత్సహించే అనేక చర్యలు తీసుకున్నప్పటికీ, ఈ రంగంలో పెట్టుబడులు తగ్గుముఖం పట్టాయి. చైనా ఆర్థిక వ్యవస్థలో అత్యంత కీలకమైన రంగాల్లో ఒకటైన నిర్మాణ రంగంపై నమ్మకాన్ని తిరిగి పాదుగొల్పడానికి, తిరిగి పెట్టుబడులను ఆకర్షించడానికి పార్టీ సమావేశంలో సిద్ధం చేసిన ప్రణాళికల వివరాలు తెలియాల్సి ఉంది. ఇలావుంటే, ఏప్రిల్ నుంచి జూన్ మధ్యకాల త్రైమాసికంలో వార్షిక ప్రాతిపదికన ఆర్థిక వృద్ధి 4.8 శాతానికి తగ్గింది. వృద్ధిరేటును మళ్లీ ఉరకలెత్తించడంపైన కూడా పార్టీ నిర్ణయాలు ఏమిటనే విషయంపైనా సస్పెన్స్ కొనసాగుతున్నది. వివిధ ప్రధాన సమావేశాల్లో నాయకుడు క్సి జిన్‌పింగ్ చేసిన సూచనలు, నిర్దేశించిన లక్ష్యాలు, వెల్లడించిన అభిప్రాయలకు అనుగుణంగా పార్టీ సమావేశంలో తీర్మానాలు ఉంటాయని అంటున్నారు. వివిధ కంపెనీలు, సోషల్ మీడియా, ఫైనాన్షియల్ రెగ్యులేటర్లుసహా వివిధ రంగాలు, అంశాలపై కమ్యూనిస్టు పార్టీ నియంత్రణ ఎప్పటికప్పుడు విస్తరిస్తున్నప్పటికీ, విదేశీ పెట్టుబడులకు చైనా తలుపులు ఎప్పుడూ తెరచి ఉంటాయని పార్టీ నాయకులు పదేపదే చెప్తున్నారు. ఈ కోణంలో చూస్తే, విదేశీ పెట్టుబడుల కోసం కొన్ని నిబంధనలను సరళీకృతం చేసే అవకాశాలు ఉన్నాయని సమాచారం. అయితే, పార్టీ మాత్రం అధికారికంగా వివరాలు వెల్లడించలేదు. త్వరలోనే విడుదల చేసే ప్రకటనలో వివరాలు ఉంటాయని మాత్రం పేర్కొంది.

# కోటా పోరు ఉధృతం

## బాష్పవాయువు, రబ్బర్ బులెట్లతో నిరసనకారులను అడ్డుకున్న పోలీసులు

ప్రపంచం





**ఢాకా:** బంగ్లాదేశ్ అట్టుడికిపోతోంది.స్వాతంత్ర సమరయోధుల కుటుంబాలకు ఉద్యోగాల్లో కల్పించే 30 శాతం రిజర్వేషన్లకు వ్యతిరేకంగా విద్యార్థుల పోరాటం ఉధృతమైంది. హింసాత్మకంగా మారింది. పోలీసులకు, నిరసనకారులకు మధ్య ఘర్షణలు జరిగాయి. అధికార అవామీ లీగ్ అనుబంధ విద్యార్థి సంఘాల వారు రెచ్చిపోగా రాళ్ల దాడులు జరిగాయి. దేశవ్యాప్త సమ్మెకు నిరసనకారులు ఇచ్చిన పిలుపు క్రమంలో గురువారం జనజీవనం స్తంభించింది. ఇంటర్నెట్ సేవలు నిలిచిపోయాయి. ప్రజా రవాణాకు ఆటంకం కలిగింది. కొన్ని చోట్ల ప్రధాన రహదారులను నిరసనకారులు దిగ్బంధించారు. తమకు న్యాయం జరిగేంత వరకు పోరాటం ఆగబోదని విద్యార్థులు తేల్చిచెప్పారు. ఎట్టిపరిస్థితుల్లో వెనక్కు తగ్గేదిలేదని షేక్ హసీనా ప్రభుత్వానికి నిరసనకారులు స్పష్టంచేశారు. లాఠీలు విరిగినా, బాష్పవాయువ ప్రయోగించినా కోటా ఉద్యమం మరింత ఉధృతంగా సాగుతుందని హెచ్చరించారు. ప్రధాని న్యాయ ప్రతిజ్ఞను కూడా వారు తిరస్కరించారు. ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో ఇప్పటికే వందల మంది గాయపడ్డారు. గురువారం నాటికి ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. చిత్తాగాంగ్ ప్రధాన రహదారిని విద్యార్థులు దిగ్బంధించారు. రాళ్లదాడి చేశారు. దీంతో నిరసనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువు, రబ్బర్ బుల్లెట్లు ప్రయోగించారు. అవామీ లీక్ అనుబంధ విద్యార్థులు కర్రలు, రాళ్లతో వీధుల్లో వీరంగం చేశారు. ఢాకాలోని షాపులు, కార్యాలయాలు మూతబడ్డాయి. ఆందోళనకారుల 'హత్య'ను షేక్ హసీనా ఖండించారు. ఆమె దేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రాజకీయ అనుబంధాలను పక్కకు పెట్టి బాధ్యులను శిక్షిస్తామని హామీనిచ్చారు. ప్రధాని మాటల్లో నిజాయతీ లేదని ఆందోళనకు నాయకత్వం వహిస్తున్న సంఘం పేర్కొంది. కాగా, రబ్బర్ బుల్లెట్ తగిలి 18 ఏళ్ల నిరసనకారుడు చనిపోయినట్లు పోలీసు ఇనస్పెక్టర్ బచ్చు మియా తెలిపారు. ఆసుపత్రికి తరలించే సరికి ఆయన చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారన్నారు. ఆందోళనల్లో భాగంగా ప్రాణాలు కోల్పోయిన ఏడుగురికి న్యాయం చేస్తామని ప్రధాని హామీనిచ్చినప్పటికీ విద్యార్థులు శాంతించలేదు. దేశవ్యాప్తంగా తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. తాజా పరిణామాల దృష్ట్యా స్కూలు, కాలేజిలు, యూనవర్సిటీలను మూసివేయాలని షేక్ హసీనా ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. బుధవారం అర్థరాత్రి టోల్‌బూత్‌కు నిరసనకారులు నిప్పు పెట్టారని, దాదాపు వెయ్యి మందికిపైగా నిరసనకారులతో పోలీసులకు ఢాకా శివార్లలో ఘర్షణ జరిగిందని అధికారులు తెలిపారు.

# రష్యా,ఉక్రేన్ మధ్య యుద్ధ ఖైదీల మార్పిడి



**కీవ్ :** యుద్ధ ఖైదీలను పరస్పరం మార్పిడి చేసుకున్నట్లు ఉక్రేన్, రష్యా దేశాలు బుధవారంనాడు ప్రకటించాయి. రష్యా 95 మంది యుద్ధ ఖైదీలను ఉక్రేన్‌కు అప్పగించగా, ఉక్రేన్ కూడా రష్యాకు 95 మంది యుద్ధ ఖైదీలను తిరిగి అప్పగించింది2022 ఫిబ్రవరిలో ఉక్రేన్‌పై రష్యా యుద్ధం ప్రకటించినప్పటినుండీ ఇప్పటివరకూ 54 సార్లు ఈ విధంగా ఖైదీల మార్పిడి కార్యక్రమం జరిగింది. ఈ విషయంలో రెండు దేశాలమధ్య తొలుత మధ్యవర్తిత్వం చేసిన సౌదీరాజుకు రష్యా కృతజ్ఞతలు తెలియజేసింది. ఐతే రెండు దేశాలదగ్గర మొత్తం ఎంతమంది ఈ విధంగా యుద్ధ ఖైదీలు ఉన్నారు? ఇంకా ఎంతమంది మిగిలిపోయారన్న విషయాన్ని అటు రష్యాగానీ, ఇటు ఉక్రేన్‌గానీ వెల్లడించలేదు. ఐతే వ్లదిమీర్ జెలెన్స్కీ టెలిగ్రామ్‌లో ఒక మెసేజ్ పెడుతూ ఈ విషయంలో యుఎఇ రాజు సహకరించారని పేర్కొన్నారు.

# ట్రంప్ హత్య కుట్ర ఆరోపణలకు ఇరాన్ ఖండన



**టెహ్రాన్ :** మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌ను హత్య చేసేందుకు ఇరాన్ కుట్ర చేసిందని అమెరికా మీడియా చేసిన ఆరోపణ కథనాలను ఇరాన్ తిరస్కరించింది. ఈ కథనాలు తీవ్రంగా ఖండించింది. ట్రంప్ హత్యకు కుట్ర జరిగిందని కొన్నివారాల క్రితమే ప్రభుత్వానికి సమాచారం అందిందని సోమవారం సిఎన్ఎన్ ఒక కథనం ప్రచురించింది. ఐతే పెన్సిల్వేనియాలో గడచిన శనివారం జరిగిన ఘటనకు ఇరాన్ కుట్ర యత్నాలకు లింకు లేదని కూడా పేర్కొంది. 2020లో ఇరానియన్ రివల్యూషనరీ గార్డ్స్ కమాండర్ క్వాసెమ్ సోలైమనీ అమెరికా డ్రోన్ దాడిలో హత్యకు గురైన ఘటనకు తగిన ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ హెచ్చరికలు చేస్తూ వస్తున్నది. సోలైమనీని అంతం చేయాలన్న ఉత్తర్వులు జారీ చేయడంలో ట్రంప్ ప్రత్యక్ష జోక్యం ఉందని కూడా ఇరాన్ హెచ్చరికలు చేస్తూ వస్తున్నది. ఐతే ఈ తీరు కొనసాగితే తాము న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని కూడా ఇరాన్ హెచ్చరించింది.



గూఢచర్యానికి పాల్పడుతున్నాడన్న ఆరోపణలు ఎదుర్కొంటూ, ప్రస్తుతం రష్యాలోని యెకెటరింగ్‌బర్గ్ జైల్లో ఉన్న వాల్‌స్ట్రీట్ జర్నల్ పాత్రికేయుడు ఇవాన్ గెర్ష్‌కొవిచ్ గురువారం కోర్టు ముందు హాజరయ్యాడు. ఈ కేసులో అతను గతనెల మొదటిసారి కోర్టు విచారణకు హాజరయ్యారు. వాస్తవానికి కోర్టు ఈ కేసును ఆగస్టుకు వాయిదా వేసింది. కానీ, 32 ఏళ్ల గెర్ష్‌కొవిచ్ తరఫు లాయర్లు రెండో విడత విచారణను త్వరగా ముగించాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేయడంతో, ఏకాంత వాతావరణంలో విచారణ నిర్వహించారు. కోర్టు హాలు తలుపులు మూసివేశారు. మీడియాను కూడా లోనికి అనుమతించలేదు. దేశ భద్రతకు సంబంధించిన అంశం కాబట్టి, విచారణ వివరాలు వెల్లడించలేమని అధికారులు స్పష్టం చేశారు. కాగా, తనపై వచ్చిన ఆరోపణలను గెర్ష్‌కొవిచ్ ఇప్పటికే తోసిపుచ్చాడు. తాను నిర్దోషినని ప్రకటించాడు. వాల్‌స్ట్రీట్ జర్నల్ యాజమాన్యం, అమెరికా ప్రభుత్వం కూడా అతనిపై రష్యా ప్రభుత్వం తప్పుడు కేసులు బనాయించిందని ఆరోపిస్తున్నాయి.



గాజా స్ట్రిప్‌లో కాల్పుల విరమణ, శాంతి పునరుద్ధరణ లక్ష్యంగా చర్చలు జరిపేందుకు ముందుకు రావాల్సిందిగా ఐక్యరాజ్య సమితి, అంతర్జాతీయ సమాజం నుంచి ఒత్తిడి పెరగడంతో ఇజ్రాయెల్ దిగివచ్చింది. హమాస్ ఉగ్రవాదాన్ని ఏరివేసే వరకూ గాజాలో దాడులు ఆగబోవని ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహు పలుమార్లు ప్రకటించారు. అయితే, పాలస్తీనా పౌరులు వేల సంఖ్యలో మృతి చెందుతున్న నేపథ్యంలో, ప్రపంచ దేశాలు శాంతి చర్చలను కోరుతున్నాయి. ఈ క్రమంలోనే ఇజ్రాయెల్ బృందం ఒకటి గురువారం కైరో చేరుకుంది. అక్కడ హమాస్ ప్రతినిధులతో చర్చలు జరిగే అవకాశాలు ఉన్నాయి.



అగ్ని ప్రమాదానికి గురైన చైనా సిచువాన్ ప్రావిన్స్, జిగాంగ్ నగరంలోని ఓ షాపింగ్ మాల్. ఈ దుర్ఘటనలో కనీసం 16 మంది మృతి చెందగా, పలువురు గాయపడ్డారని చైనా అధికార మీడియా సంస్థ జిన్‌హువా తెలిపింది. 14 అంతస్థులుగల ఈ మాల్‌లోని ఒక భాగంగా నిర్మాణ పనులు జరుగుతున్నప్పుడు మంటలు చెలరేగాయని, సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారని వివరించింది.

## రోడ్లపై వ్యర్థాల వల్లే (మొదటి పేజీ తరువాయి)

కేంద్రాలకు తరలించడం సాధ్యం కాదని చెప్పింది. మరోవైపు రహదారులపై వ్యర్థాల వల్లే వాటి స్వైరవిహారం ఎక్కువైందని హైకోర్టు వ్యాఖ్యానించింది. వ్యర్థాలను నిర్మూలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించింది. వీధి కుక్కలను నియంత్రించడానికి స్టెరిలైజ్ చేస్తున్నామని కోర్టుకు ఎజి తెలిపారు. స్టెరిలైజ్ ద్వారా కుక్కల దాడులను ఎలా ఆపగలరని ఉన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. శునకాల దాడులను అరికట్టేందుకు 6 రాష్ట్రస్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు ఏజీ తెలిపారు. జంతు సంక్షేమ కమిటీలతో రాష్ట్రస్థాయి కమిటీలు సమన్వయం చేసుకొని పరిష్కారం చూపాలని హైకోర్టు సూచించింది. అనంతరం తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది.

## 28కి వాయిదా (మొదటి పేజీ తరువాయి)

నోటిఫికేషన్ విడుదల చేసిన ప్రభుత్వం.. పరీక్షలకు సన్నద్ధం కావడానికి తగిన సమయం ఇవ్వలేదని పిటిషనర్ల తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. సిలబస్ ఎంతో క్లిష్టంగా ఉందని, అభ్యర్థులు చదువుకోవడానికి సరైన సమయం కూడా ఇవ్వలేదని, ఇది విద్యా హక్కు చట్టం నిబంధనలకు విరుద్ధమని వాదించారు. గురువారం నుంచి ప్రారంభమైన డిఎస్‌సి పరీక్షలు వచ్చే నెల 5 వరకు కొనసాగుతాయని, ఈ పరీక్షలు నిర్వహించకుండా మధ్యంత ఉత్తర్వులు ఇవ్వాలని కోర్టును కోరారు. వాదనలు విన్న న్యాయస్థానం.. పరీక్షలను నిలిపివేయడానికి నిరాకరిస్తూ.. తదుపరి విచారణను 28వ తేదీకి వాయిదా వేసింది.

## ఫలితాలు ప్రకటించండి (మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నించారు. 'పరీక్ష రాసిన 23 లక్షల మందిలో, ఒక లక్షమంది మాత్రమే వైద్య కళాశాలల్లో ప్రవేశం పొందుతారు. విస్తృతస్థాయిలో పేపర్ లీక్ జరిగిందని తేలితే కచ్చితంగా రీటెస్ట్ నిర్వహించాల్సి ఉంటుంది. ప్రస్తుతం దీనిపై సిబిఐ విచారణ జరుగుతోంది. మాకు దర్యాప్తు సంస్థ వెల్లడించిన వివరాలు బయటపెడితే, కచ్చితంగా దర్యాప్తుపై ప్రభావం పడుతుంది' అని అన్నారు. ఈ ఏడాది మే 5వ తేదీన దేశవ్యాప్తంగా నీట్ యుజి 2024 పరీక్ష నిర్వహించారు. అయితే పరీక్ష పేపర్ లీక్ అయ్యిందని, అలాగే పరీక్ష నిర్వహణలోనూ అవకతవకలు జరిగాయని వార్తలు రావడం వల్ల దేశవ్యాప్తంగా ఆందోళనలు జరిగాయి.నీట్ ఫలితాల్లో ఏకంగా 67 మందికి జాతీయస్థాయిలో మొదటి ర్యాంకు రావడంపైనా పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. నీట్ అభ్యర్థుల్లో 1563 మందికి గ్రేస్ మార్కులు కలపడం, ఓఎంఆర్ షీట్లు అందకపోవడం, న్యాయస్థానం పర్యవేక్షణలో దర్యాప్తు సహా నీట్‌ను రద్దు చేయాలన్న డిమాండ్లతో సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వీటన్నింటిపై సుప్రీం కోర్టు విచారణ జరుపుతోంది.

## 23 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

నియోజకవర్గం దివంగత ఎంఎల్ఏ లాస్య నందితకు సంతాపం తెలియజేస్తారు. ఈనెల 25న కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో రాష్ట్రానికి కేటాయించే గ్రాంట్లు, ఇతర నిధులను పరిశీలించి, రాష్ట్ర బడ్జెట్‌కు తుదిరూపం ఇవ్వనున్నారు. ఈ నెల 25న అసెంబ్లీ కమిటీ హాల్‌లో కేబినెట్ సమావేశం నిర్వహించి, 2024–25 పూర్తిస్థాయి బడ్జెట్‌కు మంత్రి వర్గం ఆమోదం తెలుపుతుందని సమాచారం. నాలుగు నెలల కోసం ఫిబ్రవరి నెలలో అసెంబ్లీ ఆమోదించిన రూ.2.75 లక్షల కోట్ల ఓటాన్ బడ్జెట్ ఈ నెలాఖరుతో ముగియనుంది. బడ్జెట్‌తో పాటు ధరణి, రైతు భరోసా, స్థానిక సంస్థల్లోబిసి రిజర్వేషన్లు, జాబ్ క్యాలెండర్, సంక్షేమ పథకాల్లో అక్రమంగా లబ్ధి పొందిన వారి నుంచి రికవరీ, తెలంగాణ తల్లి విగ్రహం, ప్రభుత్వం చిహ్నం తదితర అంశాలపై అసెంబ్లీలో చర్చించి తీర్మానం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

# కాంగ్రెస్ మాట ఇస్తే శిలాశాసనం

(మొదటి పేజీ తరువాయి)

ఎంపిగా పార్లమెంట్‌లో సోనియాగాంధీ, రాహుల్ గాంధీతో పనిచేశానని తెలిపారు. తన 16 ఏళ్ల రాజకీయ జీవితంలో ఈరోజు మరుపురాని రోజు అని ముఖ్యమంత్రి భావోద్వేగానికి గురయ్యారు. రూ.2 లక్షల రుణ మాఫీకి సంబంధించిన కార్యక్రమాన్ని రాష్ట్ర సచివాలయంలో గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఏకకాలంలో 11,50,193 మంది రైతులకు సంబంధించిన రూ.6098.93 కోట్లు ప్రభుత్వ పరంగా చెల్లించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని 577 రైతు వేదికల్లోని అన్నదాతలు, రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. వివిధ రైతు వేదికల వద్ద ఉన్న రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి స్వయంగా మాట్లాడారు. కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ప్రభుత్వ సలహాదారులు ఎ.వేణుగోపాల్, మాజీ ఎంపి డాక్టర్ కె.కేశవరావు పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ 2002, మే 6వన వరంగల్లో రాహుల్‌గాంధీ రైతు డ్లికరేషన్ ప్రకటించారని, నాడే రూ.2లక్షల రుణ మాఫీకి హామీ ఇచ్చామని గుర్తుచేశారు. 2023 సెప్టెంబరు 17న కాంగ్రెస్ అగ్ర నేత సోనియాగాంధీ ఆరు గ్యారంటీలతో పాటు రైతు రుణమాఫీ హామీ ఇచ్చారని తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేతల హామీ ప్రకారం మంత్రి వర్గ సహచరులు, అధికారుల సహకారంతో రుణమాఫీ హామీని నిలబెట్టుకున్నామని తెలిపారు. రైతుల అనుమతితో తాను, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఢిల్లీ వెళ్లి సోనియాగాంధీకి, రాహుల్‌గాంధీకి కృతజ్ఞతలు తెలుపుతామన్నారు. ఏ వరంగల్ ఆర్ట్స్ కళాశాల మైదానంలో రుణమాఫీ హామీ ఇచ్చామో అక్కడే కృతజ్ఞత సభ పెడతామని, ఆసభకు రాహుల్‌గాంధీని ఆహ్వానించి రాష్ట్ర రైతుల తరఫున ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు.

**పదేళ్లలో రూ.21వేల కోట్లను మించలే...**

మిగులు రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణలో పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ రుణమాఫీ విషయంలో రెండు సార్లు మాట తప్పారని సిఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. రూ.లక్ష రుణమాఫీతో తొలిసారి అధికారంలోకి వచ్చిన కెసిఆర్ రూ.16వేల కోట్ల రుణమాఫీ చేస్తామని, అయిదేళ్లలో దఫాదఫాలుగా కేవలం రూ.12వేల కోట్లు మాత్రమే మాఫీ చేశారని మండిపడ్డారు. రూ.లక్ష రుణమాఫీతో రెండోసారి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ రూ.12 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పి దఫాదఫాలుగా కేవలం రూ.9 వేల కోట్లు మాత్రమే చేశారని, మొత్తంగా పదేళ్లలో రూ.21వేలకోట్లకు మించి రుణమాఫీ చేయలేదన్నారు. గత ప్రభుత్వం ఒకేసారి రుణమాఫీ చేయకపోవడంతో వడ్డీలు మిగిలిపోయి రైతుల అప్పులు తీరలేదన్నారు. రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉన్నా కేసీఆర్ పట్టించుకోలేదని విమర్శించారు. తాము ఒకేదఫా రూ.2 లక్షల మేర రుణాలను మాఫీ చేస్తున్నామన్నారు. తొలి విడతగా 0 నుంచి రూ.1 లక్ష వరకు ఉన్న రుణాలకు రూ.6,098 కోట్లను విడుదల చేశామని వెల్లడించారు. రెండో విడతగా 0 నుంచి రూ.1.50 లక్షల వరకు ఉన్న రైతులకు, మూడో విడతగా 0నుంచి రూ.2 లక్షల వరకు రుణాలను మాఫీ చేస్తామని తెలిపారు. ఆగస్టు నెల పూర్తి కాక ముందే రూ.31వేల కోట్లను రైతు రుణ ఖాతాల్లో వేసి రుణ విముక్తులను చేస్తామని తెలిపారు. తమ ప్రభుత్వం డిసెంబరు ఏడో తేదీనే ప్రమాణ స్వీకారంచేసినా, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించిన డిసెంబరు 9వ తేదీని పరిగణనలోకి తీసుకొని రుణ మాఫీ చేస్తున్నామని తెలిపారు. డిసెంబరు 9న మరో పండుగ ఉందని, తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ పుట్టిన రోజు డిసెంబరు 9వ తేదీనేనని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. అందుకే 2018 డిసెంబరు 12 నుంచి 2023, డిసెంబరు 9 వరకు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు.

**అపోహలు సృష్టించేందుకు యత్నాలు...**

రుణమాఫీకి రేషన్ కార్డు ఉండాలనే అపోహను కొందరు సృష్టిస్తున్నారని సిఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. రేషన్ కార్డు అనేది కేవలం కుటుంబాన్ని గుర్తించడానికి మాత్రమేనన్నారు. రుణమాఫీకి రేషన్ కార్డు ప్రాతిపదిక కాదని, రుణమాఫీకి పాస్ బుక్కే కొలబద్ద అని తెలిపారు. భూమి ఉండి, ఆ భూమికి పాసు బుక్ ఉండి, పాసు బుక్ రుణం తీసుకుంటే దానిని మాఫీ చేస్తామని వివరించారు. ఈ విషయంలో కొందరి దొంగ మాటలను నమ్మొద్దని, దీనిపై అవగాహన కల్పించాలని అధికారులు, రైతు వేదికల్లోని రైతులను కోరారు. రుణమాఫీకి సంబంధించి విద్య లేని, సాంకేతిక నైపుణ్యం లేని రైతులెవరికైనా సమస్యలు తలెత్తితే బ్యాంకు అధికారులను సంప్రదించాలని సూచించారు. ఆ సమస్యలు పరిష్కరించి రుణమాఫీ చేయాలని తాము బ్యాంకు అధికారులను కోరామని, అందుకు వారు అంగీకరించారని, అలా అంగీకరించినందుకు బ్యాంకు అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతు ఖాతాల్లోకి రుణమాఫీ సొమ్ము చేరేలా చూడాలని ముఖ్యమంత్రి కోరారు.

**వ్యవసాయ శాఖ మంత్రి స్వయంగా రైతు...**

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా మంచి రైతు అని, ఆయన స్వయంగా వ్యవసాయం చేస్తారని, ఏ సమయం వచ్చినా, సందర్భం వచ్చినా రైతు సమస్యలపైనే మాట్లాడుతుంటారని సిఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పాదయాత్ర చేసి రైతు సమస్యలను తెలుసుకున్నారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.

**సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజు : భట్టి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏక కాలంలో రైతుల రూ.2 లక్షల పంట రుణాల మాఫీ ప్రక్రియ చేపట్టిన రోజు దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజు అని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఏక కాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేసిన చరిత్ర దేశంలోనే ఇప్పటీవరకు లేదన్నారు. బలమైన ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను 2014లో బిఆర్ఎస్ చేతిలో పెడితే, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టివేస్తూ రూ.7లక్షల కోట్లు అప్పులు చేశారన్నారు.

**అడ్డంకులు ఎదురైనా వెనక్కు తగ్గలేదు : తుమ్మల**

రుణమాఫీకి సంబంధించి నిధుల సమీకరణకు ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు ఎదురైనా తాము మాత్రం వెనక్కి తగ్గలేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసి ఉండి కూడా ప్రతిపక్షాలు రుణమాఫీ అంశంలో ప్రభుత్వాన్ని అపహాస్యం చేస్తూ దుష్ట రాజకీయ క్రీడకు తెర లేపినా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు.

**కృతజ్ఞత తీర్మానం...** రైతు రుణమాఫీ హామీ ఇచ్చి నిలుపుకున్నందున సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే లకు ధన్యవాదాలు తెలుపుదామా అని ముఖ్యమంత్రి రైతు వేదికల్లో ఉన్న రైతులను అడిగారు. అందుకు సమ్మతిస్తూ అంతా చప్పట్లతో ఆమోదం తెలపడంతో సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గేలకు కృతజ్ఞత తీర్మానాన్ని ఆమోదించారు. త్వరలోనే మంత్రివర్గ సహచరులతో కలిసి ఢిల్లీ వెళ్లి రాహుల్ గాంధీని వరంగల్ కృతజ్ఞత సభకు ఆహ్వానిస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు.

**పది మంది రైతులకు రుణమాఫీ చెక్కుల అందజేత**

రూ.లక్ష రుణమాఫీ అయిన పది మంది రైతులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెక్కులను అందజేశారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలానికి చెందిన మలిపెద్ది చెన్నమ్మ (తొమ్మిదిరేకుల గ్రామం), జర్పుల శంకర్ (చౌలపల్లి), కందుకూరు మండలానికి చెందిన చింతకింది భిక్షపతి (లేమూరు), బండి జగదాంబ (గూడూరు), ఎర్రా అండాలు (ముచ్చెర్ల), క్యాతరమోని మల్లయ్య (పెద్ద ఎల్కచర్లజిల్లేడ్ చౌదరిగూడ మండలం), గొడుగు చెన్నయ్య (అగిర్యాలకొందుర్గ్ మండలం), మారమోని యాదమ్మ (తుమ్మలూరు మహేశ్వరం మండలం), అరకోటం శారద (ముక్తమదారంకడ్డాల్ మండలం), విట్యాల అండాలు (కృష్ణ నగర్‌ఫరూఖ్ నగర్ మండలం), మల్లిగారి మాణిక్య రెడ్డి (గోపులారంశంకర్పల్లి మండలం) రుణమాఫీ చెక్కులు అందుకున్నారు.

## రాష్ట్ర రైతాంగానికి ఇది పండుగ రోజు

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**ప్రజాపక్షం/కొత్తగూడెం :** తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఇది పండుగ రోజని, రైతుల కష్టాలను గుర్తించిన ప్రభుత్వం రుణమాఫీ ప్రక్రియ చేపట్టి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం అభినందనీయమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని సూజతనగర్ రైతువేధికలో రుణమాఫీ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి, రాష్ట్రమంత్రులతో జరిగిన వీడియో కాన్ఫిరెన్స్‌లో రైతులతో కలిసి కూనంనేని పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపిపి భూక్యాపద్మావతి, సొసైటీ చైర్మన్ మండే వీరహనుమంతరావు, మండల వ్యవసాయాధికారి నర్మద, సిపిఐ మండల కార్యదర్శి భూక్యా ధస్రు, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, కుమారి హనుమంతరావు, తాళ్లూరి ధర్మారావు, ఎంపిటిసి బత్తుల మానస, వీర్ల మల్లేష్, దుర్గాప్రసాద్, కేశవరావు, రాజేందర్, ఏఇఓ శరత్, ప్రనూష, రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఉద్రిక్తంగా చలో రాజ్‌భవన్

(మొదటి పేజీ తరువాయి)

పనిచేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అన్ని కార్మిక సంఘాలు కలిసి ప్రైవేటీకరణను అడ్డుకుంటామని తెలిపారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ బొగ్గు గనుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గత 10 రోజులుగా సింగరేణిలో ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డికి విన్నవించినప్పటికీ బొగ్గు గనులను వేలంపాట పెట్టి ప్రైవేటు సంస్థలకు అమ్మేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. కోల్‌బెల్ట్ పరిధిలోని ఆరు జిల్లాలలో వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి కల్పిస్తున్న సింగరేణిపై కేంద్రం కన్ను పడిందని, బొగ్గు బావుల ప్రైవేటీకరణతో సింగరేణికి, తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేస్తున్నదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బొగ్గు గనులు కేవలం కార్మికులకే నష్టం కాకుండా యావత్ దేశానికే నష్టం వస్తుందన్నారు. ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్ మాట్లాడుతూ తెలంగాణలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాక్‌ను ప్రైవేటుకు అప్పగించడం అన్యాయమని, ఈ చర్యను దీనిని ఎఐటియుసి వ్యతిరేకిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు పాలడుగు భాస్కర్ (సిఐటియు), ఆర్‌డి.చంద్రశేఖర్ (ఐఎన్‌టియుసి), రెబ్బా రామారావు (హెచ్ఎంఎస్), కె.సూర్యం, ఎం.శ్రీనివాస్ (ఐఎఫ్‌టియు), ఎంకె.బోస్ (టిఎన్‌టియుసి), జి.రాంబాబుయాదవ్ (బిఆర్‌టియు), ఎఐటియుసి నాయకులు కె.ఏసురత్నం, కమతం యాదగిరి, పానుగంటి పర్వతాలు, వెంకటరాజం, కె.రామాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఇతర అప్పుల్లో జమ చేయొద్దు

(మొదటి పేజీ తరువాయి)

తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఆగస్టు నెల దాటకముందే రూ.31 వేల కోట్ల రైతు రుణమాఫీ నిధులను విడుదల చేస్తామని, భారతదేశ బ్యాంకింగ్ చరిత్రలోనే ఇంత పెద్ద మొత్తం ఒకేసారి రికవరీ కావడం ఒక చరిత్ర అని అన్నారు. రెండు లక్షల పైన రుణం ఉన్న రైతుల తో బ్యాంకర్లు మాట్లాడి మిగిలిన మొత్తాన్ని రికవరీ చేసుకుని, ప్రభుత్వం మంజూరు చేసే రెండు లక్షలు కలుపుకుని మొత్తంగా ఏ రైతు కూడా రుణం బకాయి ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రైతు రుణ మాఫీ దేశ చరిత్రలోనే చారిత్రాత్మక నిర్ణయమన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధికి భవిష్యత్తులో అనేక కార్యక్రమాలను తమ రాష్ట్ర ప్రభుత్వం తీసుకు రాబోతుందన్నారు. రాష్ట్ర జిఎస్‌జిడిపిలో 16.5 శాతం వ్యవసాయ రంగం నుంచి వస్తుందని, రాష్ట్రంలో 45 శాతం పైబడిన ప్రజలు వ్యవసాయ రంగంపైన ఆధారపడి ఉన్నారన్నారు. రుణాలు ఇచ్చే అంశంలో ఎక్కడ అశ్రద్ధ చూపొద్దని, లీడ్ బ్యాంకు పెద్దన్న పాత్ర పోషించాలని సూచించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలో దేశవ్యాప్తంగా రైతు రుణమాఫీ కింద చేసిన వ్యయం రూ 70 వేల కోట్లు మాత్రమేనని, ఒక రాష్ట్రంలోనే రూ.30 వేల కోట్లు అంటే ఆలోచన చేయాలన్నారు. రుణమాఫీ సమయంలో బ్రాంచీల వద్ద తొక్కిసలాట జరగకుండా గ్రామాల వారిగా తేదీలు ప్రకటించాలని, రైతు రుణమాఫీని సజావుగా జరిగేలా బ్యాంకులు చూడాలని సూచించారు.

# రెండవ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేసే వరకు పోరాటం

## కమిషనర్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో ఎఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ వెల్లడి




**ప్రజాపక్షం/హైదరాబాద్:** గత 17 ఏళ్లుగా నేషనల్ హెల్త్ మిషన్‌లో పనిచేస్తున్న రెండవ ఎఎన్ఎంలను రెగ్యులర్ చేసేంతవరకు ఎఐటియుసి పోరాడుతూనే ఉంటుందని ఎఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ వెల్లడించారు. రెండవ ఎఎన్ఎంలను బేషరతుగా రెగ్యులర్ చేయాలని, గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, పిఆర్‌సి బకాయిలను వెంటనే విడుదల చేయాలని, యాప్‌లను మెర్జ్ చేసి పని ఒత్తిడి తగ్గించాలని తదితర డిమాండ్స్‌తో ఎఐటియుసి ఆధ్వర్యంలో గురువారం ఎన్‌హెచ్ఎం కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి నరసింహ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రెండవ ఎఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని ఎన్నోసార్లు పోరాటం చేసామన్నారు. గత సంవత్సరం ఆగస్టు నెలలో జరిగిన సమ్మె సందర్భంగా ప్రస్తుత అధికార పక్ష నాయకులు అప్పుడు ప్రతిపక్షంలో ఉండి సమ్మె శివరాలను సందర్శించి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మిమ్మల్ని కచ్చితంగా రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎంఎల్ఏలను, ఎంపిలను, మంత్రులను కలిసామని చివరికి ప్రజా భవన్‌కు వెళ్లి సిఎంఓలో కూడా వినతులు ఇచ్చామన్నారు. ప్రభుత్వం వైపు నుండి ఎటువంటి స్పందన రాకపోవడంతో ప్రస్తుతం ధర్నాకు చేపట్టాల్సి వచ్చిందన్నారు. రెండవ ఎఎన్ఎంల సమస్యలు పరిష్కరించే అంతవరకు ఏఐటియుసి విశ్రమించబోదన్నారు. రెండవ ఎఎన్ఎంల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తోట రామాంజనేయులు మాట్లాడుతూ గత సంవత్సరంలో సమ్మె చేసినప్పుడు ప్రభుత్వం ఒక కమిటీని నియమించిందని, ఇంతవరకు ఆ కమిటీ సమావేశం కాలేదన్నారు. పరీక్ష రాయటానికి అవకాశం లేనటువంటి 53 ఏళ్లు దాటిన ప్రతి వారికి రిటైర్‌మెంట్ అయ్యే సమయంలో రూ.5 లక్షల లైఫ్ టైం గ్రాట్యుటీ ని ఇవ్వాలన్నారు. యుపిఎస్‌సిలో పనిచేసే ఎఎన్ఎంలు అధిక పని ఒత్తిడికి గురవుతున్నారన్నారు. పిహెచ్‌సిలలో, యుపిఎస్‌సిలలో ఒకే ఎఎన్ఎం పనిచేస్తున్న సబ్ సెంటర్‌కు అదనంగా రూ.10 వేల వేతనాన్ని చెల్లించాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రూ.10 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్, రూ.10 లక్షల లైఫ్ ఇన్సూరెన్స్ అందించాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రెండవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయిని శ్యామల, రాష్ట్ర సహాయ కార్యదర్శులు పి పద్మ, పి.జయమ్మ, ఉపాధ్యక్షురాలు హారతి, రాష్ట్ర నాయకురాళ్లు, రాజేశ్వరి, గుణవతి, తమ్మిశెట్టి జయమ్మ, యదాలక్ష్మి లు పాల్గొన్నారు.




## రవీంద్రభారతిలో ఆగస్టు 1నుండి అభినయ బహుభాషా నాటకోత్సవాలు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** హైదరాబాద్ రవీంద్రభారతిలో బహుభాషా నాటకోత్సవాలు నిర్వహించడం గర్వకారణమని రాష్ట్ర ఎన్నికల కమిషన్ కమిషనర్, అభినయ థియేటర్ ట్రస్ట్ ప్రధాన సలహాదారులు సి.పార్థసారథి అన్నారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యాలయంలో గురువారం అభినయ నేషనల్ థియేటర్ ఫెస్టివల్2024 పోస్టర్‌ను పార్థసారధి విడుదల చేశారు. ఈ సందర్భంగా పార్థసారధి మాట్లాడుతూ 18వ జాతీయ బహుభాషా నాటకోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆగస్టు1వ తేదీ నుండి 3వ తేదీ వరకు హైదరాబాద్ రవీంద్రభారతిలో ప్రతి రోజు సాయంత్రం 5.30 గంటలకు ప్రారంభమవుతాయన్నారు. ఇది అభినయ 70వ నాటకోత్సవమని తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక భాషా సాంస్కృతిక శాఖ, అభినయ థియేటర్ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహిస్తున్న అభినయ నేషనల్ థియేటర్ ఫెస్టివల్ 2024లో తెలుగు, కన్నడ, నాగ, మణిపురి, మరాఠీ నాటక ప్రదర్శనలు ఉంటాయన్నారు. మొత్తం ఆరు నాటకాలతో పాటు ప్రతిరోజు ప్రారంభ కార్యక్రమంగా కూచిపూడి నృత్య ప్రదర్శనలు నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అభినయ థియేటర్ ట్రస్ట్ అధ్యక్షుడు శ్రీనివాస్, ట్రస్టీ క్రోసూరి సుబ్బారావు పాల్గొన్నారు.

## నిరుద్యోగులు ఆందోళన చెందొద్దు

### ఎంపి కిరణ్‌కుమార్ రెడ్డి, ఎంఎల్‌సి బల్మూరి వెంకట్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** నిరుద్యోగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సానుకూలంగా ఉన్నారని కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ఎంఎల్‌సి బల్మూరి వెంకట్ అన్నారు. హైదరాబాద్‌లోని బేగంపేట టూరిజం ప్లాజాలో నిరుద్యోగులతో కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ఎంఎల్‌సి బల్మూరి వెంకట్ గురువారం భేటీ అయ్యారు. డిఎస్‌సి పరీక్షలను వాయిదా వేయాలని నిరుద్యోగులు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో నాయకుల సమావేశానికి ప్రాధాన్యత ఏర్పడింది. డిఎస్‌సి, గ్రూప్2 పరీక్షల మధ్య తక్కువ వ్యవధి ఉన్నదని , గ్రూప్ 2 పరీక్షను వాయిదా వేయాలని పలువురు అభ్యర్థులు వారి దృష్టికి తీసుకొచ్చారు. సమావేశనంతరం బల్మూరి వెంకట్ మీడియాతో మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యలను సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసకెళ్తానని, సానుకూలమైన ప్రకటన వచ్చేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. గ్రూప్2 పరీక్షలపై సానుకూలమైన ప్రకటన వచ్చేలా చూస్తామని హామీనిచ్చారు.

## అన్ని పంటలకూ రూ.2 లక్షల రుణమాఫీ చేయండి: కెటిఆర్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీనిచ్చినట్టు రూ. 2 లక్షల వరకూ ఉన్న అన్ని పంటరుణాలకూ వెంటనే రుణమాఫీ చేయాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి.రామారావు డిమాండ్ చేశారు. అర్హులైన రైతులందరికీ రైతుబంధు విడుదల చేయాలన్నారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. రుణమాఫీ పేరుతో రేవంత్ ప్రభుత్వం మరోసారి తెలంగాణ రైతులను మోసం చేస్తున్నదన్నారు. రైతుబంధు కింద జూన్ నెలలో ఇవ్వాల్సిన నిధులలో నుంచి రూ 7వేల కోట్ల నిధులను రుణమాఫీకి దారిమళ్లించారన్నారు. హక్కుగా రావాల్సిన రైతుబంధు డబ్బుల నుండి కొంత మొత్తం మిగిల్చి,రుణమాఫీ చేస్తున్నమని ఫోజులు కొడుతున్నారని చెప్పారు. 40 లక్షల పైచిలుకు రైతులు లక్ష రూపాయల వరకు రుణాలు తీసుకుంటే, కేవలం 11 లక్షల మందినే ఎలా ఎంపిక చేస్తారని ప్రశ్నించారు. 2014, 2018లో కెసిఆర్ సర్కార్ రుణమాఫీతో పోలిస్తే పావు వంతు రైతులకే అర్హతనా అని అన్నారు. 2014లోనే కెసిఆర్ ప్రభుత్వం లక్షలోపు రుణాలను మాఫీ చేయడానికి రూ. 16,144 కోట్లు వెచ్చించారని, తద్వారా సుమారు 35 లక్షల రైతులకు లబ్ది చేకూర్చిందని వివరించారు.

## ఏం సాధించారని సంబురాలు?

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**ప్రజాపక్షం / హైదరాబాద్ :** కాంగ్రెస్ నేతలు ఏం సాధించారని సంబురాలు చేసుకుంటున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. రాబోయే 'స్థానిక సంస్థల' ఎన్నికల లబ్ది పొందేందుకే ఈ రుణమాఫీ డ్రామా ఆడుతున్నారని ఆరోపించారు. రబీ, ఖరీఫ్‌లో చెల్లించాల్సిన రైతు భరోసా సొమ్ము ఎగ్గొట్టినందుకా? లేక రుణమాఫీలో కోతపెట్టి రైతులను మోసం చేసినందుకా? అని ఆయన ప్రశ్నించారు. రైతు భరోసా పేరుతో రబీ, ఖరీఫ్ సీజన్ లో రైతులకు, కౌలు రైతులకు రూ.15 వేలు, రైతు కూలీలకు రూ.12 వేలు ఎందుకివ్వలేదో చెప్పాలన్నారు. రైతు భరోసా సదస్సుల పేరుతో జాప్యం చేస్తూ రైతులను ఇబ్బంది పెడతారా అని అన్నారు. ఖరీఫ్, రబీ సీజన్‌లో రైతులకు చెల్లించాల్సిన 'రైతు భరోసా' సొమ్ము రూ.20 వేల కోట్లకుపైనే ఉందని, రైతు భరోసా సొమ్ము ఎగ్గొట్టి ఆ డబ్బులో కొంత భాగాన్ని రుణమాఫీకి మళ్లించి రైతులకు మేలు చేసినట్లు ఫోజు కొడుతున్నారన్నారు. గత ప్రభుత్వ మూర్ఖత్వం వల్లే రైతులు డిఫాల్టర్లుగా మారారని, బ్యాంకులో రూ.2 లక్షలలోపు రుణాలు తీసుకున్న రైతులందరికీ వడ్డీతో సహా బకాయిలు చెల్లించి 'నో డ్యూస్ సర్టిఫికేట్' ఇప్పించే బాధ్యత కూడా సర్కార్‌దే నని తెలిపారు.

## దేశంలో ప్రతీ ప్రగతిశీల మార్పు వెనుక కమ్యూనిస్టుల త్యాగాలున్నాయి

- భారతదేశంలో పుట్టి, వందేళ్ళ చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశివరావు



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి :** దేశంలో ప్రతీ ప్రగతి శీల మార్పు వెనుక కమ్యూనిస్ట్‌ల త్యాగాలున్నాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి భద్రాద్రి కొత్తగూడెం ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం కొరవి మండల కేంద్రంలో డోర్నకల్ నియోజక వర్గ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి ఆద్వర్యంలో నిర్వహించిన సీపీఐ జిల్లా నిర్వాహణ కౌన్సిల్ సభలో సీపీఐ జెండాను ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు తక్కెళ్ళపల్లి శ్రీనివాస్ ఎగురవేసి ప్రారంబించారు. ఆ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి





బి విజయ సారధి అద్యక్షత వహించగా, అజయ్ సారధి సంతాప తీర్మాణం చేశారు. కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ భారత దేశంలోనే పుట్టి వందేళ్ళ చరిత్ర కలిగిన పార్టీ సీపీఐ అన్నారు. కమ్యూనిజానికి మరణం లేదని నిరుపేదల, కుల వృత్తుల, విద్యారంగం, కార్మిక రంగం, రైతాంగం కోసం అలుపెరుగని పోరాటాలు చేస్తుందని అన్నారు. ఇకపై మరింత సమయాన్ని ప్రజాసేవలో కమ్యూనిస్ట్‌లు గడపాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ పార్టీ క్రియాశీలకంగా పాల్గొనడాలని ప్రజలలో మమేకమవుతూ ప్రతీ ఇంటి సభ్యునిలా సేవలు అందిస్తున్న అజయ్ సారధిని ఎంఎల్‌ఏ అభినందించారు. సమస్యలను వెలికి తీస్తూ వాటి పరిష్కారానాకై పోరాటాలు ముమ్మరం చేయా లని సూచించారు. ఏళ్ళు గడుస్తున్నా కొరవి అబివృద్ధికి నోచుకోలేదని కొరవి అబివృద్ధిపై అసెంబ్లీలో ప్రశ్నించాలని, ఎన్నో ఎళ్ళుగా గుడిసెలలో నివాసం ఉంటున్న గుడిసె వాసులకు పట్టాలు అందించి పక్కా ఇళ్ళులు నిర్మించి ఇచ్చేలా, ఆశా వర్కర్‌ల సమస్యలపై గలమెత్తి అసెంబ్లీలో వినిపించాలని వినతీ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు, బి అజయ్ సారథి రెడ్డి, కట్టెభోయిన శ్రీనివాస్, పార్టీ మండల కార్యదర్శి కరణం రాజన్న, పోగుల శ్రీనివాస్ గౌడ్, నెల్లూరి నాగేశ్వరరావు, బుడమ వెంకన్న, దూధికట్ల సారయ్య, పెరుగు కుమార్, రవి చంద్రభోస్, రవి కుమార్, వరిపల్లి వెంకన్న, బుర్ర సమ్మయ్య, తురక రమేష్, కన్నె వెంకన్న, పాండు రంగాచారి, చింతకుంట్ల వెంకన్న, సాంబలక్ష్మి, బిక్షపతి, నవీన్, బాలకృష్ణ, రషీద్, సీపీఐ పార్టీ కార్యకర్తలు, గుడిసె వాసులు, ఆశా వర్కర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## మోదీ హయాంలో రాజ్యాంగానికి ప్రమాదం

- దేశ సంపద పేద వర్గాలకు చెందాలన్నాదే సిపిఐ లక్ష్యం
- నమ్మించి మోసగించిన కెసిఆర్‌కు తగిన గుణపాఠం

**సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట రెడ్డి**



**ప్రజాపక్షం/గజ్వేల్ :** ప్రాథమిక హక్కులను కాలరాస్తున్న మోదీ హయాంలో రాజ్యాంగానికి పెను ప్రమాదం పొంచి ఉందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట రెడ్డి హెచ్చరించారు. గురువారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో జిల్లా కార్యదర్శి మంద పవన్ అధ్యక్షతన నిర్వహించిన జనరల్ బాడీ సమావేశానికి ఆయ న ముఖ్య అతిథిగా హజరై ప్రసంగించారు. కొందరి చేతుల్లోనే ఉన్న దేశ సంపద పేదలందరికి చేర్చాలన్నదే సిపిఐ లక్ష్యమని ఇందు కోసం నిరంతరం పోరాటాలు, ఉద్యమాలు చేస్తున్నట్లు స్పష్టం చేశా రు. ముఖ్యంగా దేశ ప్రజల ప్రాథమిక హక్కులు కాలరాస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ది చెప్పగా ఇక పార్లమెంటులో ఇండియా కూటమి పక్షాలు ఆయన ఆటలు సాగనివ్వమని తెలిపారు.నల్ల చట్టాలపై 750 మంది రైతులను పొట్టన పెట్టుకున్న ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలకు క్షమాపన చెప్పగా ఇప్పటి వరకు మద్దతు ధర చట్టం తీసుకురాకపోవడం సిగ్గు చేటని నిలదీశారు. కమ్యూనిస్టు ఉద్యమానికి ఫ్రాన్స్ విజయం ప్రపంచ దేశాల్లో గర్వకారణంగా నిలుస్తుందని అదే స్ఫూర్తితో దేశంలో వామపక్ష,కమ్యూనిస్టు ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తు సమస్యలపై పోరాటం చేస్తామని చెప్పారు. దేశ చరిత్రలో తెలంగాణ సాయుధ పోరాటం సువర్ణాక్షరాలతో నిలుస్తుందని జాతీయ పార్టీగా సిపిఐ ఉన్నప్పటికి ఇక్కడి దోపిడి, రైతులు, రైతు కూలీలు, శ్రమ జీవుల హక్కుల పరిరక్షణ కోసంత్యాగాలు చేసి తెలంగా ణ ప్రత్యేక రాష్ట్రంలో భాగస్వామిగా నిలిచినట్లు స్పష్టం చేశారు. అలాగే మునుగోడులో ఇచ్చిన హామీలను నెరవేర్చని కేసిఆర్‌కు తెలంగాణ ప్రజలు తగిన బుద్ధి చేప్పగా సర్వే నెంబర్ల వారిగా సమగ్ర సర్వే నిర్వహిస్తే కేసిఆర్ కుటుంబ సభ్యుల బండారం భూభాగోతం బయటపడుతుందని అన్నారు. నమ్మించి పేద ప్రజల గొందు కోసిన కేసిఆర్ వివిధ కుంబకోనాల్లో మునిగిపోగా కనీసం తన కూతురు కవితను సైతం కాపాడుకోలేక పోయినట్లు ఎద్దేవా చేవారు. గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం దృష్టి సారించి కేసిఆర్ ఘన చరిత్రను బయటపెట్టాలని సూచించారు. రాష్ట్రంలో సిపిఐ నిర్వహించిన రైతు పోరాటాల ఫలితంగానే గత సర్కార్ కొన్ని పథకాలను అమలు చేసిందని ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ ని వర్తింపజేస్తుండగా,పేద వర్గాలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై సైతం దృష్టి సారించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ప్రకాష్ రావు, వెంకట్రాంరెడ్డి,రంగారెడ్డి, నర్సింహరెడ్డి, శివలింగు కృష్ణ, దయనందరెడ్డి, రాజేశం, చింతశ్రీను, జనార్ధన్, మధు, నర్సింహులు, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## కొడంగల్ అభివృద్ధిపై సిఎం రేవంత్ ఫోకస్

### 'కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్' పనుల పురోగతిపై సమీక్ష



**ప్రజాపక్షం / హైదరాబాద్ :** తన నియోజకవర్గమైన కోడంగల్ అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోకస్ పెట్టారు. ఈ మేరకు కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనుల పురోగతిపై గురువారం తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా సాగు నీటి ప్రాజెక్టులపైన ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఈ సందర్భంగా ఆయన సూచించారు. తన నియోజకవర్గమైన కొడంగల్‌లో ఫిష్ మార్కెట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే నియోజకవర్గంలోని మద్దూరు రెసిడెన్షియల్ క్యాంపస్ నిర్మాణంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సూచనలు చేశారు. ఇక నుంచి కొడంగల్ లిఫ్ట్‌ఇరిగేషన్ పనులపై ప్రతీ నాలుగు వారాలకు ఒక సారి తాను సమీక్ష చేస్తానని అధికారులకు తెలిపారు. సిఎంగా పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారి సొంత నియోజకవర్గానికి సిఎం రేవంత్ ఇటీవల వెళ్లి వచ్చారు. ఈ క్రమంలో నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రేవంత్ రెడ్డి శ్రీకారం చుడుతున్నారు. అంతేకాకుండా కొస్గీలో ఆర్అండ బి గెస్ట్ హౌస్ కు, డబుల్ లైన్ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేసిన సిఎం రేవంత్ అప్పట్లో కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభలో పాల్గొని వచ్చారు. రూ. 5 కోట్లతో నిర్మించనున్న ట్రైబల్ వెల్ఫేర్ బిల్డింగ్‌కు, రూ. 25 కోట్లతో నిర్మించనున్న మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ భవనానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా చంద్రకల్ లో పశువైద్య కళాకశాలకు సిఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు.

## రైతన్నల రుణమాఫీ హర్షణీయం

### తాటిపాముల వెంకట్రాములు



**ప్రజాపక్షం / హైదరాబాద్ :** రైతన్నల రుణమాఫీ హర్షణీయమని, నేతన్నల రుణాలన్నింటినీ మాఫీ చేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల రెండు లక్షల రూపాయల రుణాల మాఫీ అమలులో భాగంగా గురువారం మొదటి విడతగా లక్ష రూపాయల వరకు రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేయడం హర్షణీయమని దీనిని స్వాగతిస్తున్నమని తెలిపారు. అలాగే చేనేత సహకార సంఘాల , కార్మికుల వ్యక్తిగత రుణాలు అన్నింటినీ మాఫీ చేయాలని తాటిపాముల వెంకట్రాములు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో చేనేత పవర్ లూమ్ పరిశ్రమ తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నదని, పనులు లేక కార్మికులు అత్యంత దుర్భరంగా జీవిస్తున్నారని అన్నారు. కొందరు అనారోగ్యాలతో ,అప్పుల పాలై బలవన్మరణాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సహకార సంఘాలకు గత 11ఏండ్లుగాఎన్నికలు జరపక నిర్వీర్యమైనాయని , ఆర్థికంగా స్థోమత లేక కార్మికులకు సరైన పనులు కల్పించలేక పోతున్నాయన్నారు. సహకార సంఘాల క్యాష్ క్రెడిట్ లోన్స్ , చేనేత కార్మికుల అన్ని రకాల రుణాలను సత్వరమే మాఫీ చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలని, చేనేతకు చేయూత, చేనేత మిత్ర తదితర పథకాలను అమలు పరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయం తర్వాత ఎంతో ప్రాధాన్యత కలిగిన చేనేత రంగాన్ని అన్ని విధాల ఆదుకోవలసిన అవసరం ప్రభుత్వం పైన ఉందన్నారు. నేతన్నలకు చేతినిండా పనికలిగిస్తామని, చేనేత వస్త్రాల నిలువలను ఖరీదు చేస్తామని , చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తామని ఇటీవల చేనేతశాఖా మంత్రి ఇచ్చిన హామీలన్నింటినీ అమలు పరిచేందుకు చర్యలు చేపట్టి నేతన్నలను ఆదుకోవాలని వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రైతన్నకు రుణ విముక్తి



**ఒక క్లిక్‌తో 11,50,193 రైతుల ఖాతాల్లో రూ.6098.93 కోట్లు జమ ✻ రాష్ట్రవ్యాప్తంగా రైతుల సంబురాలు**

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రైతు రుణమాఫీ ప్రక్రియను గురువారం ప్రారంభించిన ప్రభుత్వం లక్ష రూపాయల వరకు రుణమున్న 10,83,004 మందికి రైతులకు సంబంధించి 11,50,193 ఖాతాల్లో రూ.6098.93 కోట్లను ఏకకాలంలో జమ చేసింది. దీంతో పంట రుణాలకు సంబంధించి బ్యాంకులకు ఇప్పటివరకు లక్ష రూపాయల వరకు అప్పులున్న రైతులందరూ రుణ విముక్తులయ్యారు. రెండవ దశలో రూ.1.50లక్షల వరకు, చివరిగా రూ.2 లక్షల వరకు ఉన్న రైతుల రుణాలను ఆగస్టు లోపు చెల్లించి దాదాపుగా 40లక్షలమంది రైతులను రుణ విముక్తి చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. భూమి నమ్ముకుని ఆరుగాలం కష్టపడుతున్న రైతన్న ఎట్టకేలకు రుణ విముక్తి కావడంతో రాష్ట్రవ్యాప్తంగా రైతుల సంబురాలు అంబరాన్ని అంటా యి.

**గాంధీభవన్ లో ఘనంగా సంబురాలు :** రుణమాఫీ సందర్భంగా గాంధీభవన్‌లో కాంగ్రె స్ శ్రేణులు పెద్ద ఎత్తున సంబురాలు నిర్వహించారు. ఈ సంబురాల్లో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జీ దీపా దాస్ మున్షి, టిపిసిసి ప్రచార కమిటీ ఛైర్మన్ మధు యాష్కీ గౌడ్, డిసిసి అధ్యక్షులు రోహిన్‌రెడ్డి, ఫిషర్‌మెన్ కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టు సాయికుమార్, టిపిసిసి అధికార ప్రతనిధి సత్యం శ్రీరంగం, కమల్ పలువురు నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాణ సంచా కాల్చి, మిఠాయిలు పంచుకుని సంబురాలను చేసుకున్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు

**జిల్లా వారిగా రుణ మాఫీ అయిన రైతుల వివరాలు :**

| జిల్లా | రుణాల సంఖ్య | రైతులసంఖ్య | రుణమాఫీ కోట్లలో |
|---|---|---|---|
| నల్గొండ | 83124 | 78463 | 454.49 కోట్లు |
| సిద్దిపేట | 53137 | 50295 | 290.24 కోట్లు |
| సూర్యపేట | 56274 | 50295 | 282.98 కోట్లు |
| సంగారెడ్డి | 51167 | 48970 | 279.62 కోట్లు |
| నాగర్‌కర్నూల్ | 47750 | 45139 | 270.04కోట్లు |
| ఖమ్మం | 59172 | 52617 | 264.23కోట్లు |
| వికారాబాద్ | 47048 | 44733 | 258.33కోట్లు |
| రంగారెడ్డి | 49961 | 47007 | 258.19కోట్లు |
| మెదక్ | 48864 | 45882 | 241.82కోట్లు |
| కామారెడ్డి | 50097 | 45221 | 233.41కోట్లు |
| నిజామాబాద్ | 44469 | 41474 | 225.62 కోట్లు |
| మహబూబ్‌నగర్ | 39380 | 37372 | 211.15 కోట్లు |
| జగిత్యాల | 39269 | 37438 | 207.99కోట్లు |
| యాదాద్రి భువనగిరి | 37285 | 35501 | 203.82 కోట్లు |
| కరీంనగర్ | 37745 | 35686 | 194.64 కోట్లు |
| నిర్మల్ | 30106 | 28825 | 171.77 కోట్లు |
| నారాయణపేట | 28684 | 27333 | 165.45కోట్లు |
| మహబూబ్ బాద్ | 28585 | 27249 | 159.65కోట్లు |
| వనపర్తి | 29613 | 28010 | 156.92 కోట్లు |
| మంచిర్యాల | 29421 | 27827 | 154.39 కోట్లు |
| జనగాం | 26496 | 25391 | 149.69 కోట్లు |
| పెద్దపల్లి | 29725 | 28080 | 149.43 కోట్లు |
| హన్మకొండ | 26369 | 25161 | 145.00 కోట్లు |
| జోగులాంబ గద్వాల్ | 24398 | 23548 | 144.09 కోట్లు |
| రాజన్న సిరిసిల్ల | 23986 | 22963 | 136.39 కోట్లు |
| వరంగల్ | 26396 | 24626 | 134.21 కోట్లు |
| భద్రాది కొత్తగూడెం | 28019 | 25101 | 132.07 కోట్లు |
| కుమురంబీమ్ ఆసిఫాబాద్ | 22000 | 21038 | 125.20 కోట్లు |
| ఆదిలాబాద్ | 18821 | 18353 | 120.79 కోట్లు |
| జయశంకర్ భూపాలపల్లి | 170541 | 6266 | 94.86 కోట్లు |
| ములుగు | 12997 | 12350 | 69.97 కోట్లు |
| మేడ్చల్ మల్కాజ్‌గిరి | 2781 | 2667 | 12.53 కోట్ల |
| **మొత్తం** | **11,50,193** | **10,83,004** | **6098.93 కోట్లు** |

## హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా రవి గుప్త బాధ్యతలు స్వీకరణ



**ప్రజాపక్షం / హైదరాబాద్ :** రాష్ట్ర హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా రవి గుప్త గురువారం బాధ్యతలు స్వీకరించారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్‌లో బాధ్యత స్వీకరించిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవిగుప్తకు ఐపిఎస్ అధికారులు, కార్యా లయ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

తెలంగాణ ప్రభుత్వం
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సెంట్రల్ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్.
ఇ-ప్రొక్యూర్‌మెంట్
NIT No.14/E.E(R&B)/CBD/DB/HD/e-proc./24-25/312, తేది: 15.07.2024
హైదరాబాద్ వద్ద (04) భవన నిర్వహణ పనులు. (మొత్తం ఇసివి: ₹14,18,045). 1) BH-1/4, బంజారాహిల్స్, రూ.4,11,651. 2) BH-1/7, బంజారాహిల్స్, రూ.2,67,030. 3) BH-2/3, బంజారాహిల్స్, రూ.4,10,777. 4) T-1/1, కాంచన్‌బాగ్, రూ.3,28,587. ఇతర వివరాలు https://tender.telangana.gov.inలో పొందవచ్చు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B),
సెంట్రల్ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్
DIPR R.O. No. : 317-DP/CL/ADVT/1/2024-25 Date: 18-07-2024

ప్రజాపక్షం
శుక్రవారం, జులై 19

# మహారాష్ట్ర రాజకీయాల్లో మలుపులు

కొద్ది మాసాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగే మహారాష్ట్రలో రాజకీయం ఆసక్తికరంగా మలుపులు తిరుగుతున్నది. లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి, దాని కూటమికి గట్టిదెబ్బ తగిలిన దరిమిలా ఈ ఓటమికి కారణాలపై బిజెపిలో, దాని సైద్ధాంతిక మూలవిరాట్ ఆర్‌ఎస్‌ఎస్‌లో అంతర్మథనం మొదలైంది. ఏ అజిత్ పవార్ అవినీతిపై పోరాటం చేశామో ఆ అజిత్ పవార్‌ను ప్రోత్సహించి నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీని (ఎన్‌సిపి) చీల్చి, దాన్ని ఎన్‌డిఎ కూటమి మహాయుతిలో చేర్చుకోవటంవల్లనే బిజెపికి ఓటమి ఎదురైందని, ఆయన్ను బయటకు పంపాలన్నది ఆర్‌ఎస్‌ఎస్ నిర్ధారణ. అయితే సర్వాధికారి ప్రధాని నరేంద్రమోదీ అందుకు అంగీకరించటం లేదట! అజిత్ పవార్ భార్య సునేత్ర లోక్‌సభ ఎన్నికల్లో శరద్ పవార్ కుమార్తె సుప్రియా సూలెపై పవార్ కుటుంబానికి కంచుకోటలాంటి బారాముల్లా నియోజకవర్గంలో ఓటమి చెందినప్పటికీ మొన్నటి రాజ్యసభ ఎన్నికల్లో ఆమెను అసెంబ్లీ నుండి ఎన్నిక ద్వారా రాజ్యసభ సభ్యురాల్ని చేశారు. సాధారణంగా బిజెపి ప్రత్యక్ష ఎన్నికల్లో ఓడినవారికి వెనువెంటనే ఎగువసభలకు (శాసనమండలి, రాజ్యసభ) పంపదు. అమేథీలో ఓటమి చెందిన కేంద్రమంత్రి స్మృతీ ఇరానీకే అటువంటి అవకాశం లభించలేదు. అందువల్ల సునేత్ర అజిత్ పవార్‌ది అసాధారణ ఎంపిక. మోదీ ఆమోదముద్ర లేకుండా జరగదు. మోదీ–ఆర్‌ఎస్‌ఎస్ మధ్య పెరిగిన వైరుధ్యానికి ఇదొక చిన్న ఉదాహరణ. మహారాష్ట్రలో పొత్తులే పార్టీ ఓటమికి కారణమన్న ఆర్‌ఎస్‌ఎస్‌తో ఆయన ఏకీభవించటం లేదు.

ఇదిలావుండగా, అజిత్ పవార్ తిరిగి పెదనాన్న శరద్ పవార్ పంచకు చేరేందుకు సన్నాహాలు చేసుకుంటున్నట్లు తాజా పరిణామాలు తెలియజేస్తున్నాయి. అటువంటిది ఆయనకు కొత్తేమీ కాదు. 2019 ఆరంభంలో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ అస్థిరత ఏర్పడిన సందర్భంలో బిజెపి నేత ఫడ్నావిస్ ప్రభుత్వంలో అజిత్ పవార్ పొద్దుటే ఉపముఖ్యమంత్రిగా ప్రమాణం చేసి, ఆ తర్వాత కుటుంబ సభ్యుల ఒత్తిడితో మరునాడే రాజీనామా చేసిన చరిత్ర ఆయనది. ప్రస్తుతం ఆయనతో ఉన్న ఎమ్మెల్యేల్లో నలుగురు నిష్క్రమించారు. మరికొందరు కూడా అదే దారిలో – అందరూ తిరిగి పెద్దాయన గూటికి చేరే దారిలో ఉన్నారు. ఎన్‌సిపి మంత్రి ఛగన్ భుజబల్ బలవంతంమీద శరద్‌పవార్ పూణేలో ఆయన ఇంటికి వెళ్లారు. రాజకీయ నాయకులు రెండు సామాజిక సముదాయాలను ఒకటిగా చేర్చాలి తప్ప వాటిని దూరం నెట్టరాదని అన్నాడట ఆ బిసి నాయకుడు. శరద్ పవార్ కూడా మెత్తబడ్డారు. ''కుటుంబ పెద్దగా నేను అజిత్‌కు కుటుంబంలో స్థానమిస్తాను. కాని పార్టీలోకి తిరిగి తీసుకోవటమన్నది పార్టీ నాయకులు నిర్ణయిస్తారు'' అని శరద్ పవార్ బుధవారం నాడు పూణేలో అన్నారు. శరద్ పవార్ పార్టీలోకి అజిత్ పవార్ పునరాగమనం ఖాయమని మీడియాలో గుసగుస పెరుగుతోంది.

ఎన్‌సిపి రెండు గ్రూపుల విలీనం ద్వారానే ఇది సాధ్యం. ఈ పర్యాయం పార్టీ, ఎన్నికల గుర్తు ఎవరిదన్న తగాయిదా సుప్రీంకోర్టు దాకా వెళ్లింది. సుప్రీంకోర్టు చేసిన తాత్కాలిక ఏర్పాటు ప్రకారం ఎన్‌సిపి, దాని ఎన్నికల గుర్తు అజిత్ పవార్‌కు దక్కాయి. పార్టీ వ్యవస్థాపకుడైన శరద్ పవార్ పార్టీ పేరు ఎన్‌సిపి (శరచ్చంద్ర పవార్) అయింది. అజిత్ పవార్ తిరిగి పార్టీలోకి రావటమంటే శరద్‌పవార్ నాయకత్వాన్ని అంగీకరించి తన పార్టీని విలీనం చేసి ఆయన నాయకత్వాన్ని అంగీకరించాల్సిందే. అంతేగాక ఇండియా కూటమిలో భాగమైన మహారాష్ట్ర వికాస్ అగాదిలోని ఇతర భాగస్వాములు – కాంగ్రెస్, శివసేన (యుబిటి) కూడా ఈ విలీనాన్ని స్వాగతించినపుడే కూటమికి అది అదనపు బలం అవుతుంది.



# భారత స్వాతంత్ర ఉద్యమ విప్లవ స్ఫూర్తి... మంగళ్ పాండే

భారతదేశ మాతృభూమిపై బ్రిటిష్ వారి దురాక్రమణ పరిపాలన వ్యతిరేకంగా స్వాతంత్ర్య జ్వాలగా మండిన మంగళ పాండే. భారతదేశానికి బానిస బంధనాలు భరించలేక స్వేచ్ఛ కోసం స్వాతంత్ర పోరాటంలోకి దిగిన ధీరుడు మంగళ పాండే. మంగళ పాండే తిరుగుబాటు భారత స్వాతంత్ర్య పోరాటానికి స్ఫూర్తిగా నిలిచింది. 1857 సిపాయిల తిరుగుబాటుకు నాంది పలికిన వీరుడు. మంగళ్ పాండే 1857 సిపాయిల తిరుగుబాటులో కీలక పాత్ర పోషించిన భారతీయ సైనికుడు. 34వ బెంగాల్ స్థానిక పదాతిదళంలో సిపాయిగా పనిచేస్తూ, బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన మొదటి వ్యక్తులలో ఒకరిగా నిలిచాడు. మంగళ్ పాండే 1827 జూలై 19న ఉత్తరప్రదేశ్ లోని ఉనావ్ జిల్లాలోని నాగపూర్ గ్రామంలో జన్మించాడు.ఒక బ్రాహ్మణ కుటుంబానికి చెందినవాడు, చిన్నతనంలోనే తన తండ్రిని కోల్పోయాడు.1849లో 22 సంవత్సరాల వయస్సులో బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ సైన్యంలో చేరాడు.1857 మార్చి 29న, బరాక్‌పూర్ లోని 34వ బెంగాల్ స్థానిక పదాతి దళానికి చెందిన సిపాయిలకు కొత్తగా ప్రవేశపెట్టిన ఎన్‌ఫీల్డ్ రైఫిల్‌లను ఉపయోగించమని ఆదేశించబడింది. ఈ రైఫిల్‌లను ఉపయోగించే ముందు, సిపాయిలు తమ నోటితో కార్ట్రిడ్జ్‌లను కొరకాలి, ఇందులో గ్రీజు పూత ఉండేది. హిందువులు, ముస్లింలకు గ్రీజు పవిత్ర జంతువులైన ఆవు మరియు పంది మాంసం నుండి తయారు చేయబడిందని నమ్మకం ఉన్నందున, ఈ ఆదేశం వారి మత విశ్వాసాలకు వ్యతిరేకంగా భావించబడింది. మంగళ్ పాండే ఈ ఆదేశానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి, తన బ్రిటిష్ అధికారులపై కాల్పులు జరిపాడు. అతనిని అక్కడికక్కడే అరెస్ట్‌చేసి ఉరితీశారు. మంగళ్ పాండే 1857 సిపాయిల తిరుగుబాటుకు నాంది పలికిన వ్యక్తిగా చరిత్రలో నిలిచాడు. అతని తిరుగుబాటు భారతదేశంలోని అనేక ఇతర సిపాయి దళాలను ప్రేరేపించి, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా విస్తృత తిరుగుబాటుకు దారితీసింది. భారత స్వాతంత్ర్య పోరాటంలో అతను ఒక ముఖ్యమైన వ్యక్తిగా గుర్తించబడ్డాడు. ధైర్యం, దేశభక్తికి చిహ్నంగా నిలిచాడు. అతను ఒక సాధారణ సిపాయి, కానీ తన చర్యల ద్వారా భారత చరిత్రలో ఒక ముఖ్యమైన మలుపును సృష్టించాడు. మంగళ్ పాండే స్ఫూర్తిగా నిలిచి భారతదేశ స్వాతంత్ర్య సమరంలో అనేకమంది యోధులకు మార్గదర్శకుడయ్యాడు. భారత ప్రభుత్వం మంగళ పాండే గౌరవార్థం 1984 అక్టోబర్ 5వ తేదీన ఒక తపాలా బిళ్ళను విడుదల చేసింది. భారతీయ హిందీ చలన చిత్రం 2005లో మంగళ పాండే పై ఒక హిందీ సినిమాను తీయడం జరిగింది. ఆనాడు బ్రిటిష్ వారు మంగళ పాండే అనుచరులను దాదాపు 700 మంది సైనికులను బ్రిటీష్ ఫిరంగి గుళ్ళతో కాల్చి వారి శరీరాలను తూట్లుగా చేసి చంపేశారు. నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్య ఫలాలు ఎందరో వీరుల త్యాగఫలంగా గుర్తుంచుకొని భారతీయ యువత దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో అమరులైన మంగళ్ పాండే లాంటి యువకులను ఆదర్శంగా తీసుకొని దేశ అభివృద్ధిలో భాగస్తులు అవ్వాల్సిన అవసరం ఉంది. మంగళ పాండే ధైర్యం, త్యాగం భారతీయులకు స్ఫూర్తిగా నిలిచింది. భారతదేశ చరిత్ర లోమంగళ పాండే చిరస్మరణీయుడు

**(జులై 19 మంగళ పాండే జయంతి సందర్భంగా )**

పూసపాటి వేదాద్రి
9912197694

# లిటిగేషన్‌లో ఉన్న ఆస్తులకు రక్షణ 'లిస్ పెండెన్స్'

ఇటీవలి కాలంలో ఆస్తుల బదిలీ అంశం ప్రస్తావనకు వచ్చినప్పుడు 'లిస్ పెండెన్స్' అనే పదం తెరపైకి వస్తున్నది. ఈ పదానికి అర్థం ఏమిటనే ప్రశ్నకు సూక్ష్మంగా సమాధానం చెప్పాలంటే, లిటిగేషన్‌లో ఉన్న ఆస్తులకు రక్షణ కల్పించడం... అంటే, కోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నప్పుడు, దానిని మూడో పార్టీకి అమ్మకానికి లేదా యాజమాన్య హక్కులు బదలాయించడానికి వీల్లేదు. కాబట్టి, సదరు ఆస్తి హక్కును కోరుతున్న పార్టీలలో వాస్తవాధికారం ఎవరికి ఉంటుందో, వారి హక్కులను 'లిస్ పెండెన్స్' కాపాడుతుంది. సరైన అనువాదం చేయాలంటే, 'పెండింగ్ దావా'గా పేర్కోవాలి. ఇది భారత ఆస్తి బదిలీ చట్టం 1881 (టిపిఎ)లోని సెక్షన్ 52లోని నిబంధనలకు వర్తించకపోవడమే న్యాయమని ఇటీవల సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఆస్తి బదిలీ చట్టాన్ని ఉటంకిస్తూ, లిస్ పెండన్స్ సూత్రాల వర్తింపును నిరోధించడానికి వీల్లేదని స్పష్టం చేసింది. సదరు కేసులో తుది తీర్పు వెలువడే వరకూ, ఆ ఆస్తిపై ఎలాంటి లావాదేవీలు జరపడానికి వీల్లేదు. థర్డ్ పార్టీకి హక్కులను బదిలీ చేయకూడదు. అయితే, కొన్ని సందర్భాల్లో ఈ ఉత్తర్వులు లేదా సిద్ధాంతం వర్తించదు. ఒప్పందం కింద లభించిన తన అధికారాన్ని ఉపయోగించి తనఖా చేసిన విక్రయానికి, బదిలీదారుడిని మాత్రమే ప్రభావితం చేసే సందర్భంలో, ఆస్తి వివరాలు సరిగ్గా లేనప్పుడు లేదా దానిని గుర్తించడానికి వీల్లేనప్పుడు, 'లెస్ పెండెన్స్' సూత్రాలు వర్తించవు.

# అభ్యుదయ సాహిత్యోద్యమంలో ఎర్రజెండా కవి

# ఏటుకూరు ప్రసాద్



ఆచార్య ఎస్వీ సత్యనారాయణ
పూర్వ ఉపకులపతి,
పొ.శ్రీ.తెలుగు విశ్వవిద్యాలయం

ఎర్రజెండేరా – తమ్ముడ
ఎర్రజెండేరా – మనది
ఎర్రజెండేరా – తమ్ముడ !
ఎర్రజెండేరా
'ఎర్రజెండరా – త్యాగాల కండరా'...
'ఎర్రబాటరా – ఇదే ఎర్రపాటరా
శ్రమవీరుల రక్తంతో ఎరుపెక్కిన బాటరా'

అభ్యుదయ సాహిత్యోద్యమంలోకి, ప్రజానాట్యమండలి సాంస్కృతికోద్యమంలోకి అప్పుడప్పుడే ప్రవేశిస్తున్న మా తరాన్ని అపారంగా ప్రభావితం చేసిన ఉద్యమగీతాలవి. ఈ పాటలు రచించిన ఉద్యమకవి ఏటుకూరు ప్రసాద్. ఎర్రజెండా నీడ లో ఎర్రపాటలు పాడుతూ, ఎర్రబాటపై నడుస్తున్న ఉద్యమబాటసారి ఏటుకూరు ప్రసాద్. కేవలం కవి మాత్రమే కాదు – ఆధునిక తెలుగు సాహిత్యంలో నిర్విరామ కృషిని కొనసాగిస్తున్న మౌనకృషీవలుడు డా॥ఏటుకూరు ప్రసాద్. పరిచయమైన ప్రతి వ్యక్తినీ ప్రభావితం చేసే స్నేహశీలి. అనేకమంది యువ పరిశోధకులకు అప్రకటిత మార్గదర్శకుడు. తమ ఇంటి గ్రంథాలయం నుండి విలువైన, అరుదైన గ్రంథాలను పరిశోధకులకు ఇవ్వడమే కాక, తగిన సూచనలు, సలహాలనిస్తూ ఉత్సాహపరిచే సౌజన్యశీలి డా॥ఏటుకూరు ప్రసాద్.

1970 దశకంలో హైదరాబాద్ నగరంలో ఒకవైపు 'యువభారతి' నెలనెలా కార్యక్రమాలతో యువ సాహితీవేత్తల్ని సంప్రదాయ సాహిత్యం వైపు ఆకర్షిస్తూ వుండేది. మరోవైపు విప్లవ సాహిత్య ఉధృతి యువతరంపై బలమైన ప్రభావం వేస్తూ ఉండేది. అలాంటి పూర్వరంగంలో అభ్యుదయ సాహిత్యోద్యమ వారసత్వాన్ని కొనసాగిస్తూ, ఇటువైపున రచయితల్ని ఆకర్షించి నిలపడం, ముందుకు నడిపించడం కత్తిమీద సాము. ఈ బాధ్యత నిర్వహించిన రథసారథులు రాంభట్ల, తుమ్మల, గజ్జల మల్లారెడ్డిలు కాగా అందులో ఏటుకూరు ప్రసాద్ పాత్ర విశిష్టమైనది. అభ్యుదయ సాహిత్యోద్యమ విస్తృతికి ఉపయోగపడింది.

జాతీయ స్థాయిలో అభ్యుదయ రచయితల సంఘం ఏర్పడిన 1936వ సంవత్సరం జూలై 19న గుంటూరులోని అరండల్‌పేటలో శ్రీమతి వజ్రమ్మ, ఏటుకూరు కోటయ్య దంపతులకు పుట్టిన రెండవ సంతానం ప్రసాదరావు. గుంటూరులోని మాజేటి గురవయ్య హైస్కూల్ లో ప్రాథమిక విద్య పూర్తయింది. దేశభక్త కుటుంబంలో పుట్టడం, ఇంట్లో కాంగ్రెస్ రాజకీయ సమావేశాలు జరగడంతో బాల్యం నుండే ప్రసాద్‌కి రాజకీయాల పట్ల అవగాహన ఏర్పడసాగింది. పెదనాన్న ఏటుకూరు సీతారామయ్య ప్రభావం, వారి కుమారులు బలరామమూర్తి, కృష్ణమూర్తిల సాహచర్యం ప్రసాద్‌ని కమ్యూనిస్టు భావాల వైపు ఆకర్షించింది.

1951లో గుంటూరులోని హిందూ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరగానే అఖిల భారత విద్యార్థి సమాఖ్య సభ్యులయ్యారు. అదే సంవత్సరం గుంటూరులో జరిగిన శాంతి సంఘం మహాసభలకు శ్రీశ్రీ మొదలైన సాహితీవేత్తలెందరో హాజరయ్యారు. విద్యార్థి సమాఖ్య పక్షాన శ్రీశ్రీకి ప్రసాద్ వలంటీర్‌గా ఉండి, శ్రీశ్రీ పాటలు విని ఉత్తేజితులయ్యారు. తరువాతి కాలంలో హిందూ కాలేజీ తెలుగు అసోసియేషన్ కార్యదర్శిగా ప్రసాద్ ఎన్నికయ్యారు.

'గుంటూరు వాణి' పత్రికలో ప్రూఫ్ రీడర్‌గా చేరి, ఆ పత్రికకు కొన్ని వ్యాసాలు రాశారు. వట్టికొండ విశాలాక్షి నడిపిన 'ప్రజావాణి' పత్రిక ఇయర్స్‌కు ప్రసాద్ కవితలు రాశారు. 1955లో ఆయన హిందూ కాలేజీలోనే బి.ఎ. కోర్సులో చేరారు. అప్పటి ఆంగ్ల అధ్యాపకులు అమరేంద్ర (చతుర్వేదుల నరసింహశాస్త్రి) ప్రతిరోజూ క్లాసు ముగిసే లోపు శ్రీశ్రీ కవితలు వినిపించేవారు. అమరేంద్ర ప్రోద్బలంతోనే ప్రసాద్ 1955లో అభ్యుదయ రచయితల సంఘం సభ్యత్వం స్వీకరించారు. 1957లోనే విశాఖలో తమ సీనియర్లయిన కె.జి.సత్యమూర్తి, సహవిద్యార్థులైన వకుళాభరణం రామకృష్ణ, ఆర్వీయార్‌లతో కలిసి 'ప్రగతి' అనే రాత పత్రికను వెలువరించారు. రాజకీయ తరగతులకు హాజరయ్యారు. 1958లో ఉదయపూర్‌లో జరిగిన అఖిలభారత విద్యార్థి సమాఖ్య జాతీయ మహాసభలకు ఆంధ్ర రాష్ట్ర ప్రతినిధుల నాయకుడిగా హాజరయ్యారు. సభా నిర్వహణలో అధ్యక్ష వర్గ సభ్యులుగా క్రియాశీలంగా పాల్గొన్నారు. సమాఖ్య జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.



నేడు ఏటుకూరు ప్రసాద్ 89వ జన్మదినోత్సవం సందర్భంగా

1960లో బి.ఎ.ఆనర్స్ పూర్తిచేసిన ప్రసాద్ గారు గుంటూరు ఎ.సి. కళాశాలలో తెలుగు ట్యూటర్‌గా పనిచేస్తూనే ఎ.ఐ.వై.ఎఫ్., ఎ.ఐ.యస్.ఎఫ్. వారి 'యువజన' పత్రిక సంపాదక బాధ్యతలు స్వీకరించి తర్వాత పార్టీ నిర్ణయం మేరకు హైదరాబాద్‌కు మకాం మార్చారు. తాపీ ధర్మారావు వంటి సాహితీ ప్రముఖుల సాహచర్యం లభించింది. పత్రిక బాధ్యతలు నిర్వర్తిస్తూనే 1961వ సంవత్సరంలో హైదరాబాద్ పాత నగరంలోని 'అగర్వాల్ శిక్షా సమితి' వారి మల్టీపర్పస్ హైస్కూల్‌లో తెలుగు ఉపాధ్యాయులుగా చేరారు.

1970లో జూనియర్ లెక్చరర్ గానూ, 1980లో డిగ్రీ అధ్యాపకులుగాను పదోన్నతిని పొందిన ఏటుకూరి ప్రసాద్‌గారు 1994 జులై 31న ఎస్.డి.ఎస్.డిగ్రీ పి.జి. కళాశాలలో రీడర్‌గా పదవీ విరమణ పొందారు.

1970–73 మధ్య కాలంలో అభ్యుదయ రచయితల సంఘం పునర్నిర్మాణ ప్రయత్నాల్లో ప్రసాద్ చురుగ్గా పాల్గొన్నారు. హిమాయత్ నగర్‌లోని 'ఇస్కస్' కార్యాలయం మేడమీద ప్రతి ఆదివారం సాయంత్రం సాహితీ సమావేశాలు, సాహిత్య తరగతులు జరిగేవి. వీటి ద్వారా పలువురు యువ రచయితలు ఉద్యమానికి సన్నిహితులయ్యారు.

హైదరాబాద్ నగర అభ్యుదయ రచయితల సంఘ నిర్మాణంలోను, రాష్ట్ర 'అరసం' పునర్నిర్మాణంలోను ప్రముఖమైన పాత్రను నిర్వహించిన ఏటుకూరు ప్రసాద్, 1973లో గుంటూరులో జరిగిన ఆం.ప్ర. 'అరసం' రాష్ట్ర మహాసభల్లో కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 1979లో కాకినాడలో జరిగిన రాష్ట్ర 'అరసం' మహాసభల్లో ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయి, దాదాపు దశాబ్దకాలానికిపైగా సంస్థ విస్తృతికి విరామమెరుగక కృషి చేశారు. ఎందరో యువ కవులు, రచయితలు అభ్యుదయ సాహిత్యోద్యమానికి సన్నిహితం కావడానికి ఏటుకూరు ప్రసాద్ చేసిన కృషి ఫలితంగా ఉద్యమం కొత్త రక్తాన్ని నింపుకుని, పురోగమిస్తున్నది.

1982 డిసెంబర్‌లో జయపూర్ (రాజస్థాన్)లోనూ, 1986 ఏప్రిల్‌లో లక్నో (ఉత్తరప్రదేశ్)లోనూ జరిగిన 'అఖిల భారత అభ్యుదయ రచయితల సమాఖ్య' జాతీయ మహాసభల్లో డా॥ ఏటుకూరు ప్రసాద్ సమాఖ్య జాతీయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

'తాపీ ధర్మారావు జీవితం–రచనలు' అన్న అంశంపై ప్రామాణికమైన పరిశోధన చేసిన ప్రసాద్‌కి 1983లో ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ డిగ్రీని ప్రదానం చేసింది. విషయ సేకరణలోనూ, విశ్లేషణలోనూ ఈ గ్రంథం నేటికీ పరిశోధకులకు ఒక దారి దీపంలా తోడ్పడుతున్నది. 2023 సెప్టెంబర్‌లో పున:ముద్రణ చేయబడింది. 198092 మధ్య కాలంలో 'అభ్యుదయ' మాస పత్రికకు సంపాదక బాధ్యతలు వహించిన ప్రసాద్ నవల, వాడుక భాష, విమర్శ, కవిత్వంపై విశేష సంచికలు వెలువరించారు. మాక్సింగోర్కీ, రోణంకి అప్పలస్వామిలపై ప్రత్యేక సంచికలు తెచ్చారు. 'అరసం' స్వర్ణోత్సవాల సందర్భంగా 'అభ్యుదయ' 50 ఏళ్ళ పత్రాల ప్రత్యేక సంచిక ప్రసాద్ పట్టుదలకు, నిబద్ధతకూ కొలమానంగా రూపొందింది.

1983లో శ్రీశ్రీ మరణానంతరం శ్రీశ్రీ స్మారక సంస్థను నెలకొల్పి, అరసం సహకారంతో ప్రసాద్ 'మాచిరాజు దేవీప్రసాద్ పారడీలు', 'సాహిత్యాభ్యుదయం', 'కొంపెల్ల జనార్దనరావు జీవితం సాహిత్యం', 'శిష్ట్లా ఉమామహేశ్వరరావు కవిత్వం సమాలోచన', 'తుమ్మల వెంకట్రామయ్య జీవితం సాహిత్యం', వై. విజయకుమార్ 'సాహిత్యం వాస్తవికత' మొదలైన అరుదైన గ్రంథాలను వెలువరించారు.

ప్రసాద్ రూపొందించిన 'పొయెట్రీ వర్క్‌షాప్' అన్న గ్రంథం కేవలం భారతీయ సాహిత్యంలోనే కాదు, ప్రపంచ సాహిత్యంలోనే ఒక అరుదైన రికార్డు. 1862–1962 (వంద సంవత్సరాల) మధ్యకాలంలో పుట్టిన వందమందికి పైగా కవులు స్వదస్తూరితో రాసిన కవితలను సేకరించి, వెలువరించిన గొప్ప గ్రంథమిది. జాషువా దస్తూరితో కవితను సేకరించడానికి ప్రసాద్ పడిన శ్రమ నాకు ప్రత్యక్షంగా తెలుసు. గురజాడ మొదలుకొని యాకూబ్‌దాకా సాహిత్యరంగంలో నిరంతర కృషిని కొనసాగిస్తున్న మొన్న, నిన్న, నేటితరం కవుల కవితలను సేకరించడంలో ప్రసాద్ ఆబ్జెక్టివిటీని ప్రదర్శించారు. సిద్ధాంత విభేదాలతో, భిన్నాభిప్రాయాలతో ప్రమేయం లేకుండా ఈ గ్రంథ రూపకల్పనను ఒక యజ్ఞంలా భావించి పూర్తిచేశారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌కి ఎక్కవలసిన ఈ గ్రంథానికి లభించాల్సినంత గుర్తింపు లభించలేదనే చెప్పాలి. 2022 అక్టోబర్‌లో పున:ముద్రణ చేయబడింది.

ప్రసాద్‌గారి నిర్విరామకృషికి గుర్తింపుగా 'విజయలక్ష్మి స్మారక పురస్కారం', 'తెలుగు విశ్వవిద్యాలయ పురస్కారం', 'అమరజీవి పులుపుల శివయ్య సాహితీ సత్కారం', 'తుమ్మల సాహితీ పురస్కారం', 'తాపీ ధర్మారావు సాహితీ పురస్కారం', 'శ్రీశ్రీ సాహితీ పురస్కారం', 'విశాలాంధ్ర ప్రచురణాలయం వారి సత్కారం' మొదలైన ఎన్నో పురస్కారాలు, సన్మాన సత్కారాలు లభించాయి.

1960 దశకం చివరి నాటికి తెలుగు సాహిత్యరంగంలో 'వచన కవిత' విజృంభించి, గేయ కవిత్వం నిరాదరణకు గురవుతున్న రోజుల్లో సుబ్బారావు పాణిగ్రాహి, శివసాగర్, గద్దర్ తప్ప, తక్కిన కవులందరూ వచనాన్నే ఆశ్రయించిన పూర్వరంగంలో 1968లోనే..
ఎర్రజెండేరా – తమ్ముడ ఎర్రజెండేరా–మనది
ఎర్రజెండేరా – తమ్ముడ ! ఎర్రజెండేరా

అన్న పల్లవితో ఏటుకూరు ప్రసాద్ రాసిన పాట దాదాపు అన్ని వామపక్ష రాజకీయ పార్టీలకు, ట్రేడ్ యూనియన్‌లకు, వ్యవసాయ కార్మిక సంఘాలకు, యువజన విద్యార్థి సంఘాలకు ప్రార్థనా గీతమయ్యింది. 1968 నుండి 1972 వరకు ఈ కవి రాసిన పాటల సంపుటిని ''ఎర్రజెండా'' పేరుతో ఆం.ప్ర. యువజన సమాఖ్య 1972లో ప్రచురించింది. ఈ పాటల సంపుటికి 'సంజాయిషీ' పేరుతో సుప్రసిద్ధ విమర్శకులు శ్రీ రాంభట్ల కృష్ణమూర్తి రాసిన విపులమైన పీఠిక ఆనాటి సాహిత్య వాతావరణానికి కావలసిన సైద్ధాంతిక దిక్సూచిలా నిలిచింది. తెలుగుపీఠికా సాహిత్యంలో అదొక విశిష్టమైన రచన. ఆ తరువాత 1975లో 'ఎర్రబాట', 1976లో 'పోరాటం' గీతికా సంపుటులు వెలువడి, వీరి పాటలు విశేష జనాదరణ పొందాయి.

2021 ఏప్రిల్‌లో 'జనం నుంచి... జనంలోకి' పాటల పుస్తకం వెలువరించారు. గత ఆరు దశాబ్దాలుగా తెలుగునాట సంభవించిన పరిణామాలకూ, పెల్లుబికిన ప్రజాపోరాటాలకూ ఈ పాటలు అద్దం పడుతున్నాయి. పోరాటం ఈ పాటలకు పల్లవి. ఎర్రజెండా ఈ గీతాలకు ఊపిరి. వర్గరహిత, వర్ణరహిత సమసమాజ నిర్మాణం ఈ పాటల లక్ష్యం. ఇందులో పీడిత తాడిత ప్రజల అనుభవాలు, ఆగ్రహాలు ఉన్నాయి. ఉద్యమ చైతన్యం అంతర్లీనంగా ఉన్నది.

ప్రసాద్‌గారు రచించిన 'ఆరనిజ్వాల', 'శివాలయ్య' నృత్యరూపకాలను ఆం.ప్ర.ప్రజానాట్యమండలివారు అనేక వేదికలపై ప్రదర్శించారు.

కవిగా, విమర్శకులుగా, పరిశోధకులుగా, ఉత్తమ గ్రంథాలకు సంపాదకులుగా బహుముఖీయమైన కృషిని కొనసాగిస్తున్న ప్రసాద్ గారు 'విశాలాంధ్ర ప్రచురణాలయం' సంపాదకులుగా అనేక అరుదైన, విలువైన గ్రంథాల ముద్రణకు, పునర్ముద్రణకు కృషి చేశారు. రాష్ట్ర విభజనానంతరం ఏర్పడిన నవచేతన ప్రచురణాలయం సంపాదకులుగా ప్రస్తుతం బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

# ప్రజాస్వామ్యం ముసుగులో పోలీసు రాజ్యమా?



చలసాని వెంకట రామారావు
'కమ్యూనిజం' సంపాదకులు
9490952093

163 ఏళ్ళనాటి బ్రిటిష్ పాలనా కాలం నుండి వస్తున్న భారతీయ శిక్షాస్మృతి (ఐ.పి.సి.) స్థానంలో భారతీయ న్యాయ సంహిత, 126 ఏళ్ళ నాటి క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సి.ఆర్.పి.సి) స్థానంలో భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య చట్టం స్థానంలో భారతీయ సాక్ష్యా అధినీయం అనే నూత న చట్టాలను కేంద్రప్రభుత్వం తీసుకు వచ్చింది. 2024 జూలై 1వ తేదీ నుండి ఈ నూతన చట్టాలను అమలులోకి తీసుకురావటం జరిగింది. ఇక నుండి ఈ చట్టాల మేరకు న్యాయ లావాదేవీలు నడుస్తాయి. బ్రిటీష్ కాలం నాటి కాలం చెల్లిన క్రిమినల్ చట్టాల స్థానంలో ఆధునికమైన ఈ క్రిమినల్ చట్టాలను తీసుకు వచ్చామని ప్రభుత్వం చెబుతున్నది. కానీ ఈ చట్టాలపై న్యాయవేత్తలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఒకనాటి పాత చట్టాలను పునర్నిర్వచించటం ద్వారా భారతదేశ న్యాయవ్యవస్థ ఎదుర్కొంటున్న సమస్యలను ఏ మాత్రం పరిష్కరించలేమని వారు అభిప్రాయపడుతున్నారు. నేడు దేశంలో 34 మిలియన్ల కేసులు కోర్టుల ముందు పెండింగ్‌లో ఉన్నాయి. హైకోర్టుల్లో 1.7 మిలియన్లు, సుప్రీంకోర్టులో 18,122 కేసులు పెండింగ్‌లో వున్నాయి. భారత న్యాయవ్యవస్థలో 38 ఏళ్ళ క్రితం నాటి పురాతన కేసు ఒకటి సైతం పెండింగ్ లో వుండటం ఆశ్చర్యం కలిగిస్తుం ది. పై సమాచారం భారత న్యాయవ్యవస్థ స్థితిని కళ్ళకు కట్టినట్లు చూపిస్తుంది.

పార్లమెంటులో ప్రతిపక్షం యావత్ సభ్యులు సస్పెన్షన్‌కు గురైన సందర్భంలో ఎటువంటి సమగ్ర చర్చ లేకుండా ఈ మూడు చట్టాలను ప్రభుత్వం ఏకపక్షంగా ఆమోదింపజేసింది. కనీసం సెలక్ట్ కమిటీ ముందుకూడా వీటిపై విస్తృతమైన చర్చ నిర్వహించలేదు. ఈ నూతన క్రిమినల్ చట్టాల పట్ల అనేక రాష్ట్రాలు, అనేక పక్షాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటివరకు అమలులో ఉన్న ఇండియన్ పీనల్ కోడ్ (ఐ.పి.సి)లో 511 సెక్షన్లు ఉంటే వాటిని ఇప్పుడు 358 సెక్షన్లకు కుదించారు. గతంలో ఉన్న నేరాలకు అదనంగా మరో 20నేరాలను ఈ చట్టాల ద్వారా జత చేశారు. పాత వాటిని 24 పూర్తిగా తొలగించారు. జూన్ 30, 2024కు ముందు ఉన్న కేసులన్నీ పాత చట్టాల పరిధిలోనే పరిష్కరించబడతాయి. కొత్త వాటిని కొత్తచట్టాల పరిధిలో పరిష్కరించాలి. ఈ రెండు విధాల పరిష్కారాలు న్యాయవ్యవస్థను గందరగోళానికి గురిచేస్తుంది. ఒక కేసులో ఒక విధంగా, మరో కేసును మరోవిధంగా పరిష్కరించాల్సి వస్తుంది. రెండు రకాల 'లా' గ్రంథాలను ఏకకాలంలో అధ్యయనం చేయాలి. పాత పెండింగ్ కేసులన్నింటిని పరిష్కరించాలంటే ప్రస్తుత న్యాయ వ్యవస్థ పనితీరు పరిశీలిస్తే కనీసం రెండు దశాబ్దాల కాలం పడుతుంది. అంటే అంతకాలం ద్వంద్వ న్యాయ చట్టాలను, న్యాయశాస్త్ర గ్రంథాలను వినియోగించాల్సి ఉంటుంది. ఇది న్యాయ వ్యవస్థను తీవ్రమైన చిక్కుల్లోకి నెట్టి వేస్తుందని న్యాయ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ చట్టా లను పరిశీలిస్తే పాత చట్టాలకు ముందు ఉన్న ''ఇండియన్'' అన్న పదాన్ని తొలగించి ''భారతీయ'' అని మార్పు చేసినట్లు అవగతం అవుతుంది. స్వల్ప రాజకీయ కారణాలతో చట్టాలలో ఈ విధమైన మార్పులు చేయటం సమంజసం కాదు. కాలం చెల్లిన చట్టాలను మార్పు చేయటంలో విధి విధానాలు రూపొందించి, విస్తృత చర్చ జరపాలని నాయ నిపుణులు భావిస్తున్నారు.

మూడు కొత్త క్రిమినల్ చట్టాలను పరిశీలిస్తే, ప్రభుత్వ విధానాలు, పోకడలకు వ్యతిరేకంగా జరిగే ప్రజాస్వామ్య ఉద్యమాలపైన, హక్కుల సాధన కోసం ఉద్యమిస్తున్న ఉద్యమ కారులను ఉక్కు పాదంతో అణిచి వేయటానికి ఈ చట్టాలు దోహదం చేస్తాయి. కొత్త చట్టాల ప్రకారం రాజద్రోహాన్ని (124A) దేశ ద్రోహంగా మార్పు చేశారు. ఈ చట్టం రద్దు చేయాలని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సైతం సూచించింది. రాజకీయ ప్రత్యర్థులపైన, ఉద్యమ, హక్కుల కార్యకర్తలపైన ఈ చట్టాన్ని విచ్చలవిడిగా ప్రయోగిస్తున్నందున ఈ బ్రిటీష్ కాలపు చట్టాన్ని పూర్తిగా రద్దు చేయాలనే డిమాండ్‌ను ప్రక్కన పెట్టి దీనిని దేశ ద్రోహంగా మార్పు చేశారు. కొత్త చట్టాల ప్రకారం ఎన్నో కఠిన నియమాలను అమలులోకి తెచ్చారు. గతంలో నేర స్థులను అరెస్టు చేసిన తరువాత 24 గంటలలోపు కోర్టులో హాజరు పరచాల్సి ఉంది. ఇప్పుడు 15 రోజులలోపు ఎప్పుడైనా కోర్టుకు అప్పగించవచ్చును. కోర్టు ద్వారా గతంలో 15 రోజుల వరకు పోలీసు కస్టడీ కోరే అవకాశం ఉండేది, కానీ ఇప్పుడు 60 రోజులు పోలీసు కస్టడీ కోరవచ్చు. కొన్ని ప్రత్యేక కేసులలో 90 రోజుల వరకు కస్టడీ కోరే వెసులుబాటు కల్పించారు. అంటే నెలల తరబడి ముద్దాయిలను ఇంటరాగేషన్ పేరుతో నిర్బంధించి హింసకు గురిచేయటం జరుగుతుంది. బలవంతంగా నేర అంగీకారం చేయించే అవకాశం ఏర్పడుతుంది. దీనివల్ల నిర్దోషులు దోషులుగా మారి పోతారు. అసలు నేరస్థులు తప్పించుకునే అవకాశం ఏర్పడుతుంది. దీనివల్ల పోలీస్ నేరాలు పెరిగి లాకప్ డెత్‌లు పెరిగే అవకాశం వుంది. ఇది అమానుషం, బ్రిటీష్ కాలపు చట్టాలు అనుమానితుల హక్కుల రక్షణకు ప్రాధాన్యత ఇచ్చాయి. పోలీసు స్టేషన్లలో నిర్బంధించి బలవంతంగా సామ, దాన, భేద దండోపాయంతో నేరాలను అంగీకరింపజేసినా వాటిని సాక్ష్యాలుగా పరిగణించేవారు కాదు, ఇప్పుడు పోలీసు అధికారుల ముందు నేరాన్ని అంగీకరిస్తే దానిని సాక్ష్యంగా పరిగణిస్తారు. అంటే మన పోలీస్ వ్యవస్థ నిర్బంధంగా ఒప్పించిన కేసులలో సైతం అమాయకులు బలి పశువులు కానున్నారు. ఇప్పటి చట్టాలలో పోలీసు వ్యవస్థకు చాలా ఎక్కువ అధికారాలు కల్పించారు. గత చట్టాలలో బాధితులు ప్రతి ఫిర్యాదును ఎఫ్.ఐ.ఆర్ గా నమోదు చేసేవారు. ఇప్పుడు ఎఫ్.ఐ.ఆర్. నమోదు చెయ్యాలా వద్దా అనేది నిర్ణయించే అధికారం స్టేషన్ హౌస్ ఆఫీసర్ల విచక్షణకు వదిలివేయటం జరిగింది. దీని వల్ల బలహీనులు, రాజకీయ ప్రాబల్యం లేనివారు, ఆర్థిక వెసులుబాటు లేని వారు ఇచ్చే ఫిర్యాదులు పరిశీలనకు రావటం కష్టం. చట్టం తెలియని గ్రామీణ ప్రజలకు అన్యాయం జరుగుతుంది.

ప్రస్తుతం దేశంలో పోలీసు వ్యవస్థల్లో రాజకీయ జోక్యం ఎంతగా పెచ్చుమీరి పోయిందో మనం నిత్యం చూస్తున్నాం. రాజకీయ ప్రత్యర్థులపై కక్ష సాధింపుకు ఇప్పుడు పోలీసు వ్యవస్థను వాడుకోవటానికి మార్గం సుగమం చేస్తున్నారు. ముద్దాయి 90 రోజుల లోపల కోర్టుకు హాజరు కాకపోతే అతని పరోక్షంలో కేసు విచారణ ప్రారంభించవచ్చునని కొత్త చట్టం చెబుతున్నది. గతంలో వలే ఇబ్బందులు వచ్చిన సందర్భంలో కేసుల విచారణ వాయిదా వేయటం సాధ్యం కాదు. ఆధునిక ఎలక్ట్రానిక్ పరికరాలు సాక్ష్యానికి గతంలో పనికివచ్చేవి కావు, అనీ ఇప్పుడు కొత్తచట్టం వల్ల ఎలక్ట్రానిక్ పరికరాల సాక్ష్యాలను స్వీకరిస్తారు. ఎలక్ట్రానిక్ పరికరాల ద్వారా అనేక మానిప్యులేషన్స్ జరుగుతున్న నేపథ్యంలో వాటి సాక్ష్యం ఎంతవరకు న్యాయం చేస్తుందో చూడాలి. గతంలో నేరస్థులకు సంకెళ్ళు వేయటంపై ఆంక్షలు ఉండేవి. ఇప్పుడు సంకెళ్ళు వేయటం పోలీసుల విజ్ఞతకు వదలి వేశారు. పౌరహక్కుల కోసం పనిచేసే కార్యకర్తలకు, న్యాయవాదులకు, రాజకీయ ప్రత్యర్థుల వేధింపులకు, అణచివేతకు అనుగుణంగా ఈ చట్టాలు ఉన్నాయి. 1967 నాటి తీవ్రవాద వ్యతిరేక చట్టం ఉండగా దేశ ద్రోహచట్టం అవసరం ఏమిటో తెలియదు. నూతన చట్టాలు ప్రజాస్వామ్యంలో పోలీస్ రాజ్యావ్యవస్థను హేతుబద్ధం చేసేవిధంగా ఉన్నాయి. హిందూ జాతీయవాదంకు అనుకూలంగా పౌరహక్కులు, భావప్రకటనా స్వేచ్ఛకు విఘాతం కల్పించేవిగా ఉన్నాయి.

77 ఏళ్ళ స్వాతంత్ర్య భారతంలో ఎన్నో ప్రజా ఉద్యమాలు మన చట్టాలని ప్రభావితం చేశాయి. అనేక మార్పులు చేర్పులు జరిగాయి. నిరంతరం పాలకుల అసంబద్ధ, ప్రజావ్యతిరేక నిర్ణయాలపై ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడే హక్కు రాజ్యాంగం ప్రజలకు కల్పించింది. వివిధ వర్గాల ప్రజలు తమ అసంతృప్తిని వ్యక్తం చేసేందుకు, శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసేందుకు చట్టాలు అనుమతించాయి. గత 10 ఏళ్ళుగా మోదీ పాలనలో ఈ హక్కులు మృగ్యం అయ్యాయి. పార్లమెంటులో చర్చలేకుండా కార్మిక చట్టాలను రద్దు చేసి కోడ్‌లు తెచ్చారు. మూడు రైతు వ్యతిరేక చట్టాలను ఇదే పద్ధతిలో తెచ్చారు. ఆర్టికల్ 370 రద్దు చేశారు. పౌర గుర్తింపు చట్టం వంటివి తెచ్చారు. ఇప్పుడు క్రొత్తగా వచ్చిన క్రిమినల్ చట్టాల వల్ల ప్రజా ఉద్యమాలను, హక్కుల ఉద్యమాలను ఉక్కుపాదంతో తొక్కి పెట్టేందుకు తమ నియంతృత్వ, నిరంకుశ పాలనను నిరాటంకంగా కొనసాగించటానికీ ఈ నూతన నేర చట్టాలను తీసుకువచ్చారు. న్యాయనిపుణులు, మేధావులు, అనేక రాజకీయ పక్షాలు దీనిని తీవ్రంగా నిరసిస్తున్నాయి. చట్టాల అమలు వాయిదావేసి విస్తృతంగా చర్చ జరపాలని కోరుతున్నాయి. ప్రజాస్వామ్యం ముసుగులో పోలీసు రాజ్యం నెలకొల్పాలనే ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలి. ప్రజల ప్రజాస్వామిక హక్కులను కొనసాగించాలి. అందుకు మూడు నేర చట్టాల అమలును నిలుపుదలచేసి ప్రజాస్వామిక ప్రక్రియ ద్వారా జరగవలసిన మార్పులను గుర్తించాలి.

## మనోహర్‌రెడ్డి కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** కరీంనగర్ వన్ డిపోలో ఆర్టీసీ డ్రైవర్‌గా పనిచేస్తున్న చిట్యాల మనోహర్‌రెడ్డి ఇటీవల మృతి చెందడంతో గురువారం గునుకులపల్లి గ్రామపంచాయితీ పరిధిలోని అరకాలపల్లిలో మృతుని కుటుంబ సభ్యులను సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పరామర్శించారు. మనోహర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ మనోహర్‌రెడ్డి ఆర్టీసి డ్రైవర్‌గా వృత్తిపట్ల ఎంతో నిబద్ధతతో పనిచేస్తూ డ్రైవర్‌గా తన డ్యూటీని సక్రమంగా నిర్వహించేవాడని, ఉద్యోగ రీత్యా ఉమ్మడి జిల్లాల్లో ఏ డిపోకు ట్రాన్స్‌ఫర్ చేసినా పనిచేసిన చోట మంచి గుర్తింపు తెచ్చుకునే వాడని, ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యాలకు చేర్చేవాడని, ఆర్టీసకి నష్టం కలగకుండా చూస్తూ తన వృత్తిని ఎంతో నైపుణ్యతతో నమ్మకంతో చేసేవాడన్నారు. అలాంటి వ్యక్తి అదే ఆర్టీసీ డిపోలో క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడి ప్రాణాలు పోగొట్టుకోవడం అత్యంత బాధాకారమన్నారు. ఆయన మరణం వారి కుటుంబానికి ఎంతో తీరని లోటన్నారు. వారి కుటుంబాన్ని ఆర్టీసి యాజమాన్యం ఆదుకోవాలని, కుటుంబంలో ఒకరికి ఆర్టీసిలో ఉద్యోగం ఇవ్వాలని, సంస్థ నుంచి ఆయనకు రావాల్సిన అన్ని రకాల బెనిఫిట్స్ అందించేందుకు ఆర్టీసీ సంస్థతో, రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడుతానని చాడ తెలిపారు. మనోహర్‌రెడ్డి మరణం పట్ల తీవ్ర సంతాపాన్ని ప్రకటిస్తూ వారి కుటుంబానికి అండగా ఉంటానని చాడ తెలిపారు. పరామర్శించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీ జడ్పిటిసి అందె స్వామి, మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు అందె చిన్న స్వామి, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల కన్వీనర్ కాంతాల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ఉప్పుల రాంరెడ్డి, బాల్ రడ్డి, బందెల మల్లవ్వ తదితరులున్నారు.

## కార్మికులు హక్కుల కోసం పోరు



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** కార్మికులు హక్కుల కై పోరాడాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి అన్నారు. కొండమల్లేపల్లి మండలం చెన్నారం గ్రామంలో సిపిఐ గ్రామశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీతో పాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూడా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్‌రెడ్డి, సహాయ కార్యదర్శి శేఖరాచారి, వీరస్వామి, ధర్మయ్య, ఇద్దయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతులు పట్టవా?



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మండలంలోని వెంకటాద్రిపాలెం జంకు తండా వాసులకు అధికారులు సత్వరమే స్పందించిత మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం అంజనపల్లి రామలింగం అధ్యక్షతన జరిగిన పార్టీ నిర్మాణ గ్రామశాఖ సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. 20 సంవత్సరాల ఉద్యమాల ఫలితంగా ఇండస్ట్రీయల్ నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేసిన ఘనత తమదేనన్నారు. డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు, తాగునీరు అందించడంలో అధికారులు పూర్తిగా విపలం చెందారని విమర్శించారు. నేటికి ఇండ్లు లేక దుర్భర జీవనం గడుపుతున్న పేదలు అనేక మంది ఉన్నారని, వారందరికి తక్షణమే ఇండ్ల స్థలాలు పంపిణి చేయాలన్నారు. అధికారులు స్పందించి సమస్యలకు పరిష్కారం చూపకపోతే ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తొలుత 13 మందిని కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా రామలింగం, సహాయ కార్యదర్శులుగా కాశీ, ఎస్‌కె.పాషా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సమావేశంలో నాయకురాలు దాసర్ల దుర్గమ్మ, సైదమ్మ, కోటమ్మ, పద్మ, భారతమ్మ, భాషా, భిక్షం, స్వామి, పుష్ప, సాలమ్మ, కాశీ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డీ లేని రుణాలు ఇవ్వాలి



**ప్రజాపక్షం/ఆలేరు :** రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలని అదేవిధంగా రైతు భరోసా కల్పించాలని, రైతు బీమా పథకాన్ని తీసుకురావాలని, రైతులకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ అన్నారు. గురువారం ఆలేరు పట్టణ కేంద్రంలో పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం మండల కార్యదర్శి కనకయ్య అధ్యక్షతన నిర్వహించి సమావేశాన్ని ఉద్దేశించి వెంకటేష్ మాట్లాడుతూ రైతులకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని రైతులకు పెండింగ్లో ఉంటున్న రైతు బందు, రైతు భరోసా కూడా రైతులకు వెంటనే మంజూరు చేయాలని, కాంప్లెక్స్ ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పరశురాముడు, ఆంజనేయులు, వీరయ్య, వెంకటేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టాల సమస్య పరిష్కరించండి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కొత్తనందికొండ గ్రామంలో సొంత వ్యవసాయ పొలాలు పట్టాలు కావడం లేదని వారసులకైనా, అవసరాలకు అమ్ముకోవడానికి పట్టాలను ఒకరి నుంచి మరొకరికి మారడం లేదని రైతులు కొన్ని సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్నందున ప్రభుత్వం చొరవ తీసుకోవాలని గ్రామస్థులు గాదగోని మహేష్‌గౌడ్ గురువారం కలెక్టర్ నారాయణరెడ్డికి వినతిపత్రం అందచేశారు. నాగార్జునసాగర్ డ్యాం కోసం పాడిపంటలు పంట పొలాలు వదలిపెట్టి త్యాగం చేసిన కొత్తనందికొండ ప్రజలను ఆదుకోవాలని కోరారు.

# బొగ్గు గనులు సింగరేణికే ఇవ్వాలి



### తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్ డిమాండ్

**ప్రజాపక్షం / హైదరాబాద్ :** సింగరేణి బొగ్గు గనులు సింగరేణి సంస్థకే కేటాయించాలని తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యవర్గం తీర్మానం చేసింది. గురువారం ఈ మేరకు తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సమావేశం మగ్దం భవన్‌లో రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా రామ్మూర్తి నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. రాష్ట్ర సంఘం బాధ్యులు పల్లా నరసింహారెడ్డి ముఖ్యఅతిథిగా తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామావత్ అంజయ్య నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థను ప్రైవేటీకరణలో భాగంగా కేంద్ర ప్రభుత్వం సింగరేణి బొగ్గు బ్లాకులకు వేలంపాట నిర్వహిస్తున్నారని, సింగరేణి బొగ్గు గనుల వేలంపాటను వెంటనే రద్దు చేయాలని సింగరేణి సంస్థకే బొగ్గు బ్లాక్లలను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆదాని అంబానీలకు కేంద్ర ప్రభుత్వం ఊడిగం చేస్తోందని, ప్రభుత్వ ఆస్తులను వారికి దారాదత్తం చేస్తూ .. లక్షల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని లూటీ చేస్తోందని ఇటువంటి ప్రజా వ్యతిరేక విధానాలను విరమించాలని అన్నారు. అంతే కాకుండా సింగరేణి ప్రైవేటీకరణను ఆపాలని ప్రభుత్వ రంగాన్ని ప్రోత్సహించాలని లేకపోతే రాబోయే రోజుల్లో ప్రజా ఆగ్రహానికి గురవుతారని అన్నారు. అలాగే గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజల ముందుకు వెళ్లి కేంద్ర ప్రభుత్వాన్ని ప్రజల ముందు దోషిగా నిలబెడతామని తెలిపారు. గిరిజన సమస్యల పరిష్కారానికి, గిరిజన హక్కుల పరిష్కారం కొరకు అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తామని అన్ని జిల్లాలో నిర్మాణాత్మకంగా సంఘ నిర్మాణాన్ని బలోపేతం చేసుకుంటూ సమస్యలపై రాజీలేని పోరాటాలను నిర్వహించాలని కార్యకర్తలకు ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి రమేష్ నాయక్, గిరిజన నాయకులు శంకర్ నాయక్, రామ్ చందర్ నాయక్, స్వరూప బాయి, రమాదేవి, మాలోత్ శంకర్ నాయక్, ధీరావత్ లింగా నాయక్, లావుడియా దస్రు నాయక్, జర్పుల శివ నాయక్ (ప్రచండ) చత్రు నాయక్, భరత్ నాయక్ పాల్గొన్నారు.

## భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వ భూములు పంచాలి



### ఉంటే భూమి లేకుంటే జైలు అనే నినాదంతో భూ పోరాటం : బాలమల్లేష్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** భూమిలేని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ బాలమల్లేశ్ భూమి లేని నిరుపేదలకు భూములు పంచాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ బాలమల్లేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉంటే భూమి లేకుంటే జైలు అనే నినాదం తో పేదలకు భూములు దక్కేవరకు పోరాటాలు ఉధృతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.గురువారం పిట్టల కుమార స్వామి అధ్యక్షతన జనగామ జిల్లా చిల్పూర్ మండల శ్రీపతిపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 70 లోగల 46.22 ఎకరాల 22 ప్రభుత్వ భూమిలో చెట్లు నరికి భూపోరాటం ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలమల్లేశ్ మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు భూ పంపిణీ చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. జనగామ జిల్లా లోని చిల్పూర్ మండలం లోని శ్రీపతిపల్లి గ్రామంలో ని సర్వే నెంబర్ 70 లోగల 46 ఎకరాల 22 గుంట్ల ప్రభుత్వ భూములను భూమి లేని నిరుపేదలకు పంచడంతో పాటు ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన 6గ్యారంటీలను అమలు చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అంతకు ముందు శ్రీపతిపల్లి గ్రామంలో బికెఎంయు నాయకులు మోతే లింగారెడ్డి సీపీఐ జండాను ఎగురవేశారు అనంతరం గ్రామంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంగలపల్లి జనార్ధన్ జిల్లా అధ్యక్షులు గట్టుమల్లు ,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పాతూరి సుగుణమ్మ,జిల్లా సహాయ కార్యదర్శి అది సాయన్న జిల్లా కార్య వర్గ సభ్యులు సొప్పరి సోమయ్య, మండల కార్యదర్శి పైసా రాములు భూ పోరాట కమిటీ అధ్యక్షుడు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌కౌంటర్ మృతుల గుర్తింపు

**ప్రజాపక్షం/ ఖమ్మం :** నర మేధం ఆగడం లేదు. పోలీసులు మావోయిస్టుల లక్ష్యంగా జరుపుతున్న ఏరివేతలో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు మృతిచెందుతున్నారు. అడుగడుగునా పోలీస్ క్యాంపులను ఏర్పాటు చేసి అడవులను జల్లెడ పడుతున్నారు. పోలీస్ బలగాల ఆయుధాసంపత్తిముందుమావోయిస్టు సాయుధ దళాలు విలవిలలాడుతున్నాయి. ఇప్పటికే వందలాదిమంది మావోయిస్టులు మరణించగా ఎక్కువ మంది మావోయిస్టులు పోరులో జంకి ఉద్యమానికి దూరమవుతున్నారు. పోలీసులకు లొంగిపోవడమో ఆ ప్రదేశాన్ని వదిలి వేరే ప్రాంతాలకు వెళ్లి తటస్తులుగా జీవిస్తున్నారు. బుధవారం గడ్చిరోలి ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన వారిని పోలీసులు గుర్తించారు. యోగేష్ (36), ఆత్రం (43), ప్రమోద్ లాల్ సే (31), దోబీ గవేది (31), అనిల్ దేవ్‌సే (28), విజ్జు , సరిత అలియాస్ మీనా (37), మంగల్ సింగ్ గద్వే (35), రోజా సాగర్, చందా ఒడియం, సీత ఆవ్‌కే (27) గా గుర్తించారు. 11ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఏడు ఆటోమెటిక్‌గన్స్,మూడు ఎకె 47, కార్బన్ ఒకటి, ఎస్ఎల్ఆర్ ఒకటి, నిసాస్ రెండు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు పోలీస్ సిబ్బంది సైతం గాయపడినట్లు పోలీసులు తెలిపారు. వరుస ఎన్‌కౌంటర్లలో మావోయిస్టులు మరణిస్తుండడం తీవ్ర ఆందోళన కలిగిస్తుంది. మావోయిస్టు ఉద్యమ భవిష్యత్తు పైన నీలి నీడలు అలుముకుంటున్నాయి.

## రాయల చంద్రశేఖర్‌కు సిపిఐ నివాళి



**ప్రజాపక్షం/ ఖమ్మం :** సిపిఐ (ఎంఎల్)మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు రాయల చంద్రశేఖర్ ఆకస్మిక మృతి పట్ల సిపిఐ జిల్లా సమితి దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది.సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తదితరులు రాయల చంద్రశేఖర్ మృతదేహాన్నిసందర్శించినివాళులర్పించారు. పోటు ప్రసాద్ మాట్లాడుతూ జీవిత కాలం విప్లవోద్యమ విజయం కోసం పనిచేసిన చంద్రశేఖర్ ప్రమాదానికి గురై ఆకస్మికంగా మరణించడం అత్యంత దురదృష్టకరమన్నారు. రాయల చంద్రశేఖర్ కుటుంబం విప్లవోద్యమానికి దన్నుగా నిలిచిందని అటువంటి కుటుంబం నుంచి వచ్చిన చంద్రశేఖర్ విద్యార్థి దశ నుంచే విప్లవోద్యమ కర్తవ్యాన్ని గుర్తించి పనిచేశారన్నారు. రైతాంగ సమస్యల పట్ల, పేదల సమస్యల పట్ల అవగాహన కలిగి వాటి పరిష్కారానికి కృషి చేసిన వారిలో చంద్రశేఖర్ ఒకరని ప్రసాద్ తెలిపారు. చంద్రశేఖర్ మృతి ఒక్క సిపిఐ(ఎంఎల్)మాస్ పార్టీకే లోటు కాదని యావన్మంది పేద ప్రజలకు లోటని ఆయన తెలిపారు. వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తున్నట్లు ప్రసాద్ తెలిపారు. సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, కొండపర్తి గోవిందరావు, కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, రావి శివరామకృష్ణ, మేకల శ్రీనివాసరావు, రైతు సంఘం నాయకులు అడపా రామకోటయ్య, రైతు సంఘంజిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ తదితరులు ఉన్నారు.

### పువ్వాడ సంతాపం

రైతు సంఘం రాష్ట్ర నాయకులు , సిపిఐ(ఎంఎల్)మాస్ లీడర్ రాయల చంద్రశేఖర్ మృతి పట్ల సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు తీవ్ర సంతాపాన్ని, వారి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. రాయల చంద్రశేఖర్ మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటన్నారు.

### అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు

సిపిఐ(ఎంఎల్)మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు రాయల చంద్రశేఖర్ అంత్యక్రియలు గురువారం ఆయన స్వగ్రామం తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలులో జరిగాయి. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ కేంద్ర నాయకులు కెజి రామచంద్రన్, కెచ్చలరంగయ్య,కె.రమ,జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ నాయకులు సాదినేని వెంకటేశ్వరరావు, పోటు సూర్యం, వేముల పల్లి వెంకట్రామయ్య, గోవర్ధన్, మధు, సంధ్య,ఝాన్సీ, తదితరులున్నారు.

# సమస్యలు పరిష్కరించాల్సింది పాలకులే

### ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు దర్మేంద్ర



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పాలకులదేనని, కాంగ్రెస్ ప్రభుత్వం సత్వరమే జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలీ ఉల్లా ఖాద్రీ, కల్లూరు దర్మేంద్రలు డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ కరీంనగర్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు పేరబోయిన మహేందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలీ ఉల్లా ఖాద్రీ, కె.దర్మేంద్రా మాట్లాడారు. నిరుద్యోగులకు ప్రభుత్వ రంగ సంస్థల ద్వారానే ఉపాధి అవకాశాలు కల్పించవచ్చన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు పెద్దపీట వేయాలనిడిమాండ్ చేశారు. నిరుద్యోగులను దృష్టిలో పెట్టుకుని పోటీ పరీక్షలు రాసే కొత్త అభ్యర్థులకు ధరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించాలని కోరారు. 2023 విద్యా సంవత్సరం పూర్తి చేసిన విధ్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల మంది ఉన్నారని, వాస్తవానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేసిందని, పోటీ పరీక్షల నిర్వహణలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా లక్షలాదిమంది యువత భవిష్యత్ అంధకారంలోకి నెట్టివేయబడిందనిన్నారు. యువత ఎదుర్కొంటున్న సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలన్నారు.ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను గుర్తించాలని, పరీక్షలు నిర్వహించాలని, ఫలితాలు విడుదల, నియామకాలు వం టివి పారదర్శకంగా చేపట్టాలని జరగాలంటే ఉద్యోగ కాలమానిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి, ఏఐవైఎఫ్ జిల్లా నిర్మాణ బాధ్యులు మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ సమాజ హితం కోసం నిస్వార్ధంగా పనిచేసేది యువతేనని, అందుకు కృషి చేయాలన్నారు. మాధక ద్రవ్యాలు, మద్య పానం పట్ల దూరంగా ఉండాలన్నారు. పాలకుల యువజన వ్యతిరేక విధానాలపూ ఏఐవైఎఫ్ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించాలని వారు పిలుపునిచ్చాచు. ఏఐవైఎఫ్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి యుగంధర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, ఏఐవైఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్ చంచుల మురళి, నాయకులు హేమంత్, కళ్యాన్, ప్రశాంత్, పవన్, వెంకటేష్, రాజు, శంకర్, సురేష్, సదాశివ, తదితరులున్నారు.

# సర్వత్రా రైతు రుణమాఫీ ప్రక్రియ షురూ



**ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్ః** రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రుణమాణీ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో రైతు రుణమాఫీ ప్రక్రియపై అవగాహణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ అధికారులు, బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాపగా 56,217 మంది రైతులకు రూ.282,98 కోట్లరైతురుణమాఫీ జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హత కలిగిన ప్రతి రైతు కుటుంబానికి రెండులక్షల రూపాయల రుణమాఫీ జరుగుతుందని ఆయన తెలిపారు. మొదటి విడత రుణమాఫీలో ఒక లక్షలోపు రూపాయలలోపు బకాయిలు ఉన్న రైతుల ఖాతాల్లో డబ్బు జమ అవుతుందని తెలిపారు. బ్యాంకర్లు రైతులను ఇబ్బందులకు గుర్చిచేయకుండా రుణమాఫీ ప్రక్రియకొనసాగించాలన్నారు.రైతు పట్టాదారు పాస్‌పుస్తకాలు, ఆధార్‌నంబర్, బ్యాంకు వివరాలు తెలుసుకోవాలని పేర్కొన్నారు. బ్యాంకులలో ప్రత్యేక సమయం, ప్రత్యేక కౌంటర్‌లను ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. రుణమాఫీకి దరఖాస్తు చేసేటప్పుడు తప్పకుండా పట్టాదారు పాస్ పుస్తకాలు,బ్యాంకు పాస్ పస్తకం జిరాక్స్ కాపీలను జతపర్చాలని ఆయన పేర్కొన్నారు.జిల్లా వ్యవసాయ అధికారి జి.శ్రీధర్‌రెడ్డి,లీడ్ బ్యాంక్ అధికారి బాపూజి,వ్యవసాయ అధికారులు, బ్యాంకు బ్రాంచి మేనేజర్లు పాల్గొన్నారు.



### ఖాతాలలో జమ చేయండి

**నల్లగొండ :** లక్ష రూపాయల లోపు పంట రుణాలు పొందిన రైతులందరి రుణమాఫీ మొత్తం వారి ఖాతాలలో జమ చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి బ్యాంకర్లను కోరారు. గురువారం ఆయన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతూ రుణమాఫీకి సంబంధించి ఈనెల 15న జీవో జారీ చేయడం జరిగిందని, 2 లక్షల రూపాయల వరకు పంట రుణాలు పొందిన రైతుల రుణాలు మాఫీ చేసేందుకు ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. లక్ష రూపాయల లోపు పంట రుణాలు పొందిన రైతులు జిల్లాలో 83,000 మంది ఉన్నారని, ఇందుకుగాను ప్రభుత్వం 453 కోట్ల రూపాయలు ఒకేసారి వారి ఖాతాలలో జమ చేయనున్నట్లు ఆయన తెలిపారు.ఇందులో భాగంగా ముందుగా గురు, శుక్రవారాలలో లక్ష రూపాయల వరకు రుణాలు ఉన్న రైతుల ఖాతాలలో పంట రుణమాఫీ మొత్తం జమ చేసేందుకు ప్రభుత్వం నిధులు విడుదల చేస్తున్నదని తెలిపారు. రుణమాఫీ పొందిన రైతులందరికీ తిరిగి బ్యాంకు రుణాలను రెన్యువల్ చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్,ఎల్డీఎం శ్రామిక్ మాట్లాడుతూ 2023/24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జిల్లాలో వ్యవసాయ, అనుబంధ రంగాలలో 6479 కోట్ల రూపాయల రుణాల లక్ష్యానికి గాను, 7417 కోట్ల రూపాయల రుణాలు ఇచ్చి 115 శాతాన్ని లక్ష్యాలను సాధించడం జరిగిందని, ప్రత్యేకించి పంట రుణాల కింద 95 రుణాల లక్ష్యాలను సాధించామని, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా ఎంటర్ప్రైజెస్ కింద 300 శాతం లక్ష్యాలుసాధించామని తెలిపారు. వ్యవసాయ శాఖ జిల్లా అధికారి శ్రవణ్ కుమార్ డిఆర్డిఓ నాగిరెడ్డి , ఎస్బిఐ రీజినల్ మేనేజర్ ఆలీముద్దీన్, నాబార్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ వినయ్‌కుమార్,ఆర్బిఐఏజీఎంసాయి తేజ రెడ్డి ఉన్నారు.



### రైతు ఆర్థికాభివృద్ధికి దోహదం

**యాదాద్రిః** రైతు ఆర్థికాభివృద్ధికి, వ్యవసాయ రంగం బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుణమాఫీ కార్యక్రమాన్ని బ్యాంకర్లు పకడ్బందీగా అమలు చేసి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే బ్యాంకర్ల ప్రతినిధులకు సూచించారు.గురువారం కలెక్టరేటు కాన్ఫరెన్స్‌హాలులో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయ రంగం బలోపేతానికి, రైతుల ఆర్థిక వికాసానికి వెన్నుదన్నుగా 2 లక్షల రూపాయల రుణమాఫీప్రకటించిందని,అందులో భాగంగా గురువారం సాయంత్రం 4.00 గంటలకు మొదటి విడుతగా ఒక లక్ష రూపాయాల వరకు నేరుగా రైతుల ఖాతాలలో జమ చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని తెలిపారు. రైతులకు ఎలాంటి అనుమానాలు ఉన్నా నివృత్తి చేయాలని, రుణమాఫీ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలుచేయాలని సూచించారు. రుణమాఫీ పథకంలో అర్హత కలిగిన ప్రతి రైతు లబ్ది పొందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులు రుణమాఫీకి సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా ఫోన్ చేయాలని కోరారు. జిల్లా వ్యవసాయ అధికారి కే.అనురాధ, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ శివరామకృష్ణ, జిల్లా కోఆపరేటివ్ అధికారి ప్రవీణ్, అధికారులు పాల్గొన్నారు.

### కుటుంబ గుర్తింపు కోసమే..

**కరీంనగర్ప్రతినిధిః** రైతు రుణమాఫీ అంశంలో బ్యాంకర్లు ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలని పమేలా సత్పతి ఆదేశించారు. గురువారం కరీంనగర్ కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో రైతు రుణమాఫీ అంశంపై బ్యాంకర్లతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రైతు రుణమాఫీ పథకాన్ని అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాలో 35,745 బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం 194.64 కోట్లు జమ చేయనుందని తెలిపారు. రేషన్ కార్డును కేవలం రైతు కుటుంబాల గుర్తింపు కోసమే ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు.ఆయా బ్యాంకుల్లో రైతుల అనుమానాలను నివృత్తి చేసేందుకు ఎంక్వయిరీ కౌంటర్లు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రైతులతో మర్యాదగా వ్యవహరించాలని, నిర్లక్ష్యంగా సిబ్బంది సమాధానాలు ఇవ్వవద్దని సూచించారు. కలెక్టరేట్‌లో జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రుణమాఫీపై రైతుల అనుమానాలను నివృత్తి చేసేందుకు సూచనలు, సలహాలు అందించేందుకు కంట్రోల్‌రూంపనిచేస్తుందన్నారు. ఆయా గ్రామాల్లో వ్యవసాయ అధికారులు సైతం రైతులకు అందుబాటులో ఉంటూ సూచనలు, సలహాలు అందించాలని చెప్పారు. రైతులకు అన్ని విధాలుగా పూర్తి స్థాయిలో సహకరించాలని సూచించారు.

## ప్రజాపాలన కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ మను చౌదరి



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాల ద్వారా ప్రజాసమస్యలను వివరించేందుకు , పరిష్కారానికి ప్రజాపాలన సేవా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ మనుచౌదరి తెలిపారు. గురువారం సమీకృత కలెక్టరేట్‌లో నేషన్ ఇన్ఫర్మేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్‌తో కలసి కలెక్టర్ ప్రారంభించారు. జిల్లాలో 23 మండలాల కేంద్రాల్లో ఐదు మున్సిపాల్టీలతో కలెక్టరేట్ ప్రజాపాలన కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎల్లప్పుడు కార్యా లయ సమయ వేళల్లో ప్రజలకు గ్యారంటిలపైన ఏలాంటి సమస్యలు ఎదురైన ఈ కేంద్రానికి వచ్చి పరిష్కరించుకోవాలని ప్రజలకు తెలిపారు. డిపిఓ దేవకి దేవి, ఈడిఎం ఆనంద్, కలెక్టరేట్ ఎఓ అబ్దుల్ రహేమాన్ తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు బ్లాకుల వేలాన్ని రద్దు చేయాలి

### అరెస్ట్ అయిన భూపాలపల్లి ఎఐటియుసి నాయకులు



**ప్రజాపక్షం / జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :**కేంద్రంలో బిజెపి ప్రభుత్వం బొగ్గు బ్లాకులను వేలం వేయడం వెంటనే విరమించుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి భూపాలపల్లి బ్రాంచి కార్యదర్శి మోటపలుకుల రమేష్ డిమాండ్ చేశారు.గురువారం సింగరేణి బొగ్గు బ్లాకుల వేలం వేయడాన్ని నిరసిస్తు సిపిఐ,ఏఐటియుసి ఆద్వర్యంలో సంయుక్త నిర్వహించిన రాజ్ భవన్ ముట్టడి కార్యక్రంలో భాగంగా ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శితో పాటు కార్మిక సంఘనాయకులను పోలీసులు అరెస్టు చేశారు.ఈ అరెస్టులో ఏఐటియుసి సహాయ కార్యదర్శి మహ్మద్ ఆసీఫ్ పాషా,మైనింగ్ స్టాప్ కార్యదర్శి టి రామ్‌చందర్,టెక్నికల్ స్టాప్ సబ్ కమిటీ ఇంచార్జ్ రవి కుమార్,బ్రాంచ్ నాయకులు తాళ్ల పోషం,తో పాటు ఏఐటియుసి అధ్యక్షులు సీతారామయ్యను కేంద్ర కమిటీ నాయకులు వెంకట్, సత్యనారాణల ను వందలాది మంది నాయకులను ముషీరాబాద్,చిక్కడపల్లి పోలీసు స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రజా స్వామ్యబద్దంగా నిరసన తెలుపుతున్న కార్మిక సంఘాల నాయకులను అరెస్టు చేయడం హేయమైన చర్య అని అన్నారు.ఇప్పటికైన కేంద్ర పభుత్వం మెండి వైఖరిని విడనాడి బొగ్గు బ్లాక్‌లను వేలాన్ని ఉపసంహరించుకోవాని కోరారు.

## కొమురవెల్లి ఆలయ ఎఇఒను సస్పెండ్ చేయాలి



**ప్రజాపక్షం/కొమురవెల్లి:** కొమురవెల్లి ఆలయ ఏఈవోను వెంటనే సస్పెండ్ చేయాలని విశ్వహిందూ పరిషత్ మెదక్ జిల్లా విభాగ సహాయ కార్యదర్శి గ్యాదరి రాజా రామ్ అన్నారు.గురువారం సిద్దిపేట జిల్లా కొమురవెల్లి ఆలయ అధికారులతో హుండీ లెక్కింపులో జరిగిన చోరీలపై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఏఈఓ గంగా శ్రీనివాస్ దొంగతనానికి ప్రయత్నించడం సిగ్గుచేటు అని, ఏఈఓను వెంటనే సస్పెండ్ చేసి ఇలాంటివి మళ్ళీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కార్యదర్శి బుస్స నరేష్, బజరంగ్దళ్ జిల్లా కన్వీనర్ ఎక్కలదేవి శ్రీనివాస్, చేర్యాల ప్రఖండ కన్వీనర్ రాజేందర్, కొమురవెల్లి బజరంగ్దళ్ మండల కన్వీనర్ భరత్, చంద్రారెడ్డి, సందీప్,పాల్గొన్నారు

## చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తున్న సిఐ

### పిఎసిఎస్ చైర్మన్ చిర్ర శ్రీనివాస్‌రెడ్డి



**ప్రజాపక్షం/ జనగామ ప్రతినిధి:** జనగామ సిఐ తిరుపతిరెడ్డి భూ వివాదాల్లో జోక్యం చేసుకుంటే చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని చిటకోడూరు పిఎసిఎస్ ఛైర్మన్ చిర్రి శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. జనగామ మండలంలోని ఎర్రగొల్లపహాడ్ గ్రామంతో గల తన భూమిని హన్మంతరెడ్డి అనే వ్యక్తి కబ్జా చేస్తుండగా ఆయనకే వంతపాడుతూ తనపై అక్రమ కేసులు బనాయించాడని ఆరోపించారు. గురువారం ఆయన భూ వివాద స్థలంలో విలేకర్లతో మాట్లాడుతూ హన్మంతరెడ్డి కంటే ముందే తాను ఆ భూమిని కొనుగోలు చేశానన్నారు. హన్మంతరెడ్డి కొందరికి డబ్బులు ఇచ్చి తన పేరు మీద చేసుకోవడంతో పాటు అక్రమంగా దున్నాడని, దానిని ఆపడానికి వెళ్లితే తమపైనే దాడి చేయడంతో పాటు పోలీసులకు తప్పుడు సమాచారం ఇచ్చి కేసు నమోదు చేయించాడన్నారు. న్యాయబద్ధంగా వ్యవహరించాల్సిన సిఐ హన్మంతరెడ్డికి సపోర్టు చేస్తున్నాడని, చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సిఐతో తనకు ప్రాణభయం ఉందని, ఈ విషయంలో ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాలన్నారు. ఈ విషయంలో తాను మంత్రులు, ముఖ్యమంత్రిని సైతం కలుస్తానన్నారు. కాగా ఈ విషయమై సిఐ తిరుపతిరెడ్డిని వివరణ కోరగా తాను వివరణ ఇచ్చేది ఏమీ లేదన్నారు. హన్మంతరెడ్డి భార్యపై దాడికి యత్నించినట్లు వీడియోలు, ఫో టోలు ఉన్న నేపథ్యంలో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. పై అధికారుల ఆదేశాల మేరకే ఈ కేసు నమోదు చేశామని ఇందుతో తన వ్యక్తిగత పాత్ర ఏమీ లేదన్నారు. ఇంతకు మించి తానేమి వివరణ ఇవ్వలేనని తెలిపారు.

## త్వరితగతిన ఊరు - మనబడి పనులు

**ప్రజాపక్షం/హనుమకొండ:** హనుమకొండ వడ్డెపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య గురువారం సందర్శించారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలోని తరగతి గదుల్లో చేపట్టిన విద్యుత్, టాయిలెట్స్ నిర్మాణ పనులను పరిశీలించి ఇంకా ఏవైనా పనులు ఉంటే వాటిని త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు అందరికీ అందాయా అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల అవరణలో ఉన్న మిడిదొడ్డి వాడ అంగన్వాడీ కేంద్రం పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. అంగన్వాడీలో సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. వన మహోత్సవంలో భాగంగా ఉన్నత పాఠశాల ఆవరణంలో జిల్లా కలెక్టర్ మొక్కలు నాటి నీళ్లు పోసారు. విద్యార్థులు మొక్కలను సంరక్షించాలని సూచించారు. కలెక్టర్ వెంట ఇంచార్జి డిఇఒ వాసంతి, జిల్లా సంక్షేమ అధికారి మధురిమ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అర్హులైన అందరికీ రుణమాఫీ



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** అర్హులైన అందరికి రుణమాఫీ వర్తింపజేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో వ్యవసాయ శాఖ, బ్యాంక్ అధికారులతో రుణమాఫీ పథకం అమలు తీరుపై అవగాహన కార్యక్రమం నిర్వయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడత 39వేల 635 మంది రైతులకు రుణమాఫీ వర్తింస్తుందని, మూడు నియోజకవర్గాలకు 233 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందన్నారు. ప్రభుత్వ నిబంధన మేరకు లక్ష రూపాయల వరకు మొదటి విడత, లక్షా 50వేల వరకు రెండో విడత, రెండు లక్షల వరకు మూడో విడతగా రుణమాఫీ జరగనుందన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈ మహాయజ్ఞాన్ని విజయవంతంగా నిర్వయించడంతో వ్యవసాయ శాఖ అధికారులు, బ్యాంక్ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఎటువంటి సమస్యలు లేకుండా సామరస్యంగా రైతులను అవగాహన కల్పించాలని, రేషన్ కార్డు లేని వారికి కూడా రైతు రుణమాఫీ వర్తింస్తుందనే విషయాన్ని చెప్పాలన్నారు. గతంలో రైతులు ఇతరత్రా పథకాలు పొందినా వాటికి సంబంధం లేకుండా వ్యవసాయ రుణాలు మాఫీ చేయడం జరుగుతుందన్నారు. రుణమాఫీపైన బ్యాంక్ అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించాలన్నారు. అనంతరం మహిళా శక్తి పథకానికి ప్రాధాన్యత ఇవ్వాలని, మత్స్య శాఖ ద్వారా సుమారు రెండు వేల మంది లబ్ధిదాలను గుర్తించడం జరిగిందన్నారు. వారికి డిఆర్‌డిఎ ఎపిఎంలతో కలిసి బ్యాంకర్స్ మండల స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేయాలని, పాడి, కోళ్ల పరిశ్రమ, ఆహార పదార్థాల ఉత్పత్తి, మండలానికి ఒక మీ సేవా కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీధర్, వ్యవసాయ శాఖ ఎడిఎ వినోద్‌కుమార్, ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి ఆర్ లత, సహకార శఖూఖ అధికారి రాజేందర్‌రెడ్డి, ఇతర బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

**మధ్యాహ్న భోజనం నాణ్యంగా అందించాలి**

ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో పిల్లలకు ఇచ్చే మధ్యాహ్న భోజనం నాణ్యతగా అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ ఆదేశించారు. గురువారం ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలని తహసీల్దార్, ఎంపిడిఓ, ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించగా వారంతంగా జిల్లాలోని పలు పలుపాఠశాలలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం వంటల చేయాలని, వంట గది శుభ్రంగా ఉంచుకోవాలని, వంట సరుకులు తనికీ చేయాలన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించేలా చూడాలని, వారితో కలిసి భోజనం చేయాలన్నారు. వివిధ మండలాల ఎంపిడిఓలు, తహశీల్దార్లు, గ్రామ పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## బదిలీలు నిలిపివేయాలని వినతి




**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ మహానగర పాలక సంస్థలో సఫాయి కార్మికులు, జవాన్లు, లైన్‌మెన్, చైన్ మెన్లు, అటెండర్లు, ఉద్యోగ కార్మికులను ప్రభుత్వం తలపెట్టిన ఇతర జిల్లాల బదిలీలను ఉపసంహరించుకోవాలని తెలంగాణ మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం, టిఎంఆర్ అనుబంధం, ఎటిటియుసి అనుబంధ తెలంగాణ మున్సిపాలిటీ ఉద్యోగ ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపాలిటీ ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బొట్ల భిక్షపతి మాదిగ, గౌరవ అధ్యక్షుడు వేల్పుల ధర్మరాజు, ఎఐటియుసి అధ్యక్షుడు వేల్పుల సారంగపాణి మాట్లాడుతూ.. తెలగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, కార్మికులను మరో జిల్లాకు బదిలీలు చేయాలని తీసుకున్న నిర్ణయం కార్మికులకు అనేక ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగ కార్మికుల సంఘం అధ్యక్షుడు మున్నంగి రఘు, బాబు, మద్దెల శ్రీనివసా, మూర్తిరాజు, మున్సిపాలిటీ ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఇవిఎం స్ట్రాంగ్ రూమ్‌ల పరిశీలన

### వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా

**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి :** ఏనుమాముల మార్కెట్ యార్డులో వరంగల్ జిల్లాకు సంబందించిన వర్ధన్నపేట, వరంగల్ తూర్పు, నర్సంపేట అసెంబ్లీ సెగ్మెంట్ల ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌లను, డిస్టిక్ వేర్ హౌజ్ ను, గోదాం నెంబర్ 11లోని రిపేర్లు అండ్ ట్రైనింగ్ ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్‌లను గురువారం జిల్లా కలెక్టర్ సత్యశారదా పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద లాగ్ బుక్, సిసి కెమెరా పర్యవేక్షణ, వాచ్ రూమ్‌లను తనిఖీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్షన్ పిటిషన్ పిరియడ్ పూర్తయ్యే వరకు భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, కాల వ్యవది పూర్తయిన తదుపరి జిల్లాలోని వర్ధన్నపేట, వరంగల్ తూర్పు, నర్సంపేట నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంలను వేర్‌హౌస్‌కు తరలించి భద్రతతో ఉంచడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రసాద్ రావు, తహసీల్దార్ ఇక్బాల్, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి :** దివ్యాంగులకు ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద దేవి అన్నారు. వరంగల్ ఏనుమాముల మార్కెట్ యార్డ్ ఆవరణలో జిల్లా సంక్షేమ శాఖ, అలిమ్కో సంయుక్త ఆధ్వర్యంలో గురువారం వరంగల్ జిల్లాలోని వరంగల్, వర్ధన్నపేట నియోజకవర్గాలకు చెందిన 102 మంది దివ్యాంగులకు రూ.42లక్షల విలువైన 102 బ్యాటరీ ట్రైసైకిళ్లు, రూ.2.70లక్షల విలువైన ల్యాప్‌టాప్, ఐఐఐటిలో సీటు సాధించిన దివ్యాంగురాలికి ఫుల్లీ ఆటోమెటెడ్ త్రిచక్ర వాహనాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో వర్ధన్నపేట శాసన సభ్యులు కేఆర్ నాగరాజు, స్థానిక కార్పోరేట్ తూర్పాటి సులోచన, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా సంక్షేమాధికారి హైమావతి, అలింకో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏనుమాముల మార్కెట్ పరిశీలన



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో వేరుశనగ క్రయ విక్రయాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం పరిశీలించారు. మార్కెట్ యార్డులో జరుగుతున్న వేరుశనగ లావాదేవీలు, క్రయ విక్రయాలను ప్రత్యేకంగా చూసిన అనంతరం మార్కెట్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో నేరుగా వేరుశనగ ధర, మార్కెట్‌లో కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగుకుండా చూడాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రసాద్ రావు, మార్కెట్ కార్యదర్శి నిర్మల, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి



**ప్రజాపక్షం/ఆత్మకూరు :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నదని ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. గురువారం ఆత్మకూరు మండలంలోని హౌజ్ బుజుర్గు గ్రామంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి రైతులతో కలిసి ఎడ్ల బండిపై ర్యాలీ నిర్వహించారు. అక్కడి నుంచి నీరుకుల్ల, కామారం, పెంచికలపేట, అక్కంపేట, పెద్దాపురం, లింగమడుగుపల్లి, నాగయ్య పల్లి, అగ్రంపహాడ్ మీదుగా ఆత్మకూరు వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆత్మకూరులో కొత్త బస్టాండ్‌లో టపాసులు కాల్చి అనంతరం ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే మహలక్ష్మి కింద మహిళలకు ఉచిత ఆర్టీసి ప్రయాణం,పది లక్షల వరకు ఆరోగ్య శ్రీ పెంపు, 200 యూనిట్ల వరకు కరెంటు ఫ్రీ, రూ.500లకే గ్యాస్ సిలిండర్, రూ. 5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల పథకాలను ప్రారంభించిందని అన్నారు. ప్రతి రైతును విముక్తి చేయాలని, కాంగ్రెస్ తన డిక్లరేషన్‌లో ప్రకటించిన విధంగా గురువారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా రూ.2 లక్షల రుణమాఫీని అమలు చేస్తున్నదని అన్నారు. ఇందుకోసం 7 వేల కోట్లను విడుదల చేసిందని, ఇచ్చిన మాట కంటే ముందుగానే రుణమాఫీని అమలు చేస్తున్నదని అన్నారు. కెటిఆర్, కెసిఆర్, హరీష్‌రావులు ఎన్ని జిమ్మిక్కులు చేసినా 25 ఏళ్ల పాటు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందన్నారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో అనేక సంక్షేమ పథకాలు అందించామని వాటిని గడపగడపకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకొని అప్పుల పాటు చేసిన కల్వకుంట్ల కుటుంబాన్ని తెలంగాణ ప్రజలు క్షమించరన్నారు. ఆగస్టు 15న హరీష్‌రావు పదవికి రాజీనామా చేసి తెలంగాణ ప్రజల ముందు ముక్కు నేలకు రాసి క్షమాపణలు చెప్పాలన్నారు. ఓర్వలేని బిఆర్ఎస్, బిజెపి నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వాటిని తిప్పికొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రతీ గ్రామంలో పాదయాత్రలు, బైక్ ర్యాలీ నిర్వహించి కాంగ్రెస్ అందిస్తున్న పథకాలను గడపగడపకు తిరిగి తెలియచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కమలాపురం రమేశ్, మాజీ ఎంపిపిలు బీరం సుధాకర్ రెడ్డి, మార్క సుమలత రజనీకర్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ కక్కెర్ల రాధిక రాజుగౌడ్,మాజీ వైస్ ఎంపిపి ముద్దం సాంబయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, పరకాల యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మాదాసి శ్రీధర్, మండల కిసాన్ రైతు అధ్యక్షుడు రేవూరి జైపాల్‌రెడ్డి, బరుపట్ల కిరీటి, కిసన్ సెల్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, అల్వాల రవి, ఎండి ఖాజా, ఎం.ఎ. గఫూర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల కష్టాలు తీర్చడమే కాంగ్రెస్ లక్ష్యం

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



**ప్రజాపక్షం/టేకుమట్ల :** రైతుల రుణమాఫీపై ఎన్నికల ముందు మాట ఇచ్చాము ఇప్పుడు ఆ మాటను నిలబెట్టుకుంటున్నామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు.మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో రుణమాఫీ సంబరాలలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ముఖ్య అతిథిగా హజరైయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయబోతున్న సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ పేదల కష్టలు తీర్చడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని పేదలకు ఇచ్చిన మాటా ప్రకారం ఏకకాలంలో రుణమాఫీ చేయబోతున్నామని తెలిపారు.యాదగిరి లక్ష్మీ నరసింహస్వామి సాక్షిగా ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని, ప్రకటించిన తేదీలోపే సంపూర్ణంగా రుణమాఫీ చేస్తున్నామని తెలిపారు. రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంమని అన్నారు.గత ప్రభుత్వం రైతులకు మాయమాటలు చెప్పి మోసం చేసిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ గౌడ్,మాజీ ,జెడ్పిటిసిలు పులి తిరుపతిరెడ్డి,ఒరం సమ్మయ్య,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్,కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణ రెడ్డి,వైనాల రవిందర్,కొయ్యల చిరంజీవి,శాస్త్రాల కిరణ్,తోట గట్టయ్య,వంగ నరేష్,సంగి రవి,,బొల్లపెల్లి శ్రీకాంత్ గౌడ్,నాంపెల్లి వీరేషం,బొల్లికొండ చిన్న రాజన్న,మాజీ సర్పంచ్‌లు,మాజీ ఎంపిటిసిలలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

### ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి




**ప్రజాపక్షం/గీసుకొండ:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని, పార్టీ గెలుపు కోసం శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశర్వర్‌రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం గ్రేటర్ వరంగల్ ధర్మారాంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశాన్ని ప్రారంభించారు. ప్రధానిగా మోడీ మూడోసారి ఎన్నికైన సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ అభినందన తీర్మాణాన్ని చేశారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలనే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తోందన్నారు. ఆచారణకు సాధ్యం కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పటికే వాటిని అమలుచేయలేక చేతులెత్తేసిందన్నారు. వరంగల్ జిల్లాలో శాంతి భద్రతలు, వైద్య, ఆరోగ్య సేవలు పూర్తిగా క్షీణించాయన్నారు. పోలీసు వ్యవస్థ, వైద్య శాఖ పూర్తిగా విఫలమైందన్నారు. ఆంక్షలు లేని రుణమాఫీ చేయాలన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, ధరణి ప్రక్షాలన వెంటనే చేపట్టాలన్నారు. గొర్రెల పంపణీ, చేపల పంపిణీలో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టాలన్నారు. గీసుకొండ, సంగెం మండలాల పరిధిలోని టెక్స్‌టైల్ పార్కులో భూమిని కోల్పోయిన రైతులకు ఇప్పటి వరకు నష్టపరిహారం అందించలేదని తక్షణమే వారికి నష్టపరిహారం అందించాలన్నారు. రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎడ్ల అశోక్‌రెడ్డి, డాక్టర్ విజయ్‌చందర్‌రెడ్డి, రత్నం సతీష్ షా, వన్నాల వెంకటరమణ, కంభంపాటి పుల్లారావు, జిల్లా పాదాధికారులు, కార్పోరేటర్లు జలగం అనిత, గందె కల్పన, కౌన్సిలర్లు శీలం రాంబాబు, జుర్రు రాజుయాదవ్, గట్టికొప్పుల రాంబాబు, అశ్వినీకుమార్, ప్రసాద్, జాన్ విక్రమ్, గోదాశి అశ్వినీకుమార్, శివకుమార్, కంది క్రాంతికుమార్, గటికె నాగరాజు పాల్గొన్నారు.

# ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడం కాంగ్రెస్ నైజం

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపి కావ్య



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలుచేయడం కాంగ్రెస్ పార్టీ నైజమని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్యలు అన్నారు. మండల కేంద్రంలో గురువారం రైతుమాఫీ సంబరాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కావ్య, స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సింగపురం ఇందిరలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మండల కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం సమీపంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన సీఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ప్రోగ్రాంలో అధికారులు, రైతులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం కడియం శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా రైతులకు ఆగష్టు 15లోపు రుణమాఫీ చేస్తానని ఇచ్చిన హామీని నేడు రాహుల్‌గాంధీ సారథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి నిజం చేశారన్నారు. రైతు రుణమాఫీలో భాగంగా మొదటి విడుతలో లక్ష రూపాయల లోపు రుణాన్ని మాఫీ చేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. రుణమాఫీ అమలుకావడంతో అన్ని గ్రామాలలో రైతులు జాతీయ కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు వారు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ అడిషనల్ కలెక్టర్ రోహిత్‌సింగ్, డీఏవో వినోద్, తహశిల్దార్ పురం యుగందర్, ఎంపీడీవో శ్రీనివాస్, మండల వ్యవసాయాధికారి కాకి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ మేకల వరలక్ష్మి, మాజీ జెడ్పీటీసీలు మారుజోడు రాంబాబు, బొల్లం అజయ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లింగాల జగదీష్ చందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు గంగిడి నర్సింహారెడ్డి, చీమలపాటి రవీందర్, నాయకులు గాదె రమేష్, కోళ్ల రవిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఖాతాల్లోకి రుణమాఫీ సొమ్ము

### భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** రైతుల ఖాతాల్లోకి రుణమాఫీ సొమ్ము చేరనుందని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరన్‌కుమార్‌రెడ్డి అన్నారు. రైతు బరోసా స్కీంను రాష్ట్ర కేంద్రం నుండి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. జనగామ జిల్లాలోని గానుగుపహాడ్ రైతు వేదిక నుండి జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్, ఎంపి చామల కిరన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంఎల్‌ఏ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి చామలకరన్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటు రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. గతంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వమే రుణమాఫీ చేయగా మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాతనే రుణమాఫీ జరుగుతుందన్నారు. రైతుల ఖాతాల్లో నేరుగా రుణమాఫీ డబ్బులు పడనున్నాయని, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి రైతుపక్షపాతిగా రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా రైతులు గుర్తించాలని, కాంగ్రెస్ మాటమీద ఉంటే ప్రభుత్వమన్నారు. అందుకే రైతులు, ప్రజలు కాంగ్రెస్‌కు అండగా ఉండాలన్నారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ జరుగుతుందన్నారు. బ్యాంకర్లకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా రుణమాఫీని గురువారం ప్రారంభించారన్నారు. తహశీల్దార్ వెంకన్న, మండల ప్రత్యేక అధికారి నరేందర్, కొండల్‌రెడ్డి, ఎసిసి పార్థసారథి,వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## సమష్టి నిర్ణయాలతో సంఘాన్ని బలోపేతం చేయాలి

చికెన్ షాప్స్ అసోసియేషన్ మహాసభలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా



**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి :** చిరు వ్యాపారులు చేసుకొని జీవనం సాగించే వారు సంఘటితంగా ఉంటేనే వారు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు , సిపిఐ జిల్లా కార్యదర్శి సేక్ సాబీర్‌పాషా అన్నారు. ఏఐటియుసి జిల్లా కార్యాలయం శేష గిరిభవన్‌లో గురువారం జరిగిన ఏఐటియుసి అనుబంధ చికెన్ షాప్స్ ఓనర్స్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ మహాసభకు ఆయన ముఖ్యఅ తిధిగా హాజరై ప్రసంగించారు. భవన నిర్మాణ రంగ సంక్షేమ చట్టం తరహాలో చిరు వ్యాపారుల కోసం సంక్షేమ చట్టం ఏర్పాటు చేయాలని ఏఐటియుసి అనాదిగా పోరాడుతుందని తెలిపారు. ఏఐటియుసి, సిపిఐ పోరాటాల ఫలితంగా కార్మిక వర్గానికి, ఉద్యోగులకు అనుభవిస్తున్న ప్రతి హక్కు సౌకర్యం వెనుక ఏఐటియుసి, సిపిఐ కృషి ఉందని తెలిపారు. చిరు వ్యాపారులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని, బ్యాంకుల ద్వారా వ్యాపారాభివృద్ధి రుణాలు అందజేయాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో చిరు వ్యాపరులకు కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఏఐటియుసి అనుబంధ సంఘాలు సమిష్టి నిర్ణయాలతో తమ సంఘాలను బలోపేతం చేయాలని, సంఘాల నాయకులు కార్మికులకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించాలని సూచించారు. అనంతరం అసోసియేషన్ నూతన కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, జిల్లా కార్యదర్శి గెద్దాడు నగేష్, కౌన్సిలర్ బోయిన విజయకుమార్, నాయకులు నేరెళ్ల రమేష్, పిడుగు శ్రీనివాస్, చిరు వ్యాపరులు, కార్మికులు షేక్ మహబూబ్, ఎండి హబీబ్, నాసర్, బోయపాటి శ్రీను, జగన్, కుమార్, సాదిక్, రాంబాబు, షేక్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు సరికాదు : ఎఐటియుసి



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** బొగ్గు గనుల వేలానికి వ్యతిరేకంగా సిపిఐ, ఎఐటియుసి రాష్ట్ర పిలుపు మేరకు రాజ్ భవన్ ముట్టడికి బయలుదేరిన ఎఐటియుసి శ్రేణులను పోలీసులు అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎఐటియుసి కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, ఆర్‌జి వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్‌లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి గనుల వేలంకు వ్యతిరేకంగా రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్న నాయకులను అరెస్ట్ చేయడం సరికాదన్నారు. అరెస్ట్ అయిన వారిలో నాయకులు మిట్ట శంకర్, ఎంఎ గౌస్, బలుసు రవి, దొంత సాయన్న, ఎవిఎస్ ప్రకాశ్, ఆఫీసు డ్రైవర్ పుల్లూరి రాంచందర్ తో పాటు తదితరులు ఉన్నారని, అరెస్టు అయిన నాయకులను పోలీసులు కొంతమందిని ఖైరతాబాద్ పోలీసు స్టేషన్‌లో మరికొంత మంది నాయకులను ముషీరాబాద్ పోలీసు స్టేషన్ కు తరలించారని తెలిపారు.

## బహిరంగంగా మద్యం సేవిస్తే చర్యలు

'పొద్దుగాలనే షురూ' అనే శీర్షికన ప్రచురితమైన వార్తకు స్పందించి పోలీసులు

**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** ప్రజాపక్షం జాతీయ దినపత్రికలో ప్రచురితమైన వార్త కథనానికి స్పందన లభించింది. పత్రికలో గురువారం రోజున ప్రచురితమైన పొద్దుగాలనే షురూ అనే శీర్షికన ప్రచురితమైన వార్తా కథనానికి జగిత్యాల పోలీస్ ఉన్నతాధికారులు స్పందించి అన్ని పోలీస్‌స్టేషన్లకు పెట్రోలింగ్ టీమ్స్ పెంచాలని ఆదేశాలు జారీ చేశారు. బహిరంగంగా మద్యం సేవించినా వారిపై, మద్యం తాగి వాహనాలు నడిపి పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జగిత్యాల రూరల్, అర్బన్ మండలంలో రెండు బ్లూకోట్స్ టీం, ఒక పెట్రోలింగ్ టీమ్‌తో జల్లెడ పడుతున్నట్లు సమాచారం.

ప్రజాపక్షం ఎఫెక్ట్

## రుణమాఫీ అందేలా పకడ్బందీ చర్యలు

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుణమాఫీ పథకం మన జిల్లాలో అర్హులైన ప్రతి రైతుకు వర్తించేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో రైతు రుణ మాఫీపై బ్యాంకర్లుతో సమీక్ష నిర్వహించి జిల్లాలో ఉన్న రైతు రుణాల వివరాలు బ్యాంకుల వారీగా, వ్యవసాయ సహకార సంఘాల వారీగా కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మొదటి విడత కింద మన జిల్లాలో లక్ష రూపాయల లోపు రుణం తీసుకున్న 23 వేల 986 మంది రైతుల రుణాల సోమ్మును ప్రభుత్వం ఈ రోజు జమ చేస్తుందని, సంబంధిత రైతులకు రైతు రుణమాఫీ సొమ్ము చేరేలా బ్యాంకులు వ్యవసాయ అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఎల్‌డిఎం మల్లికార్జున్, డిఏఓ భాస్కర్, యుబిఐ ఏజిఎం సురేష్, ఎస్‌బిఐ, చీఫ్ మేనేజర్ రామచంద్రుడు, కేడిసిసి డిజిఎం రోహిణి, టీజిఎంఅర్‌ఓ, రవి, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** జుక్కల్ నియోజకవర్గంలోని మహ్మద్‌నగర్, నిజాంసాగర్ మండలకేంద్రాల్లోని రైతు వేదిక భవనాల్లో నిర్వహించిన రుణ మాఫీ సంబరాల్లో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులను రుణవిముక్తులను చేస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపతానికి ఎమ్మెల్యే పాలాభిషేకం నిర్వహించారు. ఆయన జుక్కల్ నియోజకవర్గ రైతుల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావ్‌లకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసిన పార్టీగా చరిత్రలో నిలుస్తుందని సంతోషం వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 లోగా రుణమాఫీ చేసి రైతులకు భరోసా కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

# పథకాల అమలులో అధికారుల పాత్ర కీలకం

జాతీయ ఎస్‌టి కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** సంక్షేమ పథకాల అమలులో అధికారుల పాత్ర కీలకం అని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హూస్సెన్ అన్నారు. గురువారం జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హూస్సెన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ఎస్ పి.అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్షించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటించిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు ముందుగా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ కార్యక్రమాల వివరాలను, విద్య, వైద్యం సంక్షేమ రంగంలో ఎస్టీ వర్గాల ప్రజలకు అందిస్తున్న సదుపాయాలను జిల్లా కలెక్టర్ వివరించారు. జిల్లాలోని ఎస్టి ప్రజలకు తమ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల వివరాలను ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా సంక్షేమ అధికారి, విద్యా శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్,ఎక్సైజ్, డి.అర్.డి. ఓ .పంచాయతీ , శాఖల అధికారులు ,రుణాల పై లీడ్ బ్యాంకు మేనేజర్ వివరించారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హూస్సెన్ మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా కృషి చేసేందుకు ఎస్టి కమిషన్ పనిచేస్తుందని , గిరిజనులకు ఇబ్బందులు కలిగితే ఎంత వారినైనా శిక్షించే అధికారం కమిషన్ కు ఉందని అన్నారు. ప్రజా సమస్యలను సంబంధిత అధికారులు గ్రామ స్థాయిలో మండల స్థాయిలో పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. ఇక నుంచి కమిషన్ ప్రతి మూడు నెలలకు ఒకసారి క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తుందని, దేశవ్యాప్తంగా వ్యక్తిగతంగా పర్యటిస్తూ గిరిజనుల జీవితాలు పురోగతి కలిగించేందుకు కృషి చేస్తామని అన్నారు. గిరిజనులకు హక్కుగా రావాల్సిన పోడు పట్టా భూములు అర్హత మేరకు పకడ్బందీగా సర్వే నిర్వహించి పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు.అనంతరం జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుల జిల్లా అధికారులు, ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి జనార్ధన్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రమేష్, రాజేశ్వర్ ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**ప్రజాపక్షం/బైంసా :** ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సిఎం రేవంత్ రెడ్డి, ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో వారి తరుపున పోరాటం చేస్తామని ఎమ్మెల్యే అన్నారు. గురువారం ఆశా వర్కర్లు సిఐటియు ఆధ్వర్యంలో తమ నిరసనల్లో భాగంగా ఎమ్మెల్యే ఇంటికి చేరుకొని వినతి పత్రాన్ని అందించిన సందర్భంగా మాట్లాడారు. కరోనాకాలంలో ఆశ వర్కర్లు ఎంతో కష్టపడ్డారని వారి సేవలను గుర్తించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. ఆశా వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామన్నారు. ఏడు నెలలైనా కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందన్నారు. హామీలు విస్మరించి సిఎం రేవంత్‌రెడ్డికి కాంగ్రెస్ సర్కార్‌కు రానున్న రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్తారన్నారు.

## అర్హులైనా వారికీ రుణమాఫీ అందాలి

కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ ప్రతినిధి :** రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న రైతు రుణమాఫీ పథకం ఫలాలు జిల్లాలో అర్హత గల ప్రతి రైతుకు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాస్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజేశ్వర్ జోషి తో కలిసి బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ పథకాన్ని జిల్లాలోని అర్హత గల ప్రతి రైతుకు అందేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో 1 లక్ష 35 వేల మంది రైతులు రుణమాఫీ పొందడానికి అర్హత కలిగి ఉన్నారని, మొదటి విడతలో లక్ష రూపాయల లోపు రుణమాఫీ పొందే రైతులు 22 వేల మంది ఉన్నారని, వీరికి గురువారం సాయంత్రం 4 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్ విధానం ద్వారా రైతు రుణమాఫీ పథకాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. బ్యాంకు అధికారులు రైతు ఖాతాలలో జమ అయిన మొత్తాన్ని ఎలాంటి షరతులు లేకుండా రైతులకు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు న్యాయం చేస్తామనే భరోసా కలిగించాలి

పోలీస్ కమీషనర్ శ్రీనివాస్



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** బాధితులకు అండగా ఉంటూ వారికి సత్వర న్యాయం చేస్తామనే నమ్మకం కలిగించాలని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. గురువారం పెద్దపల్లి జిల్లాలోని కాల్వ శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించి పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ సెంటర్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, నిర్వహిస్తున్న పని తీరు తెలుసుకున్నారు. స్టేషన్ పరిధి భౌగోళిక పరిస్థితులు, ముఖ్యమైన ప్రదేశాలు, ఈ ప్రాంతం లోని మావోయిస్టుల, వారి కుటుంబ వివరాలు, వాటిని ఏవిధంగా నియంత్రిస్తున్నారనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవరిస్తూ కేసుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని జాప్యం చేయకుండా పరిష్కరించాలన్నారు. పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ తమ తమ విధులు క్రమశిక్షణతో నిర్వహించాలని తెలిపారు. లా అండ్ ఆర్డర్ సమస్యల పై, పెండింగ్ లో ఉన్న కేసుల వివరాలు తెలుసుకొని వాటి పరిష్కారానికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో పెద్దపల్లి డిసిపి చేతన, పెద్దపల్లి ఎసిపి జి. కృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి, కాల్వ శ్రీరాంపూర్ ఎస్ఐ ఓంకార్ యాదవ్ లు ఉన్నారు.

## నిజామాబాద్‌లో 44,469 మందికి లబ్ధి



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** రైతులకు లబ్ధి చేకూర్చాలనే సంకల్పంతో అమలు చేస్తున్న రుణమాఫీ పథకం డబ్బులు సంబంధిత రైలు చేతికి అందాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు స్పష్టం చేశారు. ఈ మేరకు బ్యాంకర్లు చొరవ చూపుతూ ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా తోడ్పాటునందించాలని సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో గురువారం రుణమాఫీ అంశంపై బ్యాంకర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రుణమాఫీ పథకం కింద మొదటగా లక్ష రూపాయలలోపు పంట రుణాలు కలిగి ఉన్న రైతుల ఖాతాలలోకి ప్రభుత్వం నిధులను జమ చేయనుందని, దీంతో జిల్లాలో రైతుల ఖాతాలలోకి ప్రభుత్వం నిధులను జమ చేయనుందని దీంతో జిల్లాలో 44,469 మంది రైతులకు ప్రయోజనం చేకూరనుందని కలెక్టర్ తెలిపారు. మరో పక్షం రోజులలో లక్షన్నర, రెండు లక్షక్షల రూపాయల రుణాలు కలిగిన రైతులకు కూడా రుణమాఫీ నిధులను అందజేయనుందన్నారు. రుణమాఫీ విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉత్పన్నం కాకుండా సంబంధిత శాఖల అధికారులతో సమన్వయాన్ని పెంపొందించుకుని ఈ ప్రక్రియను సాఫీగా నిర్వహించాలని కలెక్టర్ తెపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి వాజిద్ హుస్సేన్, లీడ్ బ్యాంకు మేనేజర్ అశోక్ చవాన్, వివిధ బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులకు ఖండన

ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు ఎండి యూసుఫ్



**ప్రజాపక్షం/కాసిపేట :** తెలంగాణలోని సింగరేణి బొగ్గు గనులను కేంద్ర ప్రభుత్వం ప్రైవేటు వారికి అప్పగించడాన్ని వ్యతిరేకంగా గనులపై నల్ల బ్యాడ్జీలు పెట్టి నిరసనలు, అన్ని జిఎం ఆఫీసుల ముట్టడి, అన్ని జిల్లా కలెక్టర్లకు వినతిపత్రం అందజేసిన, ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో చలో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా రాజ్ భవన్ ముట్టడికి వెళ్లిన ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు ఎండి యూసుఫ్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ మిట్టపల్లి వెంకటస్వామి, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, వైస్ ప్రెసిడెంట్ బియ్యాల వెంకటస్వామి, కాజీపేట గని ఫిట్ సెక్రటరీ మినుగు లక్ష్మీ నారాయణ లను హైదరాబాదులో అరెస్టు చేసి చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బొగ్గు గనుల వేలంపై రాష్ట్ర గవర్నర్‌కు వినతిపత్రం అందజేయడానికి వెళితే అక్రమంగా అరెస్టు చేశారని, ఈ అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర అధ్యక్షుడు ఎండి యూసుఫ్ పేర్కొన్నారు.

## అట్టహాసంగా రైతు రుణమాఫీ

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ముచ్చటించిన సిఎం



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన రైతు రుణ మాఫీ కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభమైంది. రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమం సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లోని సచివాలయం నుండి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, శాసనసభ స్పీకర్ ప్రసాద్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఇతర మంత్రులు, ఉన్నతాధికారులతో కలిసి కాన్ఫరెన్స్ ద్వారా గురువారం రైతులతో భేటీ అయ్యారు. కార్యక్రమంలో బోధన్ పట్టణంలోని మార్కెట్ కమిటీలోని రైతువేదిక నుండి స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, బోధన్ మున్సిపల్ చైర్‌పర్సన్ పద్మా శరత్‌రెడ్డి, ట్రేనీ కలెక్టర్ సంకేత్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, సహకార సంఘాల చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్, బోధన్ ఆర్డీఓ అంబదాస్ రాజేశ్వర్, జిల్లా వ్యవసాయాధికారి వాజిద్ హుస్సేన్ పాల్గొన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఏకకాలంలో 2 లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేయడంతో రైతులు హర్షాతిరేఖాలు వెలిబుచ్చారు. అన్నదాతకు మేలు చేకూర్చే అవకాశం లభించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నాని, 16 సంవత్సరాల తన రాజకీయ ప్రస్థానంలో ఇదెంతో సుదినమని సిఎం రేవంత్‌రెడ్డి ఒకింత భావోద్వేగానికి లోనయ్యారు. ఏకకాలంలో రుణమాఫీ అమలు చేయటంతో రాష్ట్రం యావత్తు దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. రైతును రాజు చేయడమే తమ ప్రభుత్వ సంకల్పమని సిఎం స్పష్టం చేశారు. కార్యక్రమంలో రైతులు, సంబంధిత శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్

పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** రైతుల గురించి ఆలోచించేది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వమేనని రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. రాష్ట్ర రైతాంగానికి 1 లక్ష రూపాయాల రుణాలను కాంగ్రెస్ ప్రభుత్వం మాఫీ చేస్తున్న సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో ని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసం నుండి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున ర్యాలీగా వెళ్లి స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, ఎంపీ రాహుల్ గాంధీ , సిఎం రేవంత్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ , మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తాటిపర్తి శోభారాణి లు చిత్ర పటాల కు కార్యకర్తలతో కలిసి పాలాభిషేకం. చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్, జీవన్ రెడ్డిలు మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం నెల ముందుగానే రైతులకు రుణమాఫీ అమలు చేస్తూ రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్దిని నిరూపించుకుందన్నారు. ఈ పథకం ఫస్ట్ ఫేసులో లక్ష రూపాయల రుణాలను మాఫీ చేశారన్నారు. అన్నం పెట్టే రైతులను అప్పుల ఊబి నుండి ఆశల సాగు వైపు నడిపించేందుకే ఈ రైతు రుణమాఫీ పథకం అమలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు గిరి నాగభూషణం, ముస్కు ఎల్లారెడ్డి, కళ్లెపెల్లి దుర్గయ్య, కొత్త మోహన్, బండ శంకర్, గాజుల రాజేందర్, రమేష్ బాబు, రాధకిషన్, అంకతి గంగాధర్, జున్ను రాజేందర్, అల్లాల రమేష్ రావు, నేహాల్, గుండా మధు, పరిక్షిత్ రెడ్డి, కౌన్సిలర్ నక్క జీవన్, హనుమండ్ల జయశ్రీ రఘు, ముంజల రఘువీర్ గౌడ్, ఎన్నం మదూకర్ రెడ్డి, రాజేష్, బొల్లి శేఖర్, పిప్పరి అనిత, గంగం రెడ్డి, కొప్పెర వెంకట్ రెడ్డి, నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

# వామ్మో వానరాలు.. కుక్కకాటు కంటే డేంజర్!

గుంపులుగా దాడులు చేస్తున్న వైనం

రోజురోజుకు పెరుగుతున్న బాధితులు



**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి :** అడవులను వదిలి గ్రామాల్లోకి చేరిన వానరాల బెడద రోజురోజుకు తీవ్రమవుతుంది. నిర్మల్ జిల్లా కేంద్రానికి అతి దగ్గరలో ఉన్న దిలావర్పూర్, సారంగాపూర్ మండలాలలోని ప్రజల వానరాలను చూస్తే జంకుతున్నారు. మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాలలో వానరాలు చేస్తున్న దాడులు నష్టాలు రోజురోజుకు తీవ్రమతున్నాయి. ఇండ్లలోకి చొరబడి వంట సామాగ్రి, సంచులలో దాచిన వస్తువులను ఎత్తుకెళ్లడంతో పాటుగా టీవీ ఫోన్ కేబుల్లను, ఇంటిపై కప్పిన తార్పటిన్లను చించివేస్తున్నాయి. కిరాణా దుకాణాల్లో, హోటల్లో అయితే తినుబండారాలను ఇతర సామాగ్రిని ఎత్తుకెళ్లి దుకాణాల యజమానులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఏ వైపు నుంచి వచ్చి వానరాలు దాడి చేస్తాయో తెలియక ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు. వాటిని బెదిరించడానికి ఎవరైనా ప్రయత్నిస్తే గుంపులు గుంపులుగా వచ్చి దాడి చేసి తీవ్రంగా గాయపరుస్తున్నాయి. వానరాల బారి నుండి రక్షించుకోవడానికి ప్రజలు తమ ఇండ్లకు జాలి తలుపులు, కిరాణా దుకాణాలకు ఇనుప జాలి ఫెన్సింగ్ అమర్చుకుంటున్నారు.అయినప్పటికీ వానరాల బెడద తగ్గడం లేదు.

**వారంలో 30 మందికి పైగా గాయాలు**

వానరాల దాడిలో గత వారంలో 30 మందికి పైగా కోతుల బారినపడి గాయాల పాలయ్యారు. దీంతో ప్రజలు వానరాలను చూసి భయపడుతున్నారు. కుక్క కాటుకంటే వానరాలను చూసి భయపడుతున్నారు. కుక్క కాటు కంటే వానరాల బెడద ఎక్కువగా ఉందని, ఎక్కువ డేంజర్ అంటూ ప్రజలు వాపోతున్నారు. ఏ వైపు నుండి వచ్చి ఎలా దాడి చేస్తాయో తెలియక అనుక్షణం భయపడుతూ బతుకుతున్నారు.

**గుంపులుగా వసాయి దాడులు చేస్తాయి..**

వానరాలు ఒక్కొక్కటిగా కాకుండా గుంపులుగా వచ్చి ప్రజలపై దాడులు చస్తున్నాయి. సారంగాపూర్ మండలంలోని చించోలి(బి) గ్రామానికి చెందిన ఓ మహిళపై దాడి చేయడంతో ఆ మహిళ కోమాలోకి వెళ్ళింది. ఉదయం తన ఇంటి ముందు వాకిలి శుభ్రం చేస్తుండగా వానరు గుంపు ఒక్కసారిగా ఆమెపై దాడి చేశాయి. దీంతో ఆమె చేతికి తీవ్ర గాయం అయింది. అదే గ్రామానికి చెందిన వృద్ధుడు ఇంటి పక్కనే ఉన్న ఆలయానికి వెళుతుండగా గుంపులుగా వచ్చిన వానరాలు దాడి చేసి గాయపరిచాయి. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు, ప్రభుత్వ కార్యాలయాల వైపు నడుచుకుంటూ వెళ్లే వారితో పాటుగా వాహనాలపై వెళ్లే వారిపై దాడులు చేస్తున్నాయి.ఆయా మండలాలలోని అన్ని గ్రామాలలో వానరాలు గుంపులు గుంపులుగా వచ్చి దాడులు చేస్తూ ప్రజలను గాయపరుస్తున్నాయి. చేతిలో కర్రను చూస్తే చాలు వానరం మీదకు వస్తున్న పరిస్థితి.

**ఆలయాలకు వెళ్తే అంతే సంగతులు**

భక్తులు ఉదయాన్నే ఆలయానికి వెళ్తే వారి పరిస్థితి వర్ణనాతీతం. ఆలయానికి వెళ్ళనీయకుండా వానరాలు దాడులు చేస్తున్నాయి. చేతిలో ఉన్న కొబ్బరి చిప్పలను ప్రసాదాలను మీద పడి దాడులు చేసి ఎత్తుకెళ్తున్నాయి. గతంలో కోతుల దాడి నుండి రక్షించుకోవడానికి ఆయా మండలాలలో రెండు కొండింగలను తీసుకురాగా కాస్త ఉపశమనం లభించింది. మళ్లీ ఇప్పుడు అదే పరిస్థితి.. నెల రోజులలో 11 మందికి వానరాలు దాడి చేయగా జిల్లా కేంద్రంలోని వేరువేరు ఆసుపత్రులలో చికిత్స పోందారు.

**అంతా వానర సంరక్షణ కేంద్రం వల్లే..**

నిర్మల్ జిల్లాలో వానరాల బెడద పెరిగిపోవడానికి, వానరాల బారిన పడటానికి కారణం అంత వానర సంరక్షణ కేంద్రం వల్లే అని ప్రజలు వాపోతున్నారు. గత ప్రభుత్వం నిర్మల్ జిల్లాలో వానర సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. సరైన నిర్వహణ లేకపోవడంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి తీసుకువచ్చిన వానరాలను ఇక్కడ వదిలిపెట్టి వెళ్ళిపోగా అక్కడ సరైన నిర్వహణ లేకపోవడంతో వానరాలన్నీ గ్రామాల మీద పడుతున్నాయని ప్రజలు అసహనం వ్యక్త పరుస్తున్నారు. వానరాలను అడవిలో వదిలి పెడితే అవి గ్రామాల్లోకి వస్తున్నాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు,నాయకులు స్పందించి గ్రామాలలో వానరాల బెడదను తగ్గించాలని కోరుతున్నారు. లేకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## జిల్లాలో రైతులకు రూ. 235.61 కోట్లు మాఫీ

కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**ప్రజాపక్షం/కామారెడ్డి ప్రతినిధి:** అర్హులందరికి పకడ్బందీగా రుణమాఫీ చేయాలని కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణ మాఫీ షెడ్యుల్‌ను ప్రకటించిన సందర్భంగా గురువారం కలెక్టర్ కార్యాలయంలో బ్యాంకర్లు, వ్యవసాయ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి రైతు రుణమాఫీపై తగు ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేయడంలో భాగంగా ప్రభుత్వ కుటుంబం యూనిట్‌గా తీసుకుని 12 డిసెంబర్ 2018 నుండి 9 డిసెంబర్ 2023 వరకు పంట రుణాలు తీసుకున్న రైతులకు 3 విడుతల్లో గరిష్ఠంగా 2 లక్షల రూపాయల వరకు పంట రుణమాఫీ చేయడానికి చర్యలు చేపట్టిందన్నారు. మొదటి విడుతలో ఈరోజు లక్ష ఆలోపు పంట రుణాలు మాఫీ చేసేందుకు బ్యాంకర్లకు, వ్యవసాయశాఖ అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని, మొదటి విడుతగా జిల్లాలో 49541 మంది రైతులకు 235.61 కోట్ల రూపాయలు మాఫీ వర్తిస్తుందన్నారు. ఎవరికైనా పంట రుణాలు మాఫీ జరగకుంటే జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ నెంబర్ 9966649838 నెంబర్‌ను సంప్రదించాలని కలెక్టర్ రైతులకు సూచించారు.

## రుణమాఫీపై కొర్రీలు తగదు

సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి




ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఒకే దఫా రుణమాఫీ అని చెప్పి మాట తప్పిందని సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి ఆరోపించారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామంలో గురువారం జరిగిన సిపిఐ మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2 లక్షల రుణమాఫీపై కొర్రీలు సరికాదన్నారు. ఎలాంటి షరతులు లేకుండా ప్రతిరైతుకు ఒకే దఫా రెండు లక్షల రుణమాఫీ చేయాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడు నెలలు కావస్తున్నా ఆరు గ్యారెంటుల్లో అన్నింటిని అమలు చేయలేదన్నారు. నిరుద్యోగ భృతి, పెన్షన్, పేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసేంతవరకు నిరంతర పోరాటాలు చేస్తామన్నారు. పర్లపల్లి గ్రామంలోని హరిత బయో ప్రొడక్ట్ ఫ్యాక్టరీ నుంచి వస్తున్న దుర్గంధం, వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఫ్యాక్టరీని మూయించేంతవరకు ప్రజల పక్షాన సిపిఐ పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, మండల కార్యదర్శి బోయిని తిరుపతి, మండల సహాయకార్యదర్శి పిట్టల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి సూరం మల్లేశం, జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్, కెటి రెడ్డి, గంగిపల్లి శంకర్, రాజ్‌కుమార్, రమేష్ పాల్గొన్నారు.

## రుణమాఫీలో కటాఫ్ తేదీ సరికాదు

సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు




ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి : రుణమాఫీ విషయంలో కటాఫ్ తేదీ సరికాదని, గత ప్రభుత్వంలో మిగిలిన రుణాలను మాఫీ చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు డిమాండ్ చేశారు. గురువారం ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మిగిలిన రుణాలను మాఫీ చేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ చెప్పిందని, రీ షెడ్యూల్ రుణాలకు మాఫీ వర్తింపజేయమని, 2024 డిసెంబర్‌ను కటాఫ్‌గా ప్రకటించాలని, రుణమాఫీ రైతులను తగ్గించాలని చూడకూడదన్నారు. పహానీ నకల్ ద్వారా పొందిన రుణాలను మాఫీ చేయాలని, భూ సమస్యలు పరిష్కరించాలని, ములుగు మండలంలోని బొగ్గులవాగుపైన డ్యామ్ నిర్మించాలని, వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు, పెంచిన ఫించన్లను, కొత్త ఫించన్లను అందించాలని, సొంత స్థలాలు ఉన్నవారికి రూ.5 లక్షలుఅందించాలని, నిరుద్యోగ సమస్యలు పరిష్కారం చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి జంపాల రవీందర్, జిల్లా సమితి సభ్యులు జక్కుల అయిలయ్య, ఇంజం కొమురయ్య, అప్జద్‌పాష, బండి నర్సయ్య, గుంజె శ్రీనివాస్, గణేష్, మాతంగి శ్యాంసుందర్, బోడ రమేష్, మామిడి నటరాజ్, కొయ్యడ లక్ష్మి , సదయ్య, పరంసింగ్, రాజన్న, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోడుభూములు సేద్యం చేస్తున్న రైతులందరికీ పట్టాలివ్వాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు




ప్రజాపక్షం/చింతలపాలెం : చింతలపాలెం, మేళ్లచెర్వు మండలాలల్లో పోడు భూములను సేద్యం చేసుకుంటున్న రైతులందరికి పట్టాలివ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన చింతలపాలెం, మేళ్లచెర్వు మండలాల సిపిఐ కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పంట రుణమాఫీ రేషన్‌కార్డు ఉన్న వారికి కాకుండా ప్రతిఒక్క రైతుకు అందించాలని కోరారు. మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన మాట్లాడుతూ గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో తెల్ల రేషన్ కార్డులు, ఫించన్లు అందించలేదని దాని ఫలితంగా నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు అనేకమంది లబ్ధిదారులకు అందక నిరాశకు గురవుతున్నారన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించే బాధ్యత ప్రభుత్వానిదన్నారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు ఉస్తేల నారాయణరెడ్డి, చింతలపాలెం, మేళ్లచెర్వు మండలాల నాయకులు చింతిరాల రవి,పాపిరెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు కోటమ్మ, భీమిశెట్టిపద్మ, దొంగల అంకరాజు, యలమంద, చిత్తలూరు వీరబాబు, అబ్దుల్‌భాష, గోనె అంకయ్య, గంగారెడ్డి, భద్రారెడ్డి, జియాలుద్దీన్, సత్యం, రామారావు, తాళ్లూరి శ్రీను, రామారావు, మంగయ్య, సైదులు, వెంకటరెడ్డి, లింగారెడ్డి, హైమావతి, సాయి, దుర్గారావు, కృష్ణ, రామాంజిరెడ్డి పాల్గొన్నారు.

### రూ.2 లక్షల రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించిన

# కాంగ్రెస్ ప్రభుత్వం

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి : ఒకేసారి 31 వేల కోట్ల రూపాయలు రెండు లక్షల లోపు రైతు రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించిన రాష్ట్రం దేశంలో ఏదీ లేదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయల లోపు బ్యాంకు రుణాలు ఉన్న రైతుల రుణాలను మాఫీ చేస్తూ ఉత్తర్వులు జారీచేసిన నేపథ్యంలో మొదటి విడత లక్ష రూపాయల లోపు రుణాల నిధుల విడుదల సందర్భంగా గురువారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని రైతు వేదికలలో నిధుల విడుదల కార్యక్రమాలు జరిగాయి. జిల్లా కేంద్రంలో ఎంఎన్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమానికి మంత్రి కోమటిరెడ్డివెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా సిఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్ నుండి జిల్లాలలోని రైతులతో రుణమాఫీపై ముఖాముఖి మాట్లాడారు. నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలానికి చెందిన రాజు అనే రైతుతో సిఎం రుణమాఫీపై మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రైతు రుణమాఫీ ద్వారా జిల్లాలో 83121 మంది రైతుల బ్యాంకు ఖాతాలలో 78,757 కుటుంబాలకు రుణమాఫీ జరిగిందని, 481.63 కోట్ల రూపాయలు ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు కేటాయించిందని మంత్రి వెల్లడించారు. రైతులు అప్పులపాలు కాకూడదన్న ఉద్దేశంతోనే రుణమాఫీ కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. రుణమాఫీ కింద అత్యధికంగా ఎక్కువ మొత్తం లో నిధులు వచ్చింది జిల్లాకేనన్నారు. రుణమాఫీకి సం బంధించి రైతుల ఖాతాలలో నిధులు జమకాకపోయినా, ఎవరైనా బ్యాంకర్లు పాత బాకీ కింద జమచేసుకున్న నేరుగా తనకుగాని, జిల్లా కలెక్టర్ కుగాని ఫోన్ చేయవచ్చని మంత్రి వెల్లడించారు. కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు పంట రుణాల మాఫీలో భాగంగా లక్ష రూపాయల లోపు రుణాలు ఉన్న రైతులందరికీ బ్యాంకు ఖాతాలలో నిధులు జమ అవుతాయని తెలిపారు. ఏదైనా సాంకేతిక సమస్య వల్ల రైతుల ఖాతాలలో నిధులు జమకానట్లయితే జిల్లా స్థాయిలో ఐదుగురు అధికారులతో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని, 7288800023 నంబర్‌కు ఫోన్ ద్వారా సంప్రదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, పాశం రాంరెడ్డి, గుమ్మల మోహన్‌రెడ్డి,జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రవణ్, ప్రజాప్రతినిధులు, వ్యవసాయఅధికారులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌తోనే రైతు అభివృద్ధి

ఎంపిలు రేణుకా, రఘురాం



ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి, ఖమ్మం ఎంపి రఘురాంరెడ్డి తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి మాటను నిలుపుకున్న చరిత్ర కాంగ్రెస్ పార్టీదని వారు తెలిపారు. గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపిలు మాట్లాడుతూ రైతుల ఆదాయాన్ని పెంచేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు. రుణమాఫీ కింద మొదటి విడతగా గురువారం లక్ష లోపు ఉన్న వారికి రుణ మాఫీ డబ్బులు రిలీజ్ చేయడం జరిగిందన్నారు. ఈనెల చివరి నాటికి రూ.1.50లక్షలు, ఆగష్టు 15నాటికి రూ.2లక్షల రుణమాఫీని అమలు చేస్తామన్నారు. ఇది దేశంలో ఎక్కడ లేని పథకమన్నారు. ఏ ప్రభుత్వం కూడా ఇన్ని సంవత్సరాల కాలంలో ఇలా ఇవ్వలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాత్రమే సాహసోపేతంగా ఇస్తున్నారన్నారు. ఈ విషయాన్ని గ్రామగ్రామాన పథకాల గురించి తెలియజేయాలన్నారు. భూమి ఉండి పాసుపుస్తకా లు ఉన్న ప్రతిరైతుకు రుణమాఫీ వర్తిస్తుందన్నారు. సమావేశంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నాయకులు మానుకొండ రాధాకిషోర్, మద్ది శ్రీనివాసరెడ్డి, నాగండ్ల దీపక్‌చౌదరి, మిక్కిలినేని నరేందర్, ముస్తఫా, రామ్మూర్తి నాయక్ పాల్గొన్నారు.

## రైతుసంక్షేమం మా లక్ష్యం

మంత్రి దామోదర్ రాజనర్సింహ్మా



ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి : రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. అందోల్ నియోజకవర్గంలో రైతు ఋణ మాఫీ సంబరాలు అంటరాన్ని అంటాయని రైతులతో ఆనందాన్ని మంత్రి దామోదర్ రాజనర్సింహ్మా పంచుకున్నారు. రైతు మాఫీ నిదుల కార్యక్రమం సందర్భంగాముఖ్యమంత్రి రేంవత్‌రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం డాకూరు గ్రామంలో ఏర్పాటు చేసిన రైతు వేదిక నుండి మంత్రి దామోధర్ రాజనర్సింహ్మా, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పాల్గొన్నారు. సిఎం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డాకూరు గ్రామంలోని రైతులు శివయ్య, లక్ష్మ య్య మాట్లాడుతూ రైతురుణ మాఫీ సంతోషకంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రి రాజనర్సింహ్మా మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఈరోజు చారిత్రాత్మకమైన రోజు అన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అండగా రుణమాఫీ పథకంలో అర్హత కలిగిన ప్రతి రైతు లబ్ధి పొందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్రైనీ కలెక్టర్ మానోజ్, జిల్లా ఇంచార్జీ వ్యవసాయ అధికారి అంబికాసోనీ , జడ్పీసీఈఓ జానికిరాంరెడ్డి, ఆర్‌డిఓ పాండు వ్యవసాయాధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ బెటాలియన్‌కు మా భూములు వద్దు

తహసీల్దార్ కార్యాలయం ఎదుట భూ బాధితుల ధర్నా

సిపిఐ, సిపిఎం, బిఆర్‌ఎస్‌ల మద్ధతు



ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రంలోని 255 సర్వేనెంబర్ భూములను పోలీస్ బెటాలియన్‌కు కేటాయించవద్దని భూబాధితులు, అఖిలపక్షం నేతలు డిమాండ్ చేశారు. గురువారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు భూ బాధితులు ధర్నా చేశారు. ధర్నాకు సిపిఐ, సిపిఎం, బిఆర్‌ఎస్ నేతలు పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా భూబాధితులు, అఖిలపక్షం నేతలు మాట్లాడుతూ గత 70 సంవత్సరాలుగా 130 కుటుంబాలకు చెందిన పేదలు 255 సర్వే నెంబర్‌లోని ప్రభుత్వ భూమిలో వ్యవసాయం చేస్తూ పశువులు గొర్రెలు, మేకలు మేపుతూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. పూర్తిగా రాళ్లు రప్పలతో నిండిన ఈ ఎర్రమట్టి గుట్టను పేదలు ఏళ్ల తరబడి చదువులు చేసి వ్యవసాయ యోగ్యంగా మార్చుకున్నారన్నారు. కొందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చారని మరికొందరికి ఇవ్వలేదన్నారు. పాస్‌బుక్కుల కోసమే ఈ భూమిని అధికారులు పలుమార్లు సర్వే చేయించారన్నారు. పేదలు సాగు చేసుకుంటున్న ఈ భూములను ఇటీవల ప్రభుత్వం పోలీస్ బెటాలియన్‌కు ఇవ్వడానికి సిద్ధం అవుతోందని, పోలీస్ బెటాలియన్ ఏర్పాటుకు వ్యతిరేకం కాదని, కానీ ఈ ప్రాంతంలో కాకుండా రాచకొండ కానీ, ఇతర ప్రాంతాలలో ఏర్పాటు చేసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకుడు కె.శ్రీనివాస్, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, పట్టణ కార్యదర్శి చిలువేరు అంజయ్య, సిపిఎం జిల్లా నాయకుడు గుంటూరు శ్రీనివాసచారి, మండల కార్యదర్శి దూడ యాదిరెడ్డి, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నర్రి నరసింహ, గ్రామ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం, ఎడ్ల సత్తయ్య, ఎమ్మార్పీఎస్ నాయకుడు వలిగొండ యాదయ్య, భూబాధితులు మెగావత్ నరసింహ నాయక్, నేనావత్ లక్ష్మ ణ్, చిలువేరు పెంటయ్య, చిలువేరు నరసింహ, చెలివేరు నారాయణ, చెలివేరు సత్తయ్య, ఉబ్బు రాములు, నేనా వత్ రవి, చిలువేరు కృష్ణయ్య, చిలువేరు రాములు, జంగయ్య, వెంకటేశం, జంగమ్మ పాల్గొన్నారు. అనంతరం తహసీల్దార్ కృష్ణకు వినతిపత్రం అందజేశారు.

## ఇండ్లు, ఇంటిస్థలాల కోసం పోరాటం

సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి

ప్రజాపక్షం/కమలాపూర్ : అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇంటిస్థలాలు ఇచ్చేవరకు పోరాటాలు చేస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి తెలిపారు. గురువారం సిపిఐ ఆధ్వర్యంలో కమలాపూర్ తహసీల్ధార్ కార్యాలయం ఎదుట నిరుపేదలు ధర్నా నిర్వహించారు. అర్హులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించాలని, కమలాపూర్ మండల కేంద్రంతో పాటు గూడూరు, మర్రిపల్లి గూడెం గ్రామాలలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డబల్‌బెడ్ రూమ్ ఇండ్లను అర్హులకు అందించి న్యాయం చేయాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్, ఎఐటియుసి ప్రధాన జిల్లా కార్యదర్శి జక్కు రాజుగౌడ్, ధర్మల రామ్మూర్తి, మండల కార్యదర్శి నకిర్తి ఓదెలు, బాలరాజ్ , శంకర్, జేరిపోతుల లచ్చన్న, లక్ష్మి , శిరీష పాల్గొన్నారు.



## ప్రజల మౌలిక అవసరాలు తీర్చేందుకు కృషి

కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు




ప్రజాపం/భద్రాచలం : ప్రజల మౌలిక అవసరాలు తీర్చేందుకు కృషిచేస్తానని, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. వర్షాకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. గురువారం పాల్వంచలోని చంద్రారాజేశ్వరరావు భవన్‌లో గాజులగూడెం, పూసులగూడెంతండా, ఇందిరా నగర్, ప్రశాంత్ నగర్, కేశవాపురం ప్రాంతాల నుండి చింతా వెంకటేశ్వర్లు, బట్టు భద్రు, బానోత్ శ్రీను, బట్టు వీరన్న, బట్టు పూర్ణమ్మ, మాలోత్ పద్మ ఆధ్వర్యంలో 100 కుటుంబాల వారు సిపిఐలో చేరారు. పార్టీలో చేరిన వారికి జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషాతో కలిసి కండువా కప్పిన కూనంనేని పార్టీలోనికి ఆహ్వానించారు. అనంతరం ఆయ న మాట్లాడుతూ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు ప్రజలకు సేవలు అందిస్తూ నియోజకవర్గంలో పార్టీతో పాటు ప్రజా సంఘాలను బలోపేతం చేయాలన్నారు. ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపుయాలైన డ్రైన్‌లు, తాగునీరు, విద్యుత్, రోడ్లు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. గడిచిన ఏడుమాసాల కాలంలో నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని, కొన్ని నిర్మాణ దశలో ఉండగా, మరి కొన్ని పూర్తయ్యాయని చెప్పారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి మునుపెన్నడూ లేనివిధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి తీరుతామన్నారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, పట్టణ, మండల కార్యదర్శులు అడుసుమిల్లి సాయిబాబు, వీశంశెట్టి పూర్ణ చంద్రరావు, బండినాగేశ్వరావు, సుధాకర్, చెన్నయ్య, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, వెంకట్రావు, రెహామాన్, కరీం, రాకేష్, సురేష్, సత్యనారాయణ, సతీష్, రమేష్, కృష్ణమూర్తి, గోపి, గౌస్‌పాషా, ఆదిన్నారాయణ, విజయ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ అలెర్ట్

(మొదటి పేజీ తరువాయి)

ఉందన్నారు. దీని ప్రభావంతో గురువారం, శుక్రవారం రాష్ట్రంలో అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయన్నారు. ఈ రెండు జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేశామన్నారు. ఈ రెండు జిల్లాలకు సంబంధించిన వారు జాగ్రత్తగా ఉండాలని అప్రమత్తం చేశామన్నారు. అవసరం ఉంటే తప్ప బయటకు వెళ్లొద్దని అధికారులు సూచించారు. కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, నల్లగొండ, జనగామ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, నారాయణపేట జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలను జారీ చేశామని చెప్పారు. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయన్నారు. ఈ జిల్లాలకు రెడ్ హెచ్చరికలను జారీ చేశామన్నారు. కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఈజిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశామన్నారు. శనివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాలకు రెడ్‌అలెర్ట్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భూపాలపల్లి, ములుగు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీచేశామన్నారు.

## పట్టాలు తప్పిన ఎక్స్‌ప్రెస్‌రైలు

(మొదటి పేజీ తరువాయి)

చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గురైన రైలు ఉదయం 11.30 గంటలకు చండీగఢ్ స్టేషన్ నుంచి అసోంలోని డిబ్రూగఢ్‌కు బయల్దేరింది. గురువారం మధ్యాహ్నం యుపిలోని ఝులాహి రైల్వే స్టేషన్‌కు కొన్ని కిలోమీటర్ల దూరంలో రైలులోని నాలుగు ఎసి బోగీలు సహా 12 బోగీలు పట్టాలు తప్పాయి. అయితే రైలు పట్టాలు తప్పిన వెంటనే ప్రయాణికుల్లో భయాందోళనలు నెలకొన్నాయి. వారంతా కేకలు వేయడం ప్రారంభించారు. రైలు ఆగిన వెంటనే దిగి పరుగులు తీశారు. గోండా జిల్లాలో జరిగిన ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందినట్లు యుపి ఉప ముఖ్యమంత్రి బ్రజేష్ పట్నాయక్ ధ్రువీకరించారు. అదే విధంగా 20 మంది గాయడినట్లు యుపి రిలీఫ్ కమిషనర్ జివిస్ నవీన్ కుమార్ పేర్కొన్నారు. 40 మంది వైద్యసిబ్బంది, 15 అంబులెన్స్‌లు ఘనటాస్థలికి తరలివెళ్లినట్లు ఆయన చెప్పారు. స్థానిక అధికారులు ఘనటస్థలిలో సహాయక చర్యలు చేపట్టారన్నారు. కాగా, ప్రమాదం గురించి తెలియగానే యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ సంబంధిత యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. సహాయక చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు. యుపిలోని ఝులాహి రైల్వేస్టేషన్‌కు కొన్ని కిలోమీటర్ల దూరంలో ప్రమాదానికి గురికావడంతో అసోం సిఎం హేమంత బిశ్వ శర్మ కూడా ఘటనపై స్పందించారు. పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రమాదం కారణంగా ఈ మార్గంలో ఇతర రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కనీసం 13 రైళ్లను దారి మళ్లించినట్లు రైల్వే శాఖ అధికారులు వెల్లడించారు. కొన్నింటిని రద్దు చేశారు. డిబ్రూగఢ్ ఎక్స్‌ప్రెస్ ప్రమాద ఘటనపై రైల్వే శాఖ దర్యాప్తు ప్రారంభించింది. హెల్ప్‌లైన్ నంబర్స్‌ను కూడా ఏర్పాటు చేసింది. అందుకు సంబంధించిన వివరాలను ఎక్స్‌లో పోస్ట్ చేసింది. కొన్ని రైళ్లను దారి మళ్లిస్తామని ఈశాన్య రైల్వే సిపిఆర్‌ఓ పంకజ్ సింగ్ తెలిపారు.

## 'భద్రాద్రి'లో కుండపోత వాన

(మొదటి పేజీ తరువాయి)

జలమయం అయ్యాయి. వర్షం కారణంగా జిల్లాలోని పలు వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. దుమ్ముగూడెం మండలంలోని గుబ్బమంగి ప్రాజెక్టు అలుగు పారుతోంది. పర్ణశాల నారచీరల ప్రాంతం వరదమయమైంది. దీంతో సీతమ్మ విగ్రహం నీటి మునిగింది. చర్ల ప్రధాన రహదారిపై వర్షపు నీరు చేరడంత రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అయినప్పటికీ వాహనదారులు నీటిలో నుండే దాటి వెళ్లిపోతున్నారు. ఎటపాక మండలంలోని వాగులు పొంగి రోడ్డుపై ప్రవహిస్తున్నాయి. ములకలపల్లి మండలంలో ముత్యాలమ్మపాడు వాగు, చౌటిగూడెం వాగు, కమలాపురం వాగు పొంగి పొర్లుతున్నాయి. తద్వారా 15 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అదే మండలంలో మూకమామిడి ప్రాజెక్టు నీటితో నిండుకుంది. పినపాక మండలం పరిధిలోని పులుసుబొంత వాగు నిండుకుండలా మారింది. పెద్దవాగు పొంగిపోర్లడంతో ఏడూళ్లబయ్యారం మీదుగా చింతల బయ్యారం వరకు పెద్ద ఎత్తున ప్రవహిస్తోంది. దీని కారణంగా సుమారు 30 నుండి 40 ఎకరాల పంట పొలాలు కోతకుగురయ్యాయి. పాల్వంచ మండల పరిధిలోని అటవీ గ్రామాలకు రాకపోకలు ఆగిపోయాయి. కిన్నెరసాని ప్రాజెక్టు నలువైపులా ఉన్న గ్రామాల్లోకి నీరు చేరుకుంది. అశ్వారావుపేట నియోజకవర్గంలో పెద్ద వాగు ప్రాజెక్టు మూలంగా సమీప గ్రామాలు జలమయం అయ్యాయి. ఒక్కసారిగా ప్రాజెక్టు నీరు విడుదల చేయడంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. పశువుల కాపరులు భయపడి చెట్లు పైకి ఎక్కారు. నియోజకవర్గ కేంద్రంలో పలు కాలనీలు నీట మునిగాయి. ఖమ్మం ప్రధాన రోడ్డు పైకి నీరు చేరుకోవడంతో కొద్దిసేపు రాకపోకలు నిలిచిపోయాయి. నారాయపురం వద్ద చెట్లు నెలకొరగడంతో పోలీసులు వాటిని తొలగించారు. విద్యుత్ తీగలు తెగిపడి సరఫరాలో అంతరాయం ఏర్పడటంతో ఆశాఖాధికారులు పునరుద్ధరించారు. పంట పొలాలు జలమయమయ్యా యి. పొలాల్లోని పలువురు రైతులు, కూలీలు నీటిలో చిక్కుకున్నారు.

### పిడుగుపాటుకు ఇద్దరు మృతి...

కుండపోత వానలకారణంగా దమ్మపేట మండల పరిధిలో పిడుగుపాటుకు గురైన ఇద్దరు చిన్నారులు మృత్యువాతపడ్డారు. మండల పరిధిలోని జమేదారు బంజర్‌కు చెందిన బొర్రా చందు(16), బొర్రా సిద్దు (11)ఇంటి ఆవరణలో ఉండగా ఒక్కసారిగా పిడుగుపడటంతో ప్రాణాలు పోగొట్టుకున్నారు. మృతులిద్దరు ఒకే కుటుంబానికి చెందిన అన్నదమ్ములు. చేతికందొచ్చిన కొడుకులిద్దరూ ఒకే సారి మృతి చెందడంతో ఆ ఇంటి విషాదఛాయలు అలుముకున్నాయి. తల్లిదండ్రులను ఆదార్చడం ఎవరి తరం కావడంలేదు. ఎంఎల్‌ఏ జారే ఆదిన్నారాయణ కుటుంబానికి సంతాపాన్ని ప్రకటించారు.

### భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి

భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం క్రమేపీ పెరుగుతోంది. గురువారం కడపటి వార్తలు అందే నాటికి 19.05 అడుగుల వరదనీరు ప్రవహిస్తోంది. గత 48 గంటలకు గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఎడతెరిపి లేని వానలుపడుతుండటంతో నదికి కొత్తనీరు వచ్చి చేరుతోంది. పరివాహన ప్రాంతంలోని గబ్బలమంగితో పాటు పలు వాగులు పొంగి పొర్లి గోదావరి నదిలో కలుస్తున్నాయి. మరో ప్రక్క తాలిపేరు ప్రాజెక్టు నుండి గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేయడంతో నదికి వరద నీరు వచ్చి చేరుతోంది. ఆపైన ఉన్న ఇంద్రావతి, ప్రాణహిత నదులు పొర్లి గోదావరికి వచ్చి చేరుతున్నాయి. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గోదావరితీరంలో రక్షణ చర్యలు ముమ్మరం చేశారు. భద్రాచలం గోదావరి స్నానఘట్టాల వద్ద ప్రమాదబోర్డులను ఉంచారు. గజీతగాళ్లతో పాటు లాంచీలను సిద్ధం చేశారు. భక్తులు పుణ్యస్నానాల కోసం లోతులోనికి దిగకుండా హెచ్చరికలు జారీ చేస్తున్నారు. వరదమరింత పెరిగితే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేసేందుకు చర్యలు చేపడుతున్నారు. వరద సెక్టోరియల్ అధికారులను అప్రమత్తం చేశారు. కేటాయించిన స్థానాల్లో విధుల్లో నిమగ్నం కావాలని కలెక్టర్ ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. ఎస్‌పి నేతృత్వంలో డిడిఆర్‌ఎఫ్ బృంధాలు వరద సహాయక చర్యల్లో పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అధికార యంత్రంగాన్ని వరదలను ఎదుర్కునేందుకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంసిద్ధం చేశారు.

### ప్రమాదపుటంచున పెద్దవాగు

అశ్వారావుపేట : పెద్దవాగు మధ్యతరహా ప్రాజెక్టు బుధవారం కురిసిన భారీ వర్షాలకు ప్రమాదపుటంచుకు చేరింది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఎగువ ప్రాంతం నుంచి పెద్ద ఎత్తున వరద చేరడంతో అలుగు పోసింది. గురువారం మరింత వరద చేరడంతో ఆనకట్ట పై నుంచి నీరు ప్రవహిస్తుండడంతో ఏ నిమిషంలోనైనా కట్ట తెగే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ప్రాజెక్టుల గేట్లను ఎత్తినా కానీ వరద ముప్పు తొలగే పరిస్థితి లేదు. నారాయణపురం వద్ద 30 మంది కూలీలు వాగులో చిక్కుకుపోవడంతో వారిని కాపాడేందుకు ఆంధ్రా, తెలంగాణ ప్రాంతాల నుంచి ప్రత్యేక హెలికాప్టర్లను తీసుకువచ్చారు. వ్యవసాయ పనుల నిమిత్తం ఆంధ్రప్రదేశ్‌లోని వేలేరుపాడు మండలంతో పాటు అశ్వారావుపేట మండలంకు చెందిన కూలీలు ఆ ప్రాంతానికి వెళ్లారు. తిరుగు ముఖం పట్టేలోపు వరద ఉధృతి పెరగడంతో చిక్కుకుపోయారు. అశ్వారావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ, ఆంధ్రప్రదేశ్, పోలవరం శాసన సభ్యుడు బాలరాజులు వరదల్లో చిక్కుకున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ప్రత్యేక హెలికాప్టర్లను రప్పించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి వచ్చిన ప్రత్యేక హెలికాప్టర్లు వరదల్లో చిక్కుకున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. పెద్దవాగు ప్రాజెక్టు ఎగపోటుతో పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. అశ్వారావుపేట మండలం వినాయకపురం గ్రామానికి సమీపంలో ఉన్న పిల్లవాగు ఉధృతికి పలు కాలనీలు జలమయమయ్యాయి. ప్రతి యేటా ఇదే తంతు చోటు చేసుకుంటుంది. మండలంలోని పలు గ్రామాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. రికార్డుస్థాయిలో వర్షపాతం నమోదు కావడంతో జన జీవనం స్తంభించింది.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Baddam Yella Reddy Bhavan, Ganesh Nagar, KARIMNAGAR - 505001 Telangana State. RNI TELTEL /2018/76746, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com

ప్రజాపక్షం
మహానగరి
హైదరాబాద్ — రంగారెడ్డి
కరీంనగర్ | శుక్రవారం | 19 జులై, 2024 | 9

## ఫిరాయింపుల కేసు 22కు వాయిదా

**హైదరాబాద్ :** బిఆర్ఎస్ తరఫున గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలనే కేసులో స్పీకర్‌కు గడువు విధిస్తూ ఉత్తర్వుల జారీకి వీల్లేదని అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి వాదించారు. బిఆర్ఎస్ తరఫున గెలిచిన ఎమ్మెల్యేలు తెల్లం వెంకటరావు, కడియం శ్రీహరి, దానం నాగేందర్‌లపై అనర్హత వేటు వేయాలని కోరుతూ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కూనం వివేకానంద వేసిన పిటిషన్లను కొట్టేయాలని ఆయన హైకోర్టులో వాదించారు. ఆ పిటిషన్లను జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి గురువారం విచారించారు. రాజ్యాంగబద్ధమైన అత్యున్నత పదవిలోని స్పీకర్‌కు గడువు విధించి అప్పటిలోగా అనర్హత పిటిషన్లపై విచారణ చేయాలని ఆదేశించడానికి వీల్లేదన్నారు. పిటిషన్లను వెంటనే విచారణ పూర్తి చేసి పిరాయింపుదారుల ఆటకట్టించాలని పిటిషనర్ల తరపు అడ్వొకేట్లు గండ్ర మోహన్‌రావు, రామచందర్‌రావు కోరారు. విచారణను హైకోర్టు ఈనెల 22కి వాయిదా వేసింది.

## డిఎస్‌సి పరీక్షకు 82 శాతం హాజరు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్ర వ్యాప్తంగా డిఎస్‌సి పరీక్షలు గురువారం ప్రారంభమయ్యాయి. 82 శాతం మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. ఉదయం 9గంటల నుంచి 11:30గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 2గంటల నుంచి 4:30 గంటల వరకు రెండవ సేషన్ పరీక్షలు జరిగాయి. మొదటిసారి ఆన్‌లైన్ విధానంలో పరీక్షలను నిర్వహించారు. మొదటి సెషన్‌లో స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ సైన్స్), రెండవ సేషన్‌లో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ పరీక్ష జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 2.79 లక్షల మంది అభ్యర్థులు డిఎస్‌సి పరీక్షకు హాజరుకానున్నారు. మొదటి రోజున సుమారు 20 వేల మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష సందర్భంగా పోలీసులు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశారు. కాగా శుక్రవారం సెకండరీ గ్రేడ్ టీచర్ పరీక్ష జరుగుతుంది.

## సమస్య పరిష్కారానికి పర్యటనలు

### ఎల్‌బి నగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్



**ప్రజాపక్షం/వనస్థలిపురం:** ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి ప్రతి డివిజన్‌లో పర్యటిస్తున్నట్లు ఎల్‌బి నగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ తెలిపారు. గురువారం బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్‌లోని పలు కాలనీల్లో స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, హయత్ నగర్ డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్యలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధిపై ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశ కార్యక్రమంలో డిసీలు సువర్చల, ఈఈ రమేష్ బాబు, ఎసిపి పావని, డీఈ దామోదర్ రావు, ఎలక్ట్రికల్ ఏఈ రామచంద్రయ్య, వార్డు ఆఫీసర్ శ్రీనివాస్‌గౌడ్, ఏఈ వెంకట్రావు, రణధీర్, స్ట్రీట్ లైట్ ఏఈ జగన్నాథం, డీఈఈ లావణ్య జిహెచ్ఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగ ఏర్పాట్లు

### కార్పొరేటర్ సుజాత నాయక్



**ప్రజాపక్షం/వనస్థలిపురం:** బోనాల పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలనిహస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. గురువారం నందనవనంలో దేవినగర్ కాలనీలో ఉన్న అమ్మవారి ఉత్సవాల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బోనాల పండుగను ఘనంగా జరుపుకోవాలని నిధులు మంజూరు చేసిందన్నారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ హేము నాయక్, నాయకులు రాజు గౌడ్, నరసింహ, సతీష్ గౌడ్, గొపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, అనిత, మధు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సౌకర్యార్థం ఫ్లైఓవర్ నిర్మాణం

### ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



**ప్రజాపక్షం/శేరిలింగంపల్లి :** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్‌పల్లి తండా చౌరస్తావద్ద నిర్మించిన ఫ్లై ఓవర్ నిర్మాణం పనులను శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, సర్కిల్ డీసీ రజినీకాంత్‌రెడ్డి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి, ఆర్‌అండ్‌బి అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ బస్‌స్టాండ్ నుండి ఔటర్ రింగ్ రోడ్డు వరకు వయా వట్టినాగుల పల్లి మీదుగా నిర్మిస్తున్న రేడియల్ రోడ్డు నిర్మాణం ప్రజల సౌకర్యార్థం, ట్రాఫిక్ రహిత సమాజం కోసం గోపన్ పల్లి తండా వద్ద ఫ్లై ఓవర్ నిర్మించడం జరిగినది, శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫ్లై ఓవర్ ప్రారంభిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఈఈ శ్రీనివాస్ డిఈ సీతారామయ్య, ఏఈ అజయ్ కుమార్, జిహెచ్ఎంసి అధికారులు, స్ట్రీట్ లైట్స్ మల్లికార్జున్, ఏఎంఓహెచ్ నగేష్‌నాయక్, ఎస్ఆర్పి భరత్, గ్రంథాలయ డైరెక్టర్ గణేష్ ముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌యాదవ్, మంత్రిప్రగడ సత్యనారాయణ, రాజునాయక్, అనిల్, మల్లేష్, వినోద్, నగేష్ పాల్గొన్నారు.

## చిన్నారులకు నాణ్యమైన విద్య

### ఇబ్రహీంపట్నం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి శాంతిశ్రీ



**ప్రజాపక్షం/యాచారం :** అంగన్‌వాడి కేంద్రాల్లో చిన్నారుకు నాణ్యమైన విద్య అందిచాలని ఇబ్రహింపట్నం ఐసిడియస్ ప్రాజెక్ట్ అధికారి శాంతిశ్రీ, ఎంపిడిఓ నరేంధర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని గున్‌గల్ గ్రామంలో అమ్మబాట అంగవాడి బాట కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులను జాగ్రత్తగా చూసుకొవాల్సిన బాధ్యత అంగన్‌వాడి కార్యకర్తలు, అయాలపై ఉందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న వివిధ రకాల సరుకులను సద్వినియోగం చేసుకొవాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్స్ తులసి, అరుణ తదితరులు పాల్గోన్నారు.

## అభరణాలు, నగదు కోసమే మహిళ దారుణ హత్య

**ప్రజాపక్షం/కేశంపేట:** భర్తలేని ఒంటరి మహిళలను టార్గెట్‌గా చేసుకొని హత్యచేసిన సంఘటన కేశంపేట మండలంలో చోటు చేసుకుందని శంషాబాద్ డిసిపి రాజేష్ వివరించారు. గురువారం షాద్‌నగర్ ఎసిపి కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించి డిసిపి రాజేష్ వివరాలు తెలిపారు. మండల పరిధిలోని బోధనంపల్లి గ్రామానికి చెందిన వెంకటాపురం పార్వతమ్మ ఒంటరి మహిళగా జీవిస్తుంది. ఇటీవల తనకు ఉన్న భూమిని విక్రయించి డబ్బులు తెచ్చుకోవడంతోపాటు కందుకూరు వద్ద ఇళ్లు కొనుగోలు చేసింది. పార్వతమ్మకు ఫరూఖ్‌నగర్ మండలం మధురాపునం గ్రామానికి చెందిన కుందేళ్ళ అంజమ్మ, కేశంపేట మండలం పోమాలపల్లి గ్రామానికి చెందిన పెబ్బే యాదయ్య పరిచయం ఉంది.. పార్వతమ్మను రూ.50వేల కావాలని నింధితులు అడగగా అందుకు ఆమె నిరాకరించింది. దాంతో ఆమెను అంతం చేయాలనే లక్ష్యంగా నింధితులు అంజమ్మ, యాదయ్యలు పథకం వేశారు. ఈనెల 12న విందు చేసుకుందామని పార్వతమ్మను వేములర్వ గ్రామంలోని నంబయ్యగుట్టకు పిలిచారు. అక్కడ మద్యం సేవించిన అనంతరం టవలుతో పార్వతమ్మ గొంతుకు చుట్టి హత్య చేసి పరార య్యారు. ఈనెల 17న కేసు నమోదు చేసుకున్న కేశంపేట ఎస్ఐ రాజ్ కుమార్ విచారణ చేసి నింధితులను పట్టుకున్నట్లు తెలిపారు. వారినుంచి రూ.5.50లక్షల నగదుతోపాటు నగలను స్వాధీనం చేసుకున్నట్లు డిసిపి రాజేష్ వివరించారు.

# రుణమాఫీ అమలుకు పకడ్బందీ చర్యలు




### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక

**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి:** రైతు రుణమాఫీని అమలుకు పకడ్బందీ చర్యలు తీసుకోవలని,రైతులకు ఇబ్బంది లేకుండా,జిల్లా కేంద్రం, అన్ని బ్యాంకులలో హెల్ప్ డెస్క్ ఏర్పాట్లు చేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ శశాంక సంబంధిత అధికారులు వ్యవసాయ, సహకార,బ్యాంకర్లతో కలిసి రైతు రుణమాఫీ (పథకం) కార్యక్రమం అమలులో తీసుకోవలసిన చర్యలపై, డిసిసి,డిఎల్ ఆర్ సి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే,రైతు రుణమాఫీ కార్యక్రమం జిల్లాలో పకద్బందీగా నిర్వహించుటకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఈ పథకం స్వల్పకాలిక పంట రుణాలకు 12 డిసెంబర్ 2018,లేదా ఆ తరువాత మంజూరయిన లేక రెన్యువల్ అయిన రుణాలకు,09 డిసెంబర్, 2023,తేదీ నాటికి బకాయి ఉన్న పంట రుణాలకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. మొదటి విడత 1,లక్ష వరకు,రెండవ విడత ఒక లక్షల 50 వేల వరకు,మూడవ విడత రెండు లక్షల వరకు దశలవారీగా రుణమాఫీ కార్యక్రమం జరుగుతదని జిల్లా కలెక్టర్ శశాంక వివరించారు. జిల్లాలలో మొత్తం 49,741 మంది రైతులకు లక్ష లోపు రుణమాఫీ ద్వారా 278 కోట్ల 6 లక్షలు చెల్లించడం జరుగుతుందన్నారు.అదేవిధంగా జిల్లాలోని బ్యాంకులు,సహకార శాఖ బ్యాంకులు, సహకార శాఖ సొసైటీల ద్వారా రైతులకు నేరుగా వారి వారి ఖాతాలలో రుణమాఫీ సొమ్ము జమవుతుందని,ప్రతి బ్యాంకుకు ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ రైతు రుణమాఫీ (పథకం) కార్యక్రమంలో భాగంగా ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా కేంద్రం వ్యవసాయ శాఖ కార్యాలయంలో, మండల,నియోజిక వర్గ స్పెషల్ ఆఫీసర్లను సంప్రదించేలా చర్యలు చేపట్టాలని అగ్రికల్చర్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆధేశించారు. ఈ రైతు రుణమాఫీ కోసం వచ్చే రైతులకు పూర్తిగా సహకరిస్తూ, వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్యాంకర్లు, రెవెన్యూ, వ్యవసాయ, సహకారశాఖ అధికారులు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

**బ్యాంకర్లు సకాలంలో పంట రుణాలు చెల్లించాలి...** అనంతరం డిఎల్‌ఆర్‌సి సమావేశంలో జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ రైతులకు ఖరీఫ్,రబీకి సకాలంలో పంట రుణాలు చెల్లించాలని బ్యాంకర్లను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గీతారెడ్డి, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ కుసుమ, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలి : ఎఐఎస్‌ఎఫ్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాలని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గ్యార నరేష్, జిల్లా అధ్యక్షుడు చైతన్య యాదవ్ డిమాండ్ చేశారు. ఎఐఎస్ఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో గురువారం సైదాబాద్ ఐఓఎస్ వరప్రసాద్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా గ్యార నరేష్, చైతన్య యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సరైన మౌళిక సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థినీవిద్యార్థులు తీవ్ర అవస్థలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సరైన బాత్‌రూమ్‌లు లేకపోవడంతో విద్యార్థినీలు తీవ్రమైన అసౌకర్యానికి గురవుతున్నారన్నారు. తరగతి గదులలో బెంచిలు, కుర్చీలు కూడా లేవన్నారు. నేలపైననే కూర్చొని పాఠాలు వినాల్సి వస్తుందని తెలిపారు. పాఠశాలలో పారిశుద్ధ్య కార్మికులు లేకపోవడంతో పాఠశాల ప్రాంగణాలు అపరిశుభ్ర వాతావరణంలో దర్శనమిస్తున్నాయన్నారు. చాలా వరకు పాఠశాలలు శిథిలావస్థకు చేరిన భవనాల్లో కొనసాగుతుండటంతో ఎప్పుడు పైకప్పు కూలిపోతుందోననే ఆందోళన నెలకొందన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో సొంత భవవనాలు నిర్మించాలని, అవసరమైన మౌళిక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి పెరుమాల్ల అనిల్ కుమార్ పాల్గొన్నారు.



## విద్యారంగాన్ని బలోపేతం చేయండి

### ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** కార్పొరేట్ విద్యకు ధీటుగా ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం కొందుర్గు మండల పరిధిలోని ముట్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ యాదయ్య, గ్రామ అధ్యక్షులు వేణు గోపాల్, సందీప్, శ్రీకాంత్ గౌడ్, బిఆర్ఎస్ నేతలు గొల్ల యాదయ్య, శ్రీనివాస్, హనుమంత్, రత్నం, రాజు గుట్ట రాజు, మధు, సుధీర్‌తోపాటు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సింగరేణి పరీక్షలకు సర్వం సిద్ధం

### సింగరేణి సిఎండి ఎన్.బలరామ్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** సింగరేణి సంస్థలో గత మార్చి నెల 1వ తేదీన విడుదల చేసిన ఉద్యోగ ప్రకటనలో భాగంగా మొత్తం 10 కేటగిరీలలో 272 ఎక్స్‌ట్రర్నల్ పోస్టుల భర్తీకి హైదరాబాద్ కేంద్రంగా ఈనెల 20, 21వ తేదీల్లో పరీక్షలు నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేసినట్లు సింగరేణి సిఎండి ఎన్.బలరామ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 18,665 మంది అభ్యర్థులకు హాల్ టికెట్లను జారీ చేసినట్లు వెల్లడించారు. అత్యంత పారదర్శకంగా పరీక్షలు నిర్వహించాలన్న ఉద్దేశంతో సింగరేణి చరిత్రలో తొలిసారిగా కంప్యూటర్ ఆధారిత పరీక్షలను(సిబిటి) నిర్వహిస్తున్నట్లు వివరించారు. పోటీ పరీక్షల నిర్వహణలో విశేష అనుభవం ఉన్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఈ డి సి ఐ ఎల్ వారి ఆధ్వర్యంలో పరీక్షలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఇందుకోసం హైదరాబాద్ జంట నగరాల్లో 12 పరీక్ష సెంటర్లలో ఈ పరీక్షలను నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అలాగే మోసగాళ్ల వలలో పడొద్దని, శ్రమను నమ్ముకొని పరీక్షలో విజయం సాధించాలని సూచించారు. ఎవరైనా మాయమాటలు చెప్పి మోసగించాలని చూస్తే వారి వివరాలను కంపెనీ విజిలెన్స్ విభాగం, పోలీసు శాఖ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా యాజమాన్యం అభ్యర్థులకు ప్రత్యేక సూచనలు జారీ చేసింది. అభ్యర్థులు ఒకరోజు ముందే తమ సెంటర్లు ఎక్కడ ఉన్నాయి అనేది తెలుసుకోవాలని, పరీక్షకు గంటన్నర ముందు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే పరీక్షా కేంద్రం గేట్లు మూసివేస్తారన్నారు. అభ్యర్థులు తమ అడ్మిట్ కార్డుతో పాటు ఏదేని ప్రభుత్వ ఫోటో గుర్తింపు కార్డు, రెండు పాస్ పోర్ట్ సైజు కలర్ ఫోటోలు తీసుకురావాలని, పరీక్షా కేంద్రంలో బయోమెట్రిక్ విధానంలో అభ్యర్థుల పరీక్షకు ముందు, తర్వాత వారి బయోమెట్రిక్ వివరాలు సేకరించడం జరుగుతుందన్నారు. అడ్మిట్ కార్డులో తెలిపిన సూచనలను తప్ప ని సరిగా పాటించాల్సి ఉంటుందని, అలాగే ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురాకూడదన్నారు. అభ్యర్థులు తమఅడ్మిట్ కార్డులు డౌన్ లోడ్ చేసుకోవడంలో ఇబ్బందులు తలెత్తినట్లైతే హెల్ప్‌డెస్క్ నెం. 08744249992 ను సంప్రదించవచ్చునన్నారు.

# రైతుల్లో ఆనందం చూడాలన్నదే సిఎం తపన

**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి :** ఏకకాలంలో రుణమాఫీ చేసి వ్యవసాయ రంగానికి పుర్వ వైభవం తీసుకువచ్చి రైతులకళ్లలో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తపన అని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి అన్నారు. గురువారం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో పారిజాత నర్సింహారెడ్డితో కలిసి డిసిసి అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం చల్లా నర్సింహారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలు ఎన్నికల ముందు ప్రకటించిన విధంగానే ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ అమలు చేయడం హర్షనీయం అన్నారు. కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు సిద్దిలా మౌనిక, బైగల బాలమణి, మాజీ ఎంపిటిసిలు వెంకటేష్ గౌడ్, సిద్దిలా దశరథ్, డిసిసి వైస్ ప్రెసిడెంట్ కృష్ణ, చల్లా లింగా రెడ్డి, పాఠశాల చైర్మన్ గంగమ్మ, మీర్పేట్ మహిళా అధ్యక్షురాలు కే పద్మ, తదితరులు పాల్గొన్నారు.






**మహేశ్వరంలో...** మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కీచెన్నగారి లక్ష్మారెడ్డి(కెవిఎల్ఆర్) ఆధ్వర్యంలో కందుకూరు, మహేశ్వరం మండలాల్లో పార్టీ నేతలు, అన్నదాతలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సోనియా చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పాల్గొన్నారు.

**శేరిలింగంపల్లి :** తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి రైతు రుణమాఫీ చేస్తున్నారని శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. ప్రజల తరపున సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్‌గౌడ్ కార్పొరేటర్ హమీద్ పటేల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

### రైతు రుణమాఫీ ఆదర్శంగా నిలుస్తోంది

**షాద్‌నగర్:** రైతు రుణమాఫీ తెలంగాణకు ఆదర్శంగా నిలుస్తుందని షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం షాద్‌నగర్ పట్టణంలోని క్యాంపు కార్యాలయం నుండి ముఖ్యకూడలి వరకు రైతులతో భారీ ర్యాలీ నిర్వహించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ నేతలు బాణాసంచాలు కాల్చి సంబరాలు చేసుకున్నారు. షాద్‌నగర్ పట్టణంతోపాటు కొత్తూరు, నందిగామ, కేశంపేట, ఫరూఖ్‌నగర్, కొందుర్గు, జిల్లేడు చౌదరిగూడ మండల కేంద్రాలతోపాటు గ్రామాలల్లో ఉన్న రైతు వేధికల్లో రైతు రుణమాఫీ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ శాసన సభ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నదాతలకు ఇచ్చిన హామీని పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు సిద్ధమయ్యారని, అందులో భాగంగానే రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని వివరించారు. అర్హులైన రైతులందరికి విధిగా రుణమాఫీ చేయడం జరుగుతుందని, ఎవరు ఆదైర్య పడోద్దని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు పి.వెంకట్‌రాంరెడ్డి, విశాల శ్రావణ్‌రెడ్డి, నేతలు రఘు, విశ్వం, చెంది తిరుపతిరెడ్డి, కృష్ణారెడ్డి, కట్ట వెంకటేష్ గౌడ్, శ్రీనునాయక్, హరినాథ్‌రెడ్డి, జంగ నరసింహాలు యాదవ్, చెన్నయ్య, శ్రీకాంత్‌రెడ్డి, బాలరాజ్ గౌడ్, తోకల దామోదర్‌రెడ్డి, అందె మోహన్, రమాదేవి, రఘుమారెడ్డి, అశోక్‌తోపాటు రైతులు పాల్గొన్నారు.

**షాబాద్ :** రైతులకు ఎన్నికల్లో ఇచ్చిన హమీలను రాష్ట ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్టం మొత్తం రైతులకు రుణం మాఫీ చేయడంతో గురువారం షాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు అంగరంగా వైభవంగా సంబరాలు చేసుకున్నారు. అంబేద్కర్, జ్యోతిరావు పూలే విగ్రహాలకు టిపిసిసి ప్రధాన కార్యదర్శి మధుసుదన్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ పార్టీ కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల వ్యవసాయ శాఖ అధికారులు, రైతులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్న రూణం మాఫీ కార్యక్రమానికి టెలికాన్ఫరేన్స్ ద్వారా తిలకించారు. ఈ సందర్భంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి మధుసుదన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రేస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హమీలను దశల వారిగా అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారిణి అపర్ణ, వ్యవసాయ అధికారులు వెంకటేశం, రాజేశ్వరి, కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు కుమ్మరి చెన్నయ్య, అశోక్, జనార్ధన్ రెడ్డి, హైమద్, మహేందర్ గౌడ్, శేఖర్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**యాచారం :** తెలంగాణ రాష్ట ప్రభుత్వం రైతుల ఋణ మాఫి రెండు లక్షల రూపాయల ను మాఫీ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపధ్యంలో మొదటి విడతగా లక్షరూపాయలు రైతుల ఖాతాల్లోకి విడుదల చేస్తున్న సంధర్భంగా మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామంలోని రైతు వేధికలో రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్త్ సిఈఓ సిహెచ్ కిషన్‌రెడ్డి, ఐసిడిఎస్ జిల్లా వెల్ఫేర్ అధికారి , యాచారం మండల ప్రత్యేకాధికారి పద్మజా రమణి,ఎంపిడిఓ నరేంధర్‌రెడ్డి, యాచారం మండల సహకార సంఘం చైర్మేన్ తొటిరెడ్డి రాజేంధర్ రెడ్డి,మండల వ్యవసాయాధికారి సంధిఫ్, డెరెక్టర్ పురుషోత్తం రెడ్డి, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.





### రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

రాష్ట ముఖ్యమంత్రి రైతుల రుణ మాఫీ కేంద మొదటి విడతగా లక్ష రూపాయలు మాఫీ చేసినందుకు గాను యాచారం మండల కాంగ్రేస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రేస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు 2 లక్షల రూపాయల ఋణ మాఫీ చేసిందని అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడిన ప్రభుతవ్ం కాంగ్రేస్ ప్రభుత్వం అని కొనియడారు. చరిత్రలో నిలిచి పోయే విషయమన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్త్ మాజీ అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపిపిలు శ్రీనివాస్‌రెడ్డి, గజ్జి రామ కృష్ణ యాదవ్, మాజీ సర్పంచ్ ముత్యాల వెంకట్‌రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడేంట్ మోటే శ్రీశైలం, మండల ప్రధానకర్యాదర్శి బట్టు శ్రీనివాస్, మాజి ఎంపిటిసి లక్ష్మి పతి గౌడ్,పాశం జగన్, గిరి గాలయ్య, భాస్కర్ గౌడ్, కృష్ణ పాల్గొన్నారు.









## రుణమాఫీ, ఆరు గ్యారంటీలను అమలు చేస్తే రాజీనామాకు సిద్ధం

### మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ, ఆరు గ్యారంటీలను ఆగస్టు 15 వరకు పూర్తి చేస్తే, తన ఎంఎల్‌ఎ పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నానని,లేదంటే సిఎం రాజీనామాకు సిద్ధమా అని బిఆర్‌ఎస్ మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. తనకు పదవులు,రాజీనామాలు కొత్త కాదని,ప్రజలకు, రైతులకు, పేదలకు, అణగారిన వర్గాలకు తన వల్ల మంచి జరుగుతుందంటే, తాను ఎన్నిసార్లు పదవులకు రాజీనామా చేయడానికైనా వెనుకాడబోనని ఆయన గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొడంగల్ లో ఓడిపోతే రాజకీయ సన్యాసం చేస్తానని ప్రకటించి, వెన్నుచూపి రేవంత్ రెడ్డి పారిపోయారని ఆరోపించారు.

## రైతన్నల జీవితంలో సుదినం

### ఎమ్మెల్యే డాక్టర్‌రాజేష్‌రెడ్డి



**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** వరంగల్ డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్‌గాంధీ, నల్లమల్ల ముద్దుబిడ్డ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులకు ఇచ్చిన రూ.2లక్షల రుణమాఫీని అమలు చేస్తూ లక్ష రూపాయల వరకు రుణాన్ని వారి ఖాతాల్లో జమ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల పరిధిలోని తూడుకుర్తి గ్రామంలో రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన క్షీరాభిషేక కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన హామీలను అమలు చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్న ఆగస్టు 15లోపు రూ.2లక్షల రుణమాఫీని అమలుచేసేందుకు నేడు ప్రతిరైతు ఖాతాలో లక్షరూపాయలను జమచేయడం జరుగుతుందని తెలిపారు. నేడు రైతుల జీవితంలో సుదినమని అన్నారు. ప్రతిరైతు గ్రామాలలో సంబరాలు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

**ముదిరాజుల సమస్యను సిఎం దృష్టికి తీసుకువెళతా**

ముదిరాజుల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతానని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో ముదిరాజు సంఘానికి సంబంధించిన నాయకులు ఎన్నికల ముందు తమకు ఇచ్చిన హామీ అయిన బిసి డి నుండి బిసిఎ గ్రూపు మార్పు సమస్యను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి న్యాయమైన డిమాండ్ పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సమస్యను పరిష్కరించేందుకు జిల్లాలోని ఎమ్మెల్యేలు అందరం కలిసి సిఎం దృష్టికి తీసుకువెళ్తానని అదేవిధంగా నియోజకవర్గంలో ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## సైబర్ నేరస్తులతో జాగ్రత్త

**ప్రజాపక్షం/కొత్తకోట :** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ నేపథ్యంలో కొందరు సైబర్ నేరస్తులు ఎదో బ్యాంకు పేరిట వాట్సాప్ ప్రొఫైల్ బ్యాంకు పేరు, పిక్చర్ బ్యాంకు లోగోతో వాట్సాప్‌లో ఏపికె ఫైల్స్ పంపిస్తున్నారని సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం. రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాట్సాప్ వాళ్ల కంట్రోల్‌కి వెళ్లిపోతుంది. అంతేకాకుండా మన కాంట్రాక్ట్స్‌లో ఉన్న ప్రతి ఒక్కరికి మెసెజ్ వెళ్తున్నది. దీని ద్వారా సైబర్ నేరస్తులు మన గుగుల్‌పే, ఫోన్ పే , యూపిఐ ద్వారా డబ్బులు దోచేస్తున్నారు. ట్రేండింగ్‌లలో ఉన్న ఉన్న టాఫిక్ ద్వారా ఏపికె ఫైల్స్ పంపి డబ్బులు కొటేస్తున్నారు. ఏపికె ఫైల్స్ వస్తే ఈ పరిస్థితిలో ఓపెన్ చేయకూడదు. మీ వాట్సాప్ పని చేయకుంటే వెంటనే రీఇన్‌స్టాల్ చేసి రిపోర్ట్ ఆఫ్షన్‌లలో రిపోర్ట్ చెయ్యండి ఎవరైనా ఏదైనా నేరానికి గురి అయితే వెంటనే ఎలాంటి ఆలస్యం చెయ్యకుండా 1930కి కాల్ చేయాలన్నారు.

## పశు వైద్యశాలలో పశువులకు మందులు కరువు



**ప్రజాపక్షం/బాలానగర్ :** బాలనగర్ మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో పశువులకు ఏదైనా రోగం వ్యాప్తి చెందితే చికిత్స చేసేందుకు మం దులు లేవని చెబుతున్నారని చింతకుంట తండా గోపాల్ నాయక్ పేర్కొంటున్నారు. గురువారం తన మేకలను వైద్య చికిత్స కోసం తీసుకెళ్లిన లాభం లేకుండా పోయిందని వాపోయారు. అలాగే పశువైద్యశాలలో వైద్యులు కూడా సక్రమంగా విధులు నిర్వహించడం లేదని ఆరోపించారు. సంబంధిత ఉన్నతాధికారుల స్పందించి పశువులకు మందులను అందుబాటులో ఉంచాలని, టీకాలను కూడా అందుబాటులో ఉంచాలని, స్థానిక రైతులకు న్యాయం చేసే విధంగా ఆసుపత్రి వైద్య సిబ్బంది పనితీరు మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండు చేశారు.

## పెద్దవాగు వరద ఉధృతిపై అప్రమత్తం

### అధికారులకు మంత్రి ఆదేశం



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలోని పెద్దవాగు గేట్లు ఎత్తడంతో దిగువ భాగం, లోతట్టు ప్రాంతాల్లో భారీగా వరద నీరు చేరిందని, ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా తక్షణమే రక్షణ చర్యలు చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు.గురువారం ఆయన హైదరాబాద్ నుంచి భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్, ఎస్‌పిలకు స్వయంగా ఫోన్ చేసి అక్కడి పరిస్థితిపై పూర్తి వివరాలు తెలుసుకున్నారు. నీటిపారుదల శాఖ, ఇతర అధికారులు, యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి ఎక్కడా ఇబ్బంది తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. నారాయణపురం, ప్రమాదం తలెత్తే లోతట్టు ప్రాంతాల్లోని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. ఆంధ్రా పరిధి కూడా ఉం డడంతో అక్కడి ప్రభుత్వంతో కూడా మాట్లాడతానని, పెద్దవాగు వరద ఉధృతితో ఎక్కడా ప్రజలకు ఇబ్బం ది తలెత్తకుండా చూడాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు.

## లక్ష రుణమాఫీలో అందోల్ దే అగ్రభాగం

### రెండు, మూడు స్థానాల్లో హుస్నాబాద్, కల్వకుర్తి నియోజకవర్గాలు

**ప్రజాపక్షం / హైదరాబాద్:** లక్ష రూపాయల రుణమాఫీలో రాష్ట్రంలో మొదటి స్థానంలో అందోల్ నియోజకవర్గం నిలిచింది. ఆ తర్వాత స్థానాల్లో హుస్నాబాద్, కల్వకుర్తి రెండు, మూడు స్థానాలు దక్కించుకున్నాయి. రూ.రెండు లక్షల రుణమాఫీలో భాగంగా మొదటి విడతలో లక్ష రూపాయల వరకు రుణాలను రాష్ట్ర ప్రభుత్వం గురువారం మాఫీ చేసింది. రాష్ట్రంలోని 110 నియోజకవర్గాల పరిధిలోని (9 నగర నియోజకవర్గాల్లో రైతు రుణాలు లేవు) 10,84,050 రైతు కుటుంబాలకు చెందిన 11,50,193 మంది రైతుల రుణ ఖాతాల్లో రూ.6,098.93 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం జమ చేసింది. దీంతో ఆ కుటుంబాలన్నీ రుణవిముక్తం అయ్యాయి. రుణమాఫీ జరిగిన 110 నియోజకవర్గాల్లో అత్యధికంగా అందోల్ నియోజకవర్గంలో 19,186 రైతు కుటుంబాలకు చెందిన 20,216 మంది రైతులకు చెందిన రూ.107.83 కోట్ల రుణాలు మాఫీ అయ్యాయి. తర్వాత హుస్నాబాద్ నియోజకవర్గంలో 18,101 రైతు కుటుంబాలకు చెందిన 18,907 మంది రైతులకు చెందిన రూ.106.74 కోట్లు, కల్వకుర్తి నియోజకవర్గంలో 17,270 రైతు కుటుంబాలకు చెందిన 18,196 మంది రైతులకు చెందిన రూ.103.02 కోట్ల రుణాలు మాఫీ అయ్యాయి.

## ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యా బోధనకు కృషి

### మంత్రి జూపల్లికృష్ణారావు



**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి/ చిన్నంబావి :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ విద్యా బోధనకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలతో ప్రభుత్వ పాఠశాలలకు కొత్తరూపు తీసుకువచ్చిందని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం చిన్నంబావి మండలం వెల్టూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో రూ.14.75 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన అమ్మ ఆదర్శ పాఠశాల భవనాన్ని ప్రారంభించారు. విద్యార్థులతో మాట్లాడుతూ విద్యాబోధన ఎలా ఉంది, మధ్యాహ్న భోజనం బాగుంటుందా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలు చదువుకోవాలని ఉద్దేశ్యంతో ప్రభుత్వం వసతుల కల్పన కోసం తాగునీరు, విద్యుత్, బాలికల టాయిలెట్స్ సుందరీకరణ పనులు చేపట్టిందని తెలిపారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో సిఎస్‌ఆర్‌ఫండ్స్‌తో అనేక పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేశానని అన్నారు. వెల్టూర్ హైస్కూల్, ప్రైమరీస్కూల్‌లో వసతుల కల్పనకు రూ.25 లక్షలు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలలవైపు పిల్లలను చేర్పించేందుకు స్వయం సహాయక సంఘాలు కృషిచేయాలని పిలుపునిచ్చారు.

## కృత్రిమ మేధ వినియోగంపై 20 ఏళ్ళ రోడ్ మ్యాప్

### రూపొందించాలని మంత్రి శ్రీధర్ బాబు ఆదేశం



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కృత్రిమ మేధ, సైబర్ సెక్యూరిటీల్లో బ్రిటిష్ హై కమిషన్, ఎర్నెస్ట్ అండ్ యంగ్ (E & Y) సంస్థలు రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వాములు అవడం పట్ల ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేశారు. గురువారం బ్రిటిష్ హై కమిషన్, ఇ &వై ప్రతినిధులతో ఆయన సచివాలయంలో భేటీ అయ్యారు. గ్లోబల్ సామర్థ్య కేంద్రాలను ఏర్పాటు చేయడంలో సహకరించాలని ఈ సందర్భంగా ఆయన వారిని కోరారు. వచ్చే 20 ఏళ్లకు సంబంధించి ప్రభుత్వ పాలన, పారిశ్రామిక రంగాల్లో కృత్రిమ మేధ వినియోగంపై ఒక రోడ్ మ్యాప్ ను రూపొందించాలని ఆయన సూచించారు. తెలంగాణా ప్రభుత్వం 200 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్న ఏఐసిటిలో బ్రిటిష్ హై కమిషన్, ఎర్నెస్ట్ సంస్థలు కీలక భాగస్వాములు కావాలని శ్రీధర్ బాబు అభిలషించారు. సైబర్ సెక్యూరిటీలో శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి హై కమిషన్ ముందుకు రావడం అభినందనీయమని మంత్రి కొనియాడారు. ఈ సమావేశంలో బ్రిటిష్ హై కమిషన్ కు చెందిన లారా బాల్డ్ విన్, ఎర్నెస్ట్ అండ్ యంగ్ ప్రతినిధులు వికాస్ అగర్వాల్, నవీన్ కౌల్, కిరణ్ వింజమూరి, రాష్ట్ర ఐటి విభాగం జాయింట్ డైరెక్టర్ వేణు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యం

### ఎమ్మెల్యే తూడి మేఘారెడి



**ప్రజాపక్షం/వనపర్తి ప్రతినిధి :** వనపర్తి నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని, మరో రెండు రోజుల్లో గుడిపల్లి రిజర్వాయర్ నుంచిసాగునీటి విడుదల చేస్తామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన గుడిపల్లి రిజర్వాయర్‌ను సందర్శించి పరిశీలించారు. ఇప్పటికే ఆల్మట్టి, నారాయణపూర్ గేట్లు ఎత్తడంతో జూరాల ప్రాజెక్టుకు నీటి తాకిడి భారీగా పెరిగిందని నేడో రేపో జూరాల గేట్లు ఎత్తిన అనంతరం గుడిపల్లి నుంచి సాగునీరు విడుదల అవుతుందని పేర్కొన్నారు. సాగునీటిపరంగా అన్నదాతలు ఎవరు ఆధైర్యపడొద్దని అవసరమైతే సొంత నిధులతో కెనాల్‌కు మరమ్మత్తు చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గుడిపల్లి రిజర్వాయర్ వద్ద ఉన్న సమస్యలకు సంబంధించి ప్రతిపాదనలు తయారు చేసి ఇవ్వాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రేవల్లి మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పర్వతాలు , మాజీ ఎంపీపీ సత్యశీలారెడ్డి, నాయకులు జయపాల్ రెడ్డి, అచ్యుతరామారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ నాయకులు ఇకనైనా మారాలి

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** బిఆర్‌ఎస్ నాయకులు ఇకనైనా మారండి అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ నుండి ప్రసారమైన రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమాన్ని హన్వాడ మండల కేంద్రంలోని టంకర రైతు వేదిక దగ్గర రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి టీవిలో వీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 5 గ్యారెంటీలతో పాటు అతి కష్టమైన అతి ముఖ్యమైన రైతు రుణమాఫీ గ్యారెంటీ అది కూడా అమలు చేయడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. బిఆర్‌ఎస్ నాయకులు ముఖ్యంగా కెటిఆర్, హరీష్ రావుకు మెదడు మోకాళ్లలోకి పోయిందని అందరికి తెలుసు అని ఆయన అన్నారు. ప్రభుత్వం వచ్చిన మొదటి రోజు నుంచే హామీలు అమలు ఎక్కడ ఎక్కడ అంటూ సన్నాయి రాగాలు తీసింద్ర అని, ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఒక్కొక్క హామీని అమలు చేసుకుంటూ పోతుందని ఆయన స్పష్టం చేశారు. ఏకాకాలంలో రెండు లక్షల రూపాయలు రుణమాఫీని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించి, మొదటి విడతను గురువారం నాడు అమలు చేసిందని ఆయన తెలిపారు. ఇంకా బిఆర్‌ఎస్ నాయకులు సొల్లు కబుర్లు చెప్పుకుంటూ పోతే ప్రజలే తరిమి వేసే రోజులు వస్తాయని ఆయన హెచ్చరించారు. బుద్ధి మార్చుకుని నిర్ణయాత్మకమైన ప్రతిపక్షంగా సలహాలు ఇవ్వండి అంతేకాని , ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ప్రయత్నం చేయకండి అంటూ హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మోహన్ రావు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, ఎన్‌పి వెంకటేశ్, అధికారులు, రైతులు తదితరులు ఉన్నారు.

**ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం**

ఆశావర్కర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆశావర్కర్ల సమస్యలపైన మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆశావర్కర్లు వినతిపత్రం అందించారు. ఆశా వర్కర్లు సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా ఒక సమావేశం ఏర్పాటు చేసి మీ సమస్యలను సిఎం దృష్టికి తీసుకుపోతానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు సాధన, యాదమ్మ, పద్మ, సౌజన్య, సునీత, భాగ్య, తదితరులు పాల్గొన్నారు.



## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి



**ప్రజాపక్షం/కల్వకుర్తి :** రైతన్నల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి అన్నారు. రూ. 2లక్షల రైతురుణమాఫీలో భాగంగా గురువారం మొదటివిడతలో లక్ష రూపాయలు మాఫీ చేయడం పట్ల కల్వకుర్తిలో ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి, రైతులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా మీదుగా పట్టణంలోని ప్రధాన కూడలిలో బైక్ ర్యాలీ నిర్వహించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం పాలమూరు చౌరస్తాలో సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా మండలపరిధిలోని ఎల్లికల్ గ్రామ రైతువేదిక వద్ద సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశచరిత్రలోనే 2లక్షల రుణమాఫీ చేయడం ఎంతోగొప్ప విషయమన్నారు. మాట ఇస్తే మడమతిప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. కార్యక్రమంలో టిపిసిసి అధికారప్రతినిధి బాలాజిసింగ్, నాయకులు బృంగికుమార్, విజయ్‌కుమార్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, జిల్లెల్ల రాములు, హరిదాస్, చంద్రకాంత్‌రెడ్డి, శేఖర్, సైదులుయాదవ్, కౌన్సిలర్లు గోరటిశ్రీను, రవీందర్, బాలునాయక్, రాజేష్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, సింహారెడ్డి, వ్యవసాయశాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైం మోసాల పట్ల అప్రమత్తం



**ప్రజాపక్షం/వనపర్తి టౌన్ :** జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా సైబర్ క్రైం డిఎస్పి రత్నం ఆధ్వర్యంలో గోపాలపేట మండలం ఎదుల గ్రామంలో రైతు వేదిక సైబర్ క్రైం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సైబర్ క్రైం అవర్నెస్ గురించి సైబర్ క్రైం డిఎస్‌పి రత్నం మా ట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ నేపథ్యంలో కొందరు సైబర్ నే రస్తులు ఎదో బ్యాంకు పేరిట వాట్సాప్ ప్రోఫైల్ బ్యాంకు పేరు, పిక్చర్, బ్యాంకు లోగోతో వాట్సాప్ లలో ఎపికె ఫైల్స్ పంపిస్తున్నారు. దీన్ని మనం ఒకే చేస్తే మన వా ట్సాప్ వాళ్ల కంట్రోల్‌కి వెళ్లిపోతుంది. అం తేకాకుండా మన కాంట్రాక్ట్స్‌లో ఉన్న ప్రతి ఒక్కరికి మెసెజ్ వెళ్లనుంది. దీని ద్వారా సైబర్ నేరస్తులు మన గుగుల్ పే, ఫోన్ పే, యూపిఐ డబ్బులు దోచేస్తున్నారు. ట్రేం డింగ్‌లో ఉన్న టాఫిక్ ద్వారా ఏపికె ఫైల్స్ పంపి డబ్బులు కొట్టేస్తున్నారు. ఏదైనా ఏపికె ఫైల్స్ వస్తే మీరు ఏ పరిస్థితిలో ఓపెన్ చే యకూడదని, మీ వాట్సాప్ పని చేయకుం టే వెంటనే రిఇన్‌స్టాల్ చేసి రిపోర్ట్ ఆప్షన్ లో రిపోర్ట్ చేయండి, ఎవరైనా ఏదైనా నేరానికి గురి అయితే వెంటనే ఎలాంటి ఆల స్యం చేయకుండా 1930కి కాల్ చేయండి లేదా వెబ్‌సైట్‌లో రిపోర్ట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్‌పేట ఎస్‌ఐ హ రిప్రసాద్, సైబర్ క్రైం కానిస్టేబుల్ విజయ్ , సిబ్బంది పాల్గొన్నారు.

## అకౌంట్లోకి లక్ష రూపాయల మాఫీ రుణం



**ప్రజాపక్షం/వీపనగండ్ల :** రైతు రుణమాఫి దేశంలోనే సువర్ణ అక్షరాలతో లిఖించబడే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య, వనపర్తి జిల్లా ఎంపిటిసిల ఫోరం మాజీ అధ్యక్షులు ఇంద్రకంటి వెంకటేష్, మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు ఎత్తం కృష్ణయ్య, నారాయణరెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు రుణ మాఫి అమలుపై హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ శ్రేణులు మండల కేంద్రమైన వీపనగండ్లలో సంబరాలు నిర్వహించారు. అనంతరం ఎడ్ల బండ్లపై ఊరేగింపుగా చౌరస్తా వద్ద సీఎం రేవంత్ రెడ్డి , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి చిత్రపటాలకు క్షిరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాన్‌గల్ సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గంగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, రఘునాథరెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి, నాయకులు నక్క విష్ణు, బస్వరాజ్ గౌడ్ , నరేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, గోపి, వెంకటయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.



**వెల్దండ :** ఎన్నికల ప్రచారంలో అధికారంలోకి వస్తే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించి చేసివచ్చిన తర్వాత రెండు లక్షల రుణమాఫీ రైతుల ఖాతాలో జమ చేసిన సందర్భంగా శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోతిలాల్‌నాయక్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండలకాంగ్రెస్‌పార్టీ నాయకులు భూపతిరెడ్డి, మట్టవెంకటయ్యగౌడ్, పుల్లారావు, పర్వత్ రెడ్డి, ఆలీ, నారాయణ, వెంకటయ్య, రమేష్, శేఖర్, పంతునాయక్, పద్యనాయక్ పాల్గొన్నారు.



**మహమ్మదాబాద్ :** రాష్ట్ర వ్యాప్తంగా రైతు రుణమాఫీ సంబరాలను ఆయా గ్రామాల రైతు వేదికలలో జరుపుకుంటున్న సందర్భంగా మహమ్మదాబాద్ మండల కేంద్రంలో కూడా రైతు వేదికలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి రైతు రుణమాఫీ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే.ఎమ్ నారాయణ మాట్లాడుతూ ఇచ్చిన మాటని తప్పని నైజం కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఉంది. కాబట్టి మొదటి విడతగా ఒక లక్ష వరకు రుణాలను మాఫీ చేశారు. పంద్రాగస్టు లోపు రెండోవిడతగా రెండు లక్షల రుణమాఫీని కచ్చితంగా చేస్తాడు. ఈ కార్యక్రమంలో మాజీ పిఏసిఎస్ చైర్మన్ కమతం శ్రీనివాస్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు కమతం ప్రదీప్ కుమార్ రెడ్డి, కమతం రాజేందర్ రెడ్డి ఎంపీపీ శాంతి రంగ్యా, మాజీ వైస్ ఎంపీపీ రాధారెడ్డి, ఎంపీటీసీ గూళ్ల చెన్నయ్య, కోఆప్షన్ సలీం, యువ నాయకులు సాయికుమార్ రెడ్డి, విష్ణువర్దన్ రెడ్డి, భరత్, జునైద్, బాబా తదితరులు ఉన్నారు.

**జడ్చర్ల:** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చి రైతు రుణమాఫీ చేసినందుకు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. గురువారం నాడు జడ్చర్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పెద్ద ఎత్తున పటాకులు కాల్చి నినాదాలు చేస్తూ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే రైతు రుణమాఫీ విడతల వారీగా చేస్తున్నారని సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల రుణమాఫీ జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిత్యానందం రవిశంకర్, భాస్కర్ రెడ్డి, కాజా మినాజ్ , కింగ్ ఖాజా మహిళా నేతలు సుగుణమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





**పెబ్బేరు :** పట్టణ కేంద్రంలో సుభాష్ చౌరస్తా టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్రాములు యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయ వర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం అని ఎన్నికల హామీలలో ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి లక్ష లోపు ఉన్న రైతులకు నేరుగా తమ అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని, లక్ష యాభై వేల రూపాయల వరకు ఈ నెల చివరి వరకు చేసి వచ్చే నెల మొదటి వారానికి రెండు లలక్షల రుణమాఫికి పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ్ వర్ధన్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు వెంకట్రాములు యాదవ్ , సింగిల్‌విండో చైర్మన్ గౌని కోదండరామిరెడ్డి, తోమాలపల్లి కృపాకర్ రెడ్డి, రాంపురంం సహదేవుడు, మాజీ ఎంపిటీసీ సభ్యులు మన్యం, వెంకటరత్నం నాయుడు, అయ్యవారిపల్లి ఆశన్న నాయుడు, బునాదిపురం నరేందర్ , బునాదిపురం విజయ్ గౌడ్ , రాజశేఖర్ గౌడ్ , పబ్బా విజయవర్ధన్ గౌడ్ , బాల్ రెడ్డి, కొత్తూరు శ్రీనివాస్‌రెడ్డి, రామన్‌గౌడ్ , రణధీర్ రెడ్డి, గోవింద్ ,కోళ్ల భారత్‌కుమార్ , రాజగౌడ్ , శ్రీను, గంధం అంజి, నరేష్ , శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**శ్రీరంగాపురం :** మండల కేంద్రంలో గురువారం రైతులతో కలిసి రైతు వేదికలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ దృశ్యాలను జిల్లా ఇంచార్జీ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ , పీసీసీ డెలిగేట్ , మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తైలం శంకర్ ప్రసాద్ రైతులతో కలిసి వీక్షించారు. రైతు వేదికకు విచ్చేసిన ఇంచార్జీ కలెక్టర్ సంచిత్ గాంగ్వార్‌ను గౌరవప్రదంగా శాలువాతో సత్కరించి రైతుల తరపున తైలం శంకర్ ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో ప్రభుత్వం రైతు రుణమాఫీ చేసి రైతుకు రుణ విముక్తి కలిగించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల రైతులు శ్రీరంగాపురం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, ఆశన్న, పెద్ద ఎత్తున రైతులు, అధికారులు పాల్గొన్నారు.



**నర్వ:** కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు రెండు లక్షల రుణమాఫీలో భాగంగా నేడు లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేసినందుకు నర్వ మండల కాంగ్రెస్ పార్టీ తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కల్లు గీ త రాష్ట్ర అధ్యక్షులు నాగరాజు గౌడ్, జి.గోపాల్ రెడ్డి, మం డల అధ్యక్షులు చెన్నయ్య సాగర్, జగన్‌రెడ్డి, కృష్ణరెడ్డి, ఎం. రవీందర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి కిరణ్ ప్రకాశ్ రెడ్డి, ఎస్.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అర్హులైన రైతుల అకౌంట్లో రుణమాఫీ

### కలెక్టర్ బదావత్‌సంతోష్



**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్ ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ పథకం అమలుపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాలులో గురువారం బ్యాంకర్లు, వ్యవసాయశాఖ అధికారులతో జిల్లా కలెక్టర్‌బదావత్ సంతోష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2018 డిసెంబర్ 12వ తేదిన ఆ తర్వాత మంజూరైన రెనివల్ అయిన రుణాలకు 09.12.2023 తేది నాటికి 2 లక్షల రూపాయలు బకాయి ఉన్న పంట రుణాలకు ఆగస్టు 15లోగా రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నాగర్‌కర్నూల్ జిల్లాలోని అర్హులైన రైతులందరికి రూ.లక్షలోపు రుణాలు 46,780 రైతులకు మాఫీచేయనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం అందించే రుణమాఫీ డబ్బులను నేరుగా లబ్దిదారుడైన అకౌంట్‌లోకి డబ్బులు విడుదలచేయాలని సూచించారు. వ్యవసాయశాఖ అధికారులు తమ మండలాల పరిధిలోని కార్యాలయాల్లో ప్రత్యేక ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేయాలని రుణమాఫీ అందని రైతులు ఫిర్యాదుకేంద్రాలకు వస్తే వాటికిగల కారణాలను తెలియపర్చి వారి సమస్యలను 30రోజుల్లో పరిష్కరించి వారికి రుణమాఫీ అందేలా కృషి చేయాల్సిన బాద్యత మండల వ్యవసాయశాఖ అధికారుల పైనే ఉందని తెలిపారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి చంద్రశేఖర్, లీడ్‌బ్యాంక్‌మేనేజర్ శ్రీనివాసులు, బ్యాంకు అధికారులు, వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

## వికారాబాద్ డిపో మేనేజర్‌గా అరుణ



**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ డిపో మేనేజర్‌గా అరుణ పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ వీధులు నిర్వహించిన భాక్ష నాయక్ ఉప్పల్ స్టోర్స్‌కి బదిలీపై వెల్లరు. బస్ భవన్‌నుండి ప్రమోషన్ తో వికారాబాద్ డిపోకు బదిలిపై రావడం జరగింది అని తోలిపారు. మాట్లాడుతూ ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడంలో నావంతు పూర్తి బాధ్యతగా చూసుకుంటానని ,ప్రతి ఉద్యోగి కి ఎల్లవేళలా నా సహకరం ఉంటుందని ,అందరం టీమ్‌వర్క్‌తో పని చేసి డిపో అభివృద్ధికి కృషి చేద్దం అని అన్నారు.

## నేడు ఎంపి కొండకు పౌరసన్మానం



**ప్రజాపక్షం/తాండూరు :** చేవెళ్ళ పార్లమెంట్ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి తాండూరు పట్టణంలో పౌర సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు బిజేపి నాయకులు నాగాం మల్లేశం, రాష్ట్ర నాయకులు రమేష్‌కుమార్ తెలిపారు. బిజెపి పట్టణ శాఖ ఆద్వర్యాన శుక్రవారం తాండూరు పట్టణంలో ఎంపి విశ్వేశ్వర్‌రెడ్డి పౌర సన్మానం చేయనున్నారు. ఇట్టి కార్యక్రమాన్ని సాయిపూర్‌లోని తులసి గార్డన్‌లో ఏర్పాటు చేశారు. కావున బిజేపి రాష్ట్ర నాయకులు,జిల్లా, మండల నాయకులు, కౌన్సిలర్‌లు, శక్తి కేంద్ర ఇంచార్జీలు, బిజేపి అభిమానులు, భూత్ అధ్యక్షులు, కుల సంఘాల పెద్దలు, అసోసియేషన్ సభ్యులు, కార్యకర్తలు పెద్దఎత్తున హజరు కావలేనని కోరారు.

## అక్రమంగా నిర్మించిన షెడ్డు కూల్చివేత



**ప్రజాపక్షం/శామీర్‌పేట:** అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని తూంకుంట మున్సి పల్ కమిషనర్ ఆర్ వెంకటగోపాల్ హెచ్చరించారు. గురువారం తూంకుంట మున్సిపాలిటిలోని ఎంఎం రెడ్డి కాలనీలో రోడ్డుపై అక్రమంగా నిర్మించిన షెడ్డును కూల్చివేతలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా నిర్మించిన షెడ్డును తొలగించాలని గతంలో కాలనీ ప్రజలకు నోటీసులు జారీ చేశామని చెప్పారు. అయినా వారు అధికారుల మాటలను పెడ చెవిన పెట్టారని రెం డు దఫాలుగా కాలనీ ప్రజలు కోరిన సమయం ఇవ్వడం జరిగిందన్నారు. షెడ్డును తొలగించడంలో జాప్యం చేసినందున డిస్ట్రిక్ టాస్క్‌ఫోర్స్ టీమ్, పోలీసుల సహయంతో అక్రమ షెడ్డును తొలగించామని చెప్పారు. ప్రజలకు ఉపయోగపడే రోడ్లలో ఏలాంటి నిర్మాణాలు చేపట్టిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రైవర్ చెంప చెల్లుమనిపించిన ఎస్ఐ

- సోషల్ మీడియాలో వీడియో వైరల్



**ప్రజాపక్షం/దుండిగల్ :** లారీ డ్రైవర్ చెంప చెల్లుమనిపించిన సంఘటన గండిమైసమ్మ చౌరస్తాలో గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గండిమైసమ్మ చౌరస్తాలో సాంకేతిక సమస్యతో ఓ లారీ డ్రైవర్ నో పార్కింగ్ స్థలంలో లారీని ఆపాడు. పార్కింగ్ స్థలంలో లారీ ఆగి ఉండటాన్ని గమ నించిన జీడిమెట్ల ట్రాఫిక్ ఎస్ఐ యాదగిరి లారీ డ్రైవర్‌ను పిలిచి బూతులు తిడుతూ చెయి చేసుకుంటున్న వీడియోలు చక్కర్లు కొట్టడంతో తప్పు చేస్తే చలాన్లు వేయాలి గాని బూతులు తిడుతూ కొట్టడం ఏమిటని పోలీసుల తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొందరి పోలీసుల ప్రవర్తన వలన పోలీస్ డిపార్ట్‌మెంట్‌కే మచ్చ వస్తుందని అంటున్నారు. ఫ్రెండ్లీ పోలీస్ అన్న పదానికి అర్థం లేకుండా పోయిందని ఇలాంటి వారిపై ఉన్నతాధి కారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ వినిపిస్తున్నాయి.

## ఐటిఐలో అడ్మిషన్‌లకు గడువు పెంపు

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** శామీర్‌పేటలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ ఐటిఐ కళాశాలలోని 2024 విద్యాసంవత్సరానికి గాను రెండవ విడత ప్రవేశాలకు ధరఖాస్తులను స్వీకరించుటకు గడువు తేదిని 21 వరకు పొడిగించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ లలిత గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, కోఫా, కంప్యూటర్ ఆపరేటర్ ఆండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ ట్రేడ్‌లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పదవతరగతి పాసై ఆసక్తి గల విద్యార్థులు ఈనెల జూలై 21వ తేది వరకు www.iti.telangana.in వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తులను చేసుకోవచ్చని ఆ ప్రకటనలో సూచించారు.

## బస్సువస్తేనే.. స్కూల్‌కు వెళ్తాం ...!

- కడ కార్యాలయంలో వినతి పత్రం అందజేత



**ప్రజాపక్షం/కొడంగల్ :** మా ఊరికి బస్సు వస్తేనే స్కూల్‌కు వెళ్తామని విద్యార్థులు ఆందోళన చేస్తు గురువారం కడ కార్యాలయంలో పలు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. బోంరాస్‌పేట మండల పరిధిలోని ఎన్కెపల్లి గ్రామం నుంచి నిత్యం 70 మంది విద్యార్థులు కొడంగల్ పట్టణానికి చదువు కోవడానికి ప్రైవేట్ వాహనాలలో కొంత మంది, కాలినడకన మరికొంత మంది రాకపోకలు సాగిస్తుంటారు. అయితే గతంలో పరిగి డిపోకు చెందిన ఆర్‌టీసీ బస్సు ఉదయం, సాయంత్రం వేళల్లో వస్తుండేదని ప్రస్తుతం బస్సు రాకపోవడంతో విద్యార్థులకు గ్రామస్థులకు తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదని వాపోతున్నారు. ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించడం వల్ల జరిగే ప్రమాదాలకు జీవితాలను నాశనం చేసుకోవాల్సిన దుస్థితి దాపురించిందని వాపోయారు. ఎన్కెపల్లి గ్రామం నుంచి కొడంగల్‌కు దాదాపు 5 కిలో మీటర్ల మేర నడవాల్సిన వస్తుందని లేని పక్షంలో నెలకు 1000 రూపాయలు ప్రైవేట్ వాహనాలకు కిరాయి చెల్లించాల్సిన పరిస్థుతులున్నాయన్నారు. ముఖ్యమంత్రి స్పందించి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని వినతిలో పేర్కొన్నారు. లేని పక్షంలో చదువులు మానేసి ఇంట్లో వంటలు చేసుకుంటామని విద్యార్థులు కన్నీరు పెడుతు తమ అవేదనను వెల్లబుచ్చారు. గ్రామస్థులు, విద్యార్థులు తల్లీదండ్రులు తదితరులున్నారు.

## సంతానలేమి పట్ల ప్రజల్లో అవగాహన పెరగాలి



**ప్రజాపక్షం / హైదరాబాద్ :** సంతానలేమి పట్ల ప్రజల్లో అవగాహనా పెరగాల్సిన అవసరం ఉందని ఫెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ జ్యోతి సి.బుడి అన్నారు. సంతానలేమిని ఎదుర్కొంటున్న వారి పట్ల అవగాహనను, మద్దతును పెంపొందించడానికి నిబద్ధతతో పనిచేస్తున్నామన్నారు. హైదరాబాద్ ఫెర్టీ 9 ప్రపంచ ఐవిఎఫ్ దినోత్సవం కోసం ప్రత్యేక అవగాహన ప్రచారాన్ని ప్రారంభించింది. బుధవారం హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో ''టుగెథెర్ ఇన్ ఐవిఎఫ్'' ప్రచార లోగోను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ జ్యోతి సి.బుడి మాట్లాడుతూ వీధి నాటకాలు, ఇతర కార్యకలాపాల ద్వారా రెండు తెలుగు రాష్ట్రాలలో వంధ్యత్వం ఐవిఎఫ్ చికిత్సల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి విస్తృత స్థాయి అవగాహన ప్రచారాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వంధ్యత్వంతో బాధపడుతున్న వారికి 'మ్యూజిక్ ఆఫ్ హోప్' పేరుతో ఫెర్టీ9 ట్యూన్‌ను పరిచయం చేస్తున్నామన్నారు. ధర్మి థియేటర్ అకాడమీతో భాగస్వామ్యం : ఫెర్టీ9 ఎపి, తెలంగాణ అంతటా 16 ప్రదేశాలలో వీధి నాటకాలను నిర్వహించడానికి ధర్మి థియేటర్ అకాడమీతో భాగస్వామ్యం కలిగి ఉందన్నారు. రోహిత్ రాజ్ ఆకుల దర్శకత్వం వహించిన ఈ నాటకాలు, వంధ్యత్వంపై వెలుగునిచ్చేందుకు, ఐవిఎఫ్‌తో సంబంధం ఉన్న కళంకాన్ని తొలగించడానికి నిజ జీవిత పరిస్థితులను వర్ణిస్తాయని ఆమె వివరించారు.

# రైతులకు రుణమాఫీ చేరేలా చర్యలు

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :** రైతు రుణ మాఫీపై గురువారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ ,పరిగి ఎమ్మెల్యేరాంమోహన్‌రెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్‌తో కలిసి బ్యాంకర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట వ్యాప్తంగా తొలి విడుతగా వేల కోట్ల రుణమాఫీ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 46,633 మంది రైతులకు 256.26 కోట్లు రైతులకు రుణ మాఫీ లభించనుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న రైతులకు ఎలాటి ఇబ్బందులు పెట్ట కుండ వారి కాతాలో జమ అయిన రుణామాఫీ రూపాయలను నేరుగా రైతులకే అందేటట్లు చూడాలన్నారు. రైతులకు సంబంధించిన 1బి అధార్ కార్డు, భూమికి సంబంధించిన పాస్ పుస్తకం తదితర డాక్యమెన్స్ తీసుకొని రెన్యూవల్ కోసం బ్యాంకుకు రావాల్సి ఉంటుందని తెలిపారు. లిస్టులో రైతుల పేర్లు లేని యెడల జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు రుణమాఫీ సహయ కేంద్రం టోల్ ఫ్రీ నెంబర్‌లకు 9989291049,9000470989 సంపదించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎల్‌డిఎం యాదగిరి, ఎస్‌బిఐ రిజినల్ మేనేజర్ పల్లం రాజు తదితరులు పాల్గొన్నారు.



### మేడ్చల్ జిల్లాలో రూ.12 కోట్ల 53 లక్షలు రుణమాఫీ : కలెక్టర్ గౌతం

**మేడ్చల్ ప్రతినిధి:** ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణ మాఫీ పథకం కింద మేడ్చల్ జిల్లాలో మొదటి విడతగా 2667 మంది రైతు కుటుంబాలకు రూ.12 కోట్ల 53 లక్షలు రుణ మాఫీ జరిగిందని జిల్లా కలెక్టర్ గౌతం తెలిపారు. 12 డిసెంబరు 2018 తేదీన తర్వాత మంజూరైన లేక రెన్యువల్ అయిన పంట రుణాలకు, 9 డిసెంబరు 2023 నాటికి బకాయి ఉన్న పంట రుణాలు తీసుకొన్న రైతులకు ఈ పథకం వర్తిస్తోందని తెలిపారు.గురువారం విసి మీటింగ్ హాల్‌లో వ్యవసాయ, బ్యాంక్, డిసిసి బ్యాంక్, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల బ్యాంక్ అధికారులతో ఆయన రైతు రుణమాఫీ పథకంపై తీసుకోవాల్సిన చర్యలపై సమావేశం నిర్వహించారు. రైతు రుణ మాఫీ కింద ఎవరికైనా సందేహాలు ఉంటే జిల్లాలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్‌లో ఉండే అధికారులను సంప్రదించ వచ్చన్నారు. రుణ మాఫీ కోసం వచ్చే రైతులకు పూర్తిగా సహకరిస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరైన అవగాహన కల్పించాలన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి రేఖ మేరి, ఎల్‌డి ఎం శ్రీనివాసులు, బ్యాంకు మేనేజర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## జిహెచ్‌ఎంసి ఆల్వాల్ సర్కిల్‌లో సిబ్బంది నిర్లక్ష్యం



### ఎఐటియుసి

**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి:** జిహెచ్‌ఎంసి ఆల్వాల్ సర్కిల్ పరిధిలో పని చేసే పర్మినెంట్ కార్మికుల వేతనాల నుండి జిపిఎస్, ఎల్ఐసి, సిపిఎస్‌కు చెందిన నిధులను సంబంధిత కార్యాలయాలకు పం పటంలో కార్యాలయంలో విధులు నిర్వహించే సిబ్బంది నిర్లక్ష్యంతో వ్యవహరించి జమ చేయలేదని. ఈ విషయంలో వెంటనే తగు చర్యలు తీసుకొని వెంటనే జమ చేయాలని ఏఐటియుసి మున్సిపల్ రాష్ట్ర కార్యదర్శి కె.ఏసురత్నం సర్కిల్ ఎంఎంసికి గురువారం వినతి పత్రం సమర్పించారు. ఈ విషయంలో ఉన్నతాధికారుల పర్యవేక్షణా లోపం సైతం స్పష్టంగా కనపడుతోందన్నారు. అదే విధంగా సర్కిల్‌లో పని చేసే ఎన్ఎంఆర్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేసారు. వెంటనే కార్యాలయంలో డబ్బులు జమ చేయటంలో నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై తగు చర్యలు తీసుకొని పునరావృతం కాకుండా చూడాలని, సమస్యల పరిష్కారానికి గాను అవసరమైతే తాము ఆందోళనలు చేస్తామన్నారు. ఎఐటియుసి నేతలు రాజు, టి.సురేష్, విజయ బాల మణి తదితరులు ఆయన వెంట ఉన్నారు.

## కార్మికుల సమస్యను పరిష్కరించాలి



**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ మున్సిపల్ కార్మికుల ఒక్క పూట డ్యూటీ పెట్టాలని పెండింగ్ సంబంధించిన రెండు సంవత్సరానికి సంబంధించిన యూనిఫమ్స్ ,సబ్బులు నూనెలు బూట్లు , పెండింగ్ జీతాలను వెంటనే మంజురు చేయాలన్నారు. అదే విధంగా డ్యూటీ నగదును కట్ చేస్తూ, లంచం ఇవ్వాలని వేధిస్తున్న హెల్త్ ఇన్‌స్పెక్టర్ ఏసు దాసును విధుల నుండి తొలగించాలని గురువారంకలెక్టర్ కార్యాలయం ముందు సిఐటియ అధ్యక్షులు మహిపాల్ అధ్వర్యంలో దర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వికారాబాద్ మున్సిపల్ కార్మికులకు రెండు పూటలు డ్యూటీ పెట్టాడం వల్ల తినడానికి ఇంటికి పోయిరవడానికి టాన్ పోర్టు ఇబ్బందులకు గురిఅవుతున్నమని తెలిపారు. ఆరు నెలలనుండి కార్మికులను వేదిస్తున్న హెల్త్ ఇన్స్ప్క్టర్ ఎసుదాస్ పైన అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్‌కు పిర్యాదు చేశారు. పెండింగ్‌లో ఉన్న కార్మికుల జీతలను ,ప్రమధ భిమా 20లక్షలు ఇవ్వాలని విజ్ఞాప్తి చేశారు. కార్మికులను వేదిస్తున్న అధికరులను విదులను నుండి తోలగించాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో శంకర్ ,జ్యోతి , లక్ష్మి మ్మ, బంధమ్మ,రాములు ,అనంతయ్య, శంకరమ్మ , నిలమ్మ, అనంతమ్మ ,సాయి, విజయ్ ,శ్రీను తదితరులు పాల్గోన్నారు.

# రైతు వేదికలో రుణమాఫీ సంబరాలు







* జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు రత్నారెడ్డి

**ప్రజాపక్షం/బంట్వారం :** ఏక కాలంలో 2 లక్షల రుణ మాఫీ మాటలను నిలబెట్టుకున్నందుకు బంట్వారం మండల కేంద్రంలో ఉన్న రైతు వేదికలో గురువారం వికారాబాద్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు రత్నారెడ్డి ఆధ్వర్యంలోముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,శాసన సభాపతి స్థానిక ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కూమార్ చిత్ర పటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. సందర్భంగా రత్నారెడ్డి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ ప్రవీన్ కూమార్, మండల వ్యవసాయ అధికారి సంధ్య, ఎంపిఓ విజయ్‌కూమార్, పిఏసిఏస్ అధ్యక్షులురాం చంద్ర రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వేంకటేశం, వర్కింగ్ కమిటి అధ్యక్షులు సుదర్శన్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు నర్సిములు, అయా గ్రామాల రైతులు తదితరులు ఉన్నారు.

### రైతు రుణమాఫీ చరిత్రాత్మకం

మల్లెపూల శ్రీకాంత్‌యాదవ్

**జవహర్‌నగర్:** దేశ చరిత్రలో రైతు రుణమాఫీ చరిత్రాత్మకమైనదని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతే రాజుగా పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రూ.2లక్షల రైతు రుణమాఫీ చేయడంతో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్‌యాదవ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో గురువారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేయర్ శాంతి, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, కార్పొ రేటర్లు, మాజీ సర్పంచ్ శంకర్‌గౌడ్, సదానందం, యువజన విభాగం అధ్యక్షుడు మాట్ల వినయ్ కుమార్, ఎర్రగుడ్ల వెంకటేశ్వర్లు, అనంతలక్ష్మి, పాల్గొన్నారు.

**వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ మున్సి పల్‌లో పట్టణ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి అధ్వర్యంలో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి, స్పీకర్ ప్రసాద్‌కుమార్ చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం లక్ష మాఫీ చేశారని దీంతో రైతులందరూ సంతోషంగా ఉన్నట్లు తెలిపారు.వికారాబాద్ మం డల అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి , మజీ మున్సిపల్ చైర్మన్ సత్య నారయణ, కిషన్‌నాయక్ , పట్లోళ్ల మహిపల్‌రెడ్డి ,గాంగ రాజు ,మల్లేషం , నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

**మేడ్చల్ ప్రతినిధి:** రైతు రుణ మాఫీ పథకం కింద గురువారం నిధులు విడుదల చేసిన దరిమిలా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ గౌతం సమక్షంలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా రైతులు సంబురాలు జరుపుకొన్నారు. శామీర్‌పేట మండలంలోని ఆలియాబాద్ గ్రామంలోని మార్కెట్ కమిటీలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ స్క్రీన్‌లపై సిఎం నేరుగా రైతులతో ముచ్చటించారు. ఎవరికైనా తమ రుణాలు మాఫీ కాలేదని బాధ పడే అవసరం లేదని, రెండవ, మూడవ విడతల్లో అర్హత ఉన్న ప్రతి ఒక్క రైతుకు రుణాన్ని మాఫీ చేస్తుందని, ఈ విషయంలో ఎలాంటి సందేహాలు ఉన్నా వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.

**మల్కాజిగిరి:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నిటిని నెరవేర్చటం ద్వారా ప్రజల మన్ననలను పొందుతోందని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. ప్రభుత్వం మొదటి విడతగా రైతు రుణాలను మాఫీ చేసిన సందర్భంగా మల్కాజిగిరి చౌరాస్తాలో కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, జీవన్‌రెడ్డి, శ్రీనివాస్, కొండ గౌడ్, నరేందర్‌గౌడ్, సంపత్‌గౌడ్, చరణ్‌జిత్ గౌడ్, మాల నాగరాజు, సత్యమూర్తి బాబు, సిఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు.

**దుండిగల్ :** రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసిన ఘనత సిఎం రేవం త్‌రెడ్డికే దక్కుతుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి అన్నారు. గురువారం దుండిగల్‌లో సిఎం రేవంత్‌రెడ్డికి క్షీరాభిషేకం చేశారు. ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు బొంగు నూరి శ్రీనివాస్‌రెడ్డి, దుండిగల్ మున్సిపల్ అధ్యక్షుడు నవీన్‌రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సదా నందం, బౌరంపేట మాజి సర్పంచ్ మిద్దెల యాదిరెడ్డి, బహదూర్‌పల్లి మాజి సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

**శామీర్‌పేట :** రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణ మాఫీ చేసిన ఘనత సిఎం రేవంత్‌రెడ్డికే దక్కిందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం మూడుచింతలపల్లి మండల రైతువేదికలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎం రేవంత్‌రెడ్డి ప్రసంగాన్ని వినిపించారు. ఈ కార్యక్రమంలో ఏవో కృష్ణ వేణి, తహశీల్దార్ వెంకటనర్సింహారెడ్డి, ఎంపి డివో వత్సలాదేవి, మాజి వైస్ ఎంపిపి మంద శ్రీనివా స్‌రెడ్డి, మండల ప్రసిడెంట్ బొమ్మలపల్లి నర్సింహ యాదవ్, కాంగ్రెస్ నాయకులు వంగ లక్ష్మారెడ్డి, మహేందర్‌రెడ్డి, జైపాల్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, అఖిలేష్ రెడ్డి పాల్గొన్నారు.

**తాండూరు :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫి చేయడంపై తాం దూరు లోరైతులు, కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. గురువారం తాండూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రుణమాఫి సంరాలలో ఎంఎల్‌ఏ మనోహర్‌రెడ్డి పాల్గోన్నారు. ప్రజా భవన్ కార్యాలయం నుండి తాండూరు పట్టణంలోని పలు వీదుల గుండా భారి బైక్ ర్యాలీని నిర్వహించి అంబేద్కర్ చౌక్ చేరుకున్నారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి ఎంఎల్‌ఏ మనోహర్‌రెడ్డి క్షీరాభిషేకం చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న పరిమళ్, సీనియర్ నాయకులు ఉత్తమ్‌చంద్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మురళీకృష్ణగౌడ్, పట్టణ పార్టీ అధ్యక్షులు హబీబ్‌లాల, కౌన్సిలర్‌లు ప్రభాకర్‌గౌడ్, ప్రవీణ్‌గౌడ్, రాము, బొంబినా, కాంగ్రెస్ నాయకులు పాల్గోన్నారు.

**కొడంగల్ :** తెలంగాణ ప్రభుత్వం రైతు రుణమాఫి చేయడంతో ముఖ్యమంత్రి ఇలాకలో కాంగ్రెస్ పార్టీ నాయకుల సంబరాలు అంబరాన్నంటాయి. గురువారం కొడంగల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మండల పార్టీ అధ్యక్షుడు నందారం ప్రశాంత్ సమక్షంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలాలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలా భిషేకం చేసి అభిమానాన్ని చాటుతు బాణాసంచాలు కాలుస్తూ అభిమానాన్ని చాటారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మెన్ కట్కం శివకుమార్, కొడంగల్ మున్సిపల్ 3వ వార్డు కౌన్సిలర్ శంకర్ నాయక్,టీపీసీసీ సభ్యులు మహ్మద్ యూసుప్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణంరాజు, పట్టణ అధ్యక్షుడు నయ్యూం, వర్కింగ్ ప్రెసిడెంట్ ధాము, ఆయా గ్రామాల తాజా మాజీ సర్పంచ్‌లు పార్టీల నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గోన్నారు.





## అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు



**ప్రజాపక్షం/నాగారం :** అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ అధికారులు అన్నారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మించిన రాంపల్లిలో 5 షెడ్లు,ఒక బిల్డింగ్,నాగారంలో ఒక షెడ్‌ను టౌన్ ప్లానింగ్ అధికారులు పోలీస్ అధికారుల సహాయంతో కూల్చి వేశారు. ఇంటి నిర్మాణాలు చేయాలనుకుంటే మున్సిపల్ నుండి పర్మిషన్ తీసుకోవాలని,లేని యేడల అనుమతులు లేకుండా ఎవరైనా ఇంటి నిర్మాణాలు చేపడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిపిఎస్, పోలీస్ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మేయర్‌ను కలిసిన శ్రీకాంత్‌యాదవ్



**ప్రజాపక్షం/జవహర్‌నగర్:** బోడుప్పల్ నగర మేయర్‌గా బాధ్యతలు స్వీకరించిన అజయ్‌యాదవ్‌ను ఆయన నివాసంలో గురువారం జవహర్‌నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్‌యాదవ్ కలిసి శాలువాతో సన్మానించి మొక్కను అందజేశారు. మేయర్ అజయ్‌యాదవ్ బోడుప్పల్ నగరాన్ని ప్రగతిపథంలోకి తీసుకెళ్ళి ప్రజలకు సుపరిపాలన అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు



**ప్రజాపక్షం/నాగారం :** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సెరినిటీ పాఠశాలలో 10వ తరగతిలో 10/10, 9.8/10,9.7/10 అత్యుత్తమ గ్రేడులు సాధించిన విద్యార్థిని,విద్యార్థులకు దమ్మాయిగూడ శ్రీశారదాంబ బ్రహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రోత్సహం పూర్వకంగా నగదు, మెమెం టోలు, పుస్తకాలు అందజేసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో శ్రీ శారదాంబ సంక్షేమ సంఘం అధ్యక్షులు జయంతి రామకృష్ణ, ముఖ్య కార్యదర్శి కాజా గంగాధరరావు, సెరినిటీ పాఠశాల కరస్పాండెంట్ నోముల జంగిరెడ్డి,ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ ఆఫ్ డిజైన్ ఇన్నోవేషన్ ప్రారంభం

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** హైదరాబాద్‌లో మహీంద్రా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో గురువారం స్కూల్ ఆఫ్ డిజైన్ ఇన్నోవేషను ప్రారంభించినట్లు వెల్లడించింది. పినిన్‌ఫరినా డిజైన్ అకాడమీ, టొరినో, ఇటలీ, షెనోయ్ ఇన్నోవేషన్ స్టూడియో ఐడిసి ఐఐటీబీ తో స్కూల్ ఆఫ్ డిజైన్ ఇన్నోవేషన్ భాగస్వామ్యంతో స్కూల్ ఆఫ్ డిజైన్ ఇన్నోవేషను ప్రారంభించినట్లు మహీంద్రా యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్ డాక్టర్ యాజులు మేదూరి తెలిపారు. మొదటి అకడమిక్ సెషన్ 15 ఆగస్టు 2024న బ్యాచిలర్స్ ప్రోగ్రామ్ ఇన్ డిజైన్‌తో ప్రారంభమవుతుందని ఆయన వెల్లడించారు.'భారతదేశం తన ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాన్ని సాధించే దిశలో భాగంగా విద్యలో శ్రేష్ఠత, ఆవిష్కరణల వైపు మహీంద్రా విశ్వవిద్యాలయం తన ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని స్కూల్ ఆఫ్ డిజైన్ సూచిస్తుందని తెలిపారు. డిజైన్ , శిక్షణకు అసక్తిగల10+2 విద్యార్థులు అర్హులని, ఈ స్కూల్ మొదటి బ్యాచ్‌కు ఏటా రూ. 1 లక్షకు సమానంగా 25 శాతంఛాన్సలర్ స్కాలర్‌షిప్‌ను అందితుందని చెప్పారు.

## సిఎం విడియో కాన్ఫరెన్స్‌లో ఎంఎల్ఎ మనోహర్‌రెడ్డి

**ప్రజాపక్షం/తాండూరు:** రైతు రుణమాఫి సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించిన విడియో కాన్ఫరెన్స్‌లో తాండూరు ఎంఎల్ఏ బుయ్యని మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు. రైతు రుణమాఫి సంబరాలలో భాగంగా గురువారం యాలాలలోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమానికి హజరైన ఎంఎల్ఏ సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించిన విడియో కాన్ఫరెన్స్‌కు పాల్గోన్నారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఎంఎల్ఏ మాట్లాడుతూ రైతులను రాజుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమన్నారు. ఎన్ని కల్లో ఇచ్చి మాట ప్రకారం ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి రైతు రుణమాఫి రైతుపక్షపాతిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఒ శ్రీనివాస్‌రావు, రాష్ట్ర వైశ్య కార్పోరేషన్ చైర్‌పర్సన్ కల్వ సుజాత, పిఏసిఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు కరణం పురుషోత్తమరావు, అక్బర్‌బాబ నాయకులు పాల్గొన్నారు.

# క్రీడ

## టీమ్ఇండియా శ్రీలంక పర్యటన...

### వన్డే కెప్టెన్‌గా రోహిత్, టీ20 సారథిగా సూర్యకుమార్




త్వరలో భారత జట్టు శ్రీలంక పర్యటనకు వెళ్లనుంది. ఆతిథ్య జట్టుతో మూడు టీ20లు, మూడు వన్డేలు ఆడనుంది. ఈ సిరీస్‌ల కోసం సెలక్షన్ కమిటీ జట్లను ప్రకటించింది. కొత్త ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ జట్టు ఎంపికపై సుదీర్ఘంగా సమాలోచనలు జరిపారు. రోహిత్ శర్మ వన్డేలకు అందుబాటులోకి వచ్చాడు. దీంతో అతడికే కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు. ఇక సూర్యకుమార్ యాదవ్‌ను టి20 జట్టుకు సారథిగా నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల జింబాంబ్వేతో టీ20 సిరీస్‌కు కెప్టెన్‌గా వ్యవహరించిన శుభ్‌మన్ గిల్‌ను ఈ టూర్‌లో రెండు సిరీస్‌లకు వైస్ కెప్టెన్‌గా నియమించారు. వ్యక్తిగత కారణాల వల్ల లంకతో వన్డే సిరీస్‌కు హార్దిక్ పాండ్య దూరంగా ఉంటున్నాడు. కోచ్ గంభీర్ రిక్వెస్ట్ చేయడంతో సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ శ్రీలంకతో వన్డే సిరీస్‌కు అందుబాటులో ఉండనున్నారు. అయితే, టీ20లకు కెప్టెన్‌గా నియమించిన సూర్యకుమార్ యాదవ్‌ను వన్డే జట్టులోకి తీసుకోకపోవడం గమనార్హం. దేశవాళీ క్రికెట్‌కు దూరంగా ఉండి సెంట్రల్ కాంట్రాక్ట్ కోల్పోయిన శ్రేయస్ అయ్యర్ ఈ సిరీస్‌తో పునరాగమనం చేస్తున్నాడు. యువ ఆటగాళ్లు రియాన్ పరాగ్, హర్షిత్ రాణాలకు తొలిసారి వన్డే జట్టుకు ఎంపికయ్యారు. ఇటీవల జింబాబ్వేతో టీ20 సిరీస్‌లో అదరగొట్టిన అభిషేక్ శర్మ, రుతురాజ్ గైక్వాడ్‌లకు సెలక్టర్లు మొండిచేయి చూపారు. పల్లెకెలె వేదికగా శ్రీలంకతో భారత్.. జులై 27, 28, 30 తేదీల్లో మూడు టీ20లు, కొలంబోలో ఆగస్టు 2, 4, 7 తేదీల్లో వన్డే మ్యాచ్‌లు ఆడనుంది.

**టీ20 జట్టు:** సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, రింకు సింగ్, రియాన్ పరాగ్, రిషభ్ పంత్ (వికెట్ కీపర్), సంజు శాంసన్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్య, శివమ్ దూబె, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, అర్ష్‌దీప్ సింగ్, ఖలీల్ అహ్మద్, మహ్మద్ సిరాజ్.

**వన్డే జట్టు:** రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), రిషభ్ పంత్ (వికెట్ కీపర్), శ్రేయస్ అయ్యర్, శివమ్ దూబె, కుల్‌దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, వాషింగ్టన్ సుందర్, అర్ష్‌దీప్ సింగ్, రియాన్ పరాగ్, అక్షర్ పటేల్, ఖలీల్ అహ్మద్, హర్షిత్ రాణా.

## అందుకే నా భార్యతో విడిపోతున్నా: హార్దిక్ పాండ్య



టీమిండియా స్టార్ క్రికెటర్ హార్దిక్ పాండ్య తన సతీమణి నటాషా స్టాంకోవిచ్‌తో విడిపోతున్నట్లు అధికారికంగా ప్రకటించాడు. పరస్పర అంగీకారంతో నాలుగేళ్ల తమ బంధానికి ముగింపు పలుకుతున్నామని సోషల్ మీడియా వేదికగా వెల్లడించాడు. నటాషా తన కుమారుడు అగస్త్యను తీసుకొని ముంబయి నుంచి విడిచిన కొన్ని గంట్లోనే హార్దిక్ ఈ విషయాన్ని తెలిపాడు. ''నాలుగు సంవత్సరాల పాటు కలిసి ఉన్న తర్వాత నటాషా, నేను విడిపోవాలని పరస్పర అంగీకారంతో నిర్ణయించుకున్నాం. కలిసి ఉండటానికి సాధ్యమైనంతగా ప్రయత్నించాం. ఇద్దరి ప్రయోజనాల కోసం ఈ నిర్ణయం తీసుకున్నాం. ఎన్నో మధుర క్షణాల అనంతరం, కుటుంబం ఏర్పడిన తర్వాత విడిపోవడం కఠిన నిర్ణయమే''. 'ఆగస్త్య మా ఇద్దరితోనూ ఉంటాడు. అతని సంతోషం కోసం సహ తల్లిదండ్రులుగా మేం అండగా ఉంటాం. ఈ కష్టమైన సమయంలో మా గోప్యతకు సహకరించాలని, మాకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నాం'' అని హార్దిక్/నటాషా ట్యాగ్ లైన్‌తో హార్దిక్ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశాడు. దాదాపు ఏడేళ్ల క్రితం ముంబైలోని ఓ హోటల్‌లో హార్దిక్‌నటాషాకు పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం స్నేహంగా, ఆ తర్వాత ప్రేమగా మారింది. 2018లో హార్దిక్ పాండ్య తన పుట్టినరోజు సందర్భంగా ఇచ్చిన వేడుక తర్వాత వీరిద్దరూ ప్రేమలో ఉన్నట్లుగా వార్తలు మొదలయ్యాయి. ఓ ఏడాది తర్వాత హార్దిక్ తన బెస్ట్ ఫ్రెండ అంటూ సోషల్ మీడియాలో నటాషా పేర్కొంది. హార్దిక్‌కు కొనియాడుతూ పోస్ట్‌లు పెట్టింది. 2020 జనవరి 1న నటాషా ప్రేమను గెలుచుకున్నట్లు హార్దిక్ అధికారికంగా ప్రకటించాడు. సముద్ర జలాల మధ్య నటాషాను ప్రపోజ్ చేసిన వీడియోను షేర్ చేశాడు. ఆ తర్వాత హార్దిక్‌నటాషా డేటింగ్‌లో ఉన్నారు. ఆ ఏడాది లాక్‌డౌన్‌లో తాము తల్లిదండ్రులు అయ్యామని తెలిపారు. 2020 జులైలో ఆగస్త్యకు జన్మనిచ్చారు. అయితే వారిద్దరు వివాహాన్ని మాత్రం ఆలస్యంగా చేసుకున్నారు. 2023 ఫిబ్రవరి 13న పెళ్లిచేసుకున్నారు.



## ఐసిసికి రూ.167 కోట్ల నష్టం!

ఇటీవల ముగిసిన టీ20 ప్రపంచకప్‌నకు అమెరికా, వెస్టిండీస్ సంయుక్తంగా ఆతిథ్యం ఇచ్చిన సంగతి తెలిసిందే. టోర్నీలో ఎక్కువ మ్యాచ్‌లు యుఎస్‌ఏలోనే నిర్వహించారు. క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా చూసే భారత్, పాకిస్థాన్ మ్యాచ్ న్యూయార్క్ వేదికగా జరిగింది. అయితే, టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లను అమెరికాలో నిర్వహించడం వల్ల ఐసిసికి రూ.167 కోట్ల నష్టం వచ్చినట్లు సమాచారం. శుక్రవారం కొలంబోలో ప్రారంభం కానున్న ఐసిసి వార్షిక సదస్సులో ఈ అంశంపై ప్రధాన చర్చ జరగనున్నట్లు తెలుస్తోంది. కొలంబోలో జరిగే సమావేశంలో ఐసీసీ ఛైర్మన్ పదవి విషయంపైనా చర్చించే అవకాశాలున్నాయి. బిసిసిఐ కార్యదర్శి జై షా.. ఐసిసి ఛైర్మన్ పదవి రేసులో ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం న్యూజిలాండ్‌కు చెందిన గ్రెగ్ బార్క్‌లే ఐసిసి ఛైర్మన్‌గా కొనసాగుతున్నాడు. ఆయన్ని 2025 వరకు కొనసాగించే అవకాశాలు లేకపోలేదు. కానిపక్షంలో జై షా ఛైర్మన్ పదవిని చేపట్టే ఆస్కారముంది. 'బిసిసిఐ కార్యదర్శిగా జై షా పదవీకాలం 2025లో ముగుస్తుంది. నిబంధనల ప్రకారం ప్రస్తుత ఐసిసి ఛైర్మన్ బార్క్‌లే డిసెంబరు 2024 నుంచి డిసెంబర్ 2026 వరకు మూడో టర్మ్ కొనసాగేందుకు వీలుంది. బిసిసిఐ కార్యదర్శిగా పదవీకాలం ముగిసిన తర్వాత 2025లో జై షా ఐసిసి పగ్గాలు అందుకుంటాడో, లేదో తెలీదు. ఐసిసి వార్షిక సమావేశంలో జరిగే చర్చల అనంతరం దీనిపై స్పష్టత వచ్చే అవకాశముంది'' అని ఐసిసి వర్గాలు తెలిపాయి.



## డిసెంబర్‌లో విష్ణు మంచు 'కన్నప్ప'

డైనమిక్ హీరో విష్ణు మంచు 'కన్నప్ప' ప్రాజెక్ట్ మీద దేశ వ్యాప్తంగా భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇటీవలె విడుదల చేసిన టీజర్తో కన్నప్ప క్రేజ్ మరింతగా పెరిగింది. కన్నప్ప ఓ విజువల్ వండర్లా ఉండబోతోందని అందరికీ అర్థమైంది. సినిమాలోని యాక్షన్ సీక్వెన్స్, విజువల్స్ గురించి అందరూ మాట్లాడుకునేలా ఉండబోతోందని తెలుస్తోంది. ఇక కన్నప్ప ఎప్పుడెప్పుడు వస్తుందా? అని ప్రేక్షకులంతా ఎదురుచూస్తున్నారు. తాజాగా కన్నప్ప విడుదల గురించి విష్ణు మంచు మరోసారి క్లారిటీ ఇచ్చారు. కన్నప్ప చిత్రాన్ని ఈ ఏడాది డిసెంబర్లో విడుదల చేస్తామని ఇది వరకే ప్రకటించారు. తాజాగా మరోసారి ఈ విషయాన్ని విష్ణు మంచు నొక్కి చెప్పారు. ఈ మేరకు ఆయన వేసిన ట్వీట్ వైరల్ అవుతోంది. కన్నప్ప ఈ ఏడాది డిసెంబర్లోనే వస్తుందని చెప్పేశారు. ప్రస్తుతం విష్ణు మంచు ట్వీట్ నెట్టింట్లో తెగ ట్రెండ్ అవుతోంది. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద ఈ చిత్రాన్ని పద్మశ్రీ డా.మోహన్ బాబు నిర్మిస్తున్నారు. ఈ మూవీకి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. స్టీఫెన్ దేవస్సీ సంగీతాన్ని అందిస్తున్నారు. విజువల్ ట్రీట్ ఇచ్చేలా, ఇండియన్ స్క్రీన్ మీద మునుపెన్నడూ చూడనటువంటి గ్రాండియర్తో కన్నప్ప చిత్రం రానుంది. మోహన్ లాల్, అక్షయ్ కుమార్, ప్రభాస్, మోహన్ బాబు, బ్రహ్మానందం, ప్రీతి ముకుందన్, కాజల్ అగర్వాల్ వంటి భారీ తారాగణంతో తెరకెక్కిన ఈ చిత్రం నుంచి ఇక కంటిన్యూగా అప్డేట్లు రానున్నాయి. రీసెంట్గా విడుదల చేసిన శరత్ కుమార్ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంది. ఈ చిత్రంలో ఆయన నాథనాథుడిగా కనిపించనున్నారు.

# రీల్

### హిప్నటైజ్ చేస్తున్న గంగా ఎంటర్‌టైన్‌మెంట్

## 'శివం భజే' పాట 'రం రం ఈశ్వరం'



అంచనాల మధ్య ఆగస్టు 1న ప్రపంచవ్యాప్త విడుదలకి సిద్ధంగా ఉన్న గంగా ఎంటర్టైన్మంట్స్ 'శివం భజే' చిత్రం నుండి మొదటి పాట ఈ రోజు విడుదలైంది. 'రం రం ఈశ్వరం' అని మొదలయ్యే ఈ శివ స్తుతి పాట లిరికల్ వీడియోని సెన్సేషనల్ మ్యూజిక్ డైరక్టర్ తమన్ తన సామాజిక మాధ్యమం ద్వారా విడుదల చేసారు.

**'రం రం ఈశ్వరం హం పరమేశ్వరం**
**యం యం కింకరం వం గంగాధరం'**

అంటూ సాగే శివ స్తుతికి తగ్గట్టుగా హిప్నోటైజ్ చేసేలా మ్యూజిక్ సెట్ అవ్వడంతో ఈ పాట విడుదలైన కొంత సేపటికే అన్ని చోట్ల నుండి అద్భుతమైన స్పందన లభించింది. వివిధ వయసులు, ప్రాంతాలు, మతాల వారు కూడా ఈ పాట వింటుంటే శివ ధ్యానంలోకి జారినట్టుగా అనిపించడం, భక్తి తన్మయత్వంలో వెం ట్రుకలు నిక్క బొడుచుకున్నాయి అని చెబు తుండటంతో నిర్మాత మ హేశ్వర్ రెడ్డి మూలి చాలా సంతోషంగా ఉన్నారు. వికాస్ బడిస ట్యూన్ చేసిన ఈ పాటకి రచయిత పూర్ణాచారి సాహిత్యం అందించగా, సాయి చరణ్ పాడారు. కథలో కీలకమైన ఘట్టంలో రానున్న ఈ పాటకి తగ్గట్టుగా కట్టిపడేసే విజువల్స్ ఉంటాయని నిర్మాత తెలిపారు. అప్సర్ దర్శకత్వంలో తెరకక్కనున్న ఈ న్యూ ఏజ్ డివైన్ సస్పెన్స్ థ్రిల్లర్ చిత్రంలో హీరో హీరోయిన్లుగా అశ్విన్ బాబు, దిగంగనా సూర్యవంశీ నటించారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, 'చిత్రీకరణ పూర్తి చేసుకుని నిర్మాణానంతర కార్యక్రమాలు ఆఖరి దశలో ఉన్న మా 'శివం భజే' చిత్రం ఆగస్టు 1న బ్రహ్మాండమైన విడుదలకి సిద్ధమవుతుంది.



## ఆసుపత్రిలో చేరిన జాన్వీ కపూర్..

బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ ప్రస్తుతం నార్త్, సౌత్ లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మారింది. తన అందంతోపాటు అభినయంతోనూ జాన్వీ అభిమానులను అలరిస్తోంది. ఇక ఈ బ్యూటీ ప్రస్తుతం తెలుగులోనూ సాలిడ్ ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమైంది. జూ.ఎన్టీఆర్ సరసన 'దేవర' చిత్రంలో నటిస్తూనే, రామ్ చరణ్ నెక్ట్స్ మూవీని కూడా ప్రారంభించింది. ఇలా వరుసగా క్రేజీ చిత్రాలతో రానున్న జాన్వీ, అకస్మాత్తుగా ఆసుపత్రిలో చేరినట్లుగా తెలుస్తోంది. ఇటీవల అనంత్ అంబానీ, రాధికా మర్చెంట్‌ల వివాహవేడుకలో సందడి చేసిన జాన్వీ కపూర్ అనారోగ్యానికి గురైనట్లుగా తెలుస్తోంది. దీంతో ఆమెను ముంబైలోని ఓ ఆసుపత్రిలో జాయిన్ చేశారట. అయితే, ఆమె అనారోగ్యానికి ఫుడ్ పాయిజన్ కారణంగా తెలుస్తోంది. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారట. దీంతో ఆమెను డిశ్చార్జ్ చేయనున్నారు. ఇక జాన్వీ కపూర్ ఆసుపత్రిలో చేరిందనే వార్త తెలుసుకుని అభిమానులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. అయితే, ఆమె ప్రస్తుతం క్షేమంగానే ఉందని తెలియడంతో వారు ఊపిరిపీల్చుకున్నారు.

## ఇద్దరు సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా ప్రమాణం

### పూర్తిస్థాయిలో న్యాయమూర్తులు

### సుప్రీంకోర్టుకు తొలి మణిపూర్ న్యాయమూర్తి



**న్యూఢిల్లీ :** జమ్మూ కశ్మీర్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్ గురువారం నాడు సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేయడం ద్వారా అత్యున్నత న్యాయస్థానంలో మణిపూర్‌కు చెందిన తొలి న్యాయమూర్తిగా చరిత్ర సృష్టించారు. మద్రాస్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి మహదేవన్ కూడా ఇదే రోజు సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. సుప్రీం కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భారత ప్రధాన న్యాయమూర్తి డి.వై.చంద్రచూడ్ వారిరువురితో ప్రమాణం చేయించారు. వీరి చేరికతో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సహా 34 న్యాయమూర్తులతో పూర్తి స్థాయి న్యాయమూర్తులను కలిగి ఉంది. ఈ ఏడాది సెప్టెంబర్ 1వ తేదీన జస్టిస్ హిమాకోహ్లీ పదవీ విరమణ చేసేంత వరకు పూర్తి స్థాయిలో 34 మంది సుప్రీం కోర్టు న్యాయమూర్తులు కొనసాగనున్నారు. ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ నవంబర్ 10న పదవీ విరమణ చేయనున్నారు. జస్టిస్ ఎ.ఎస్.బొప్పన, జస్టిస్ అనిరుద్ధ బోస్‌ల పదవీ విరమణతో ఏర్పడిన రెండు ఖాళీలు గురువారం భర్తీ అయ్యాయి. ఈ నెల 16న సుప్రీం కోర్టు కొలీజియం సిఫార్సులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది.

## మళ్లీ తెరుచుకున్న పూరీ రత్న భాండాగారం



**న్యూఢిల్లీ :** ఒడిశా పూరీలోని 12వ శాతాబ్దపు జగన్నాథ ఆలయలోని రత్న భాండాగారాన్ని గురువారం నాడు మరోసారి తెరిచారు. అందులోని విలువైన వస్తువులను తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్‌లోకి తరలిచేందుకు గదిని తెరవడం వారంలో ఇది రెండవసారి అని అధికారులు తెలి పారు. ఈ నేపథ్యంలో ఉదయం 9.51 గంటలకు ట్రెజరీని తెరిచామని చెప్పా రు. ఆ గదిని తెరుస్తున్న కారణంగా భక్తుల ప్రవేశాన్ని నిలిపివేశారు. రత్న భాండాగారంలోని ఆభరణాలను తరలించేందుకు ఒడిశా ప్రభుత్వం ఏర్పాటు చేసిన సూపర్‌వైజరీ కమిటీ సభ్యులు ముందుగా జగన్నాథుడికి పూజలు నిర్వ హించిన అనంతరం గదిలోకి ప్రవేశించారు. గదిలోకి వెళ్లే ముందు సూపర్‌వైజరీ కమిటీ చైర్మన్, మీడియాతో మాట్లాడారు. 'ఖజానా లోపలి గదిలో భద్రపరిచిన విలువైన వస్తువుల తరలింపు సజావుగా పూర్తి చేసేందుకు భగవంతుడి ఆశీస్సులు కోరాం' అని వెల్లడించారు. వాటి తరలింపు గురువారం పూర్తికాకపోతే.. నిబంధనల ప్రకారం ఆ ప్రక్రియను కొనసాగిస్తామని పూరీ కలెక్టర్ తెలిపారు. ఆలయం చుట్టూ సిసిటివి కెమెరాలు, భద్రతా సిబ్బందిని మోహరించారు. అత్యవసర పరిస్థితుల్ని ఎదుర్కొనేలా ప్రత్యేక బృందాలను అందుబాటులో ఉంచారు. కాగా, 46 ఏళ్ల తర్వాత ఆభరణాల లెక్కింపునకు శ్రీకారం చుట్టడంతో గత ఆదివారం తర్వాత గురువారం మరోసారి రత్న భాండాగారం తెరుచుకుంది. నాలుగు దశాబ్దాల సుదీర్ఘ విరామం తర్వాత గత ఆదివారం మధ్యాహ్నం మూడో రహస్య గదిని తెరిచారు. తొలుత ఆ గది తలుపులు..అక్కడున్న మూడు తాళం చెవులతోనూ తెరుచుకోలేదు. దీంతో మేజిస్ట్రేట్ సమక్షంలో తాళాలు పగలగొట్టి లోపలికి వెళ్లారు. హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బిశ్వనాథ్ రథ్ అధ్యక్షతన శ్రీక్షేత్ర పాలనాధికారి అరవింద పాఢి, పూరీ కలెక్టర్ సిద్ధార్థ్ శంకర్ స్వయిన్, మరో 8 మంది ఇతర ప్రతినిధులు భాండాగారం లోపలికి వెళ్లిన సంగతి తెలిసిందే. మూడో రహస్య గదిని చివరిసారిగా 1978లో తెరిచారు.

## నిరుద్యోగ భారతం



### 2 వేల పోస్టులకు 25వేల మంది

### లగేజీ మోసే ఉద్యోగానికి బారులు తీరిన పట్టభద్రులు

### దేశ ఆర్థిక రాజధాని సాక్షిగా కళ్లకుకట్టిన యువత దుస్థితి

**ముంబై:** దేశంలో రోజురోజుకూ నిరుద్యోగం పెరిగిపోతోంది. డిగ్రీలు, పీజీలు చదువుకున్నవారికి సైతం ఉద్యోగాలు దొరక్క కూలీలుగా మారిపోతున్న పరిస్థితులు నెలకొన్నాయి. ఆర్థిక రాజధాని ముంబై సాక్షిగా దేశంలో నిరుద్యోగం ఏ స్థాయిలో విలయతాండవం చేస్తున్నదో ఓ ఘటన కళ్లకు కట్టింది. మంగళవారం సాయంత్రం ముంబైలో జరిగిన ఓ ఘటన సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎయిర్ ఇండియా ఎయిర్‌పోర్ట్ సర్వీసెస్ లిమిటెడ్ 2,216 గ్రౌండ్ హ్యాండ్లింగ్ సర్వీ సెస్ పోస్టులకు నియామక ప్రకటన ఇచ్చింది. ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థులు దేశంలోని ప్రధాన విమానాశ్రయాల్లో పనిచేయాల్సి ఉంటుంది. ఉద్యోగంలో భాగంగా చేయాల్సిన పని ఏంటంటే... విమానం నుంచి లగేజ్, కార్గో, ఫుడ్ సప్లయ్‌ను లోడింగ్, అన్ లోడింగ్ చేయడం. ఒక్కో విమానం నుంచి ఈ లోడింగ్, అన్ లోడింగ్‌కు ఐదుగురు లోడర్స్ అవసరం ఉంటుంది. ఎయిర్ పోర్ట్ లోడర్స్ వేతనం రూ.20 వేల నుంచి రూ.25 వేల వరకూ ఉంటుంది. అయితే... ఈ ఉద్యోగంలో పనిచేసే వారిలో ఎక్కువ మంది అలవెన్సుల కోసం ఓవర్ టైం పనిచేసి రూ.30 వేల వరకూ సంపాదిస్తుంటారు. ఈ ఉద్యోగాలను హ్యాండీమెన్ పోస్టులు అని కూడా అంటారు. ఈ ఉద్యోగాలకు ఇంటర్ ఉత్తీర్ణులవడంతో పాటు శారీరకంగా కూడా అభ్యర్థులు దఢంగా ఉండాలి. ఈ ఉద్యోగాల కోసం పీజీలు చేయాల్సినంత పనిలేదు. ఈ ఉద్యోగాలు భర్తీ చేసేందుకు 2,216 పోస్టులకు నోటిఫికేషన్ ఇస్తే 25వేల మందికి పైగా నిరుద్యో గులు వీటి కోసం క్యూ కట్టారు. ముంబైలోని రిక్రూట్‌మెంట్ ఆఫీస్ ముందు తిండీతిప్పలు మానేసి ఉద్యోగం కోసం గంటల పాటు నిరీక్షించారు. వీళ్లలో కొందరు అస్వస్థత గురయ్యారు కూడా. పరిస్థితి ఎలా ఉందంటే.. ఎంకామ్, బీబీఏ, బీకాం చదివిన పట్టభద్రులు కూడా హ్యాండీమెన్ పోస్టుల కోసం రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో జాబ్ సంపాదించేందుకు ముంబై కలినా విమానాశ్రయం ముందు పడిగాపులు కాశారు. కౌంటర్ల వద్ద ముందుగా దరఖాస్తులు సమర్పించాలన్న తాపత్రయంలో అభ్యర్థులు ఒకరికొకరు తోసుకోవడంతో తొక్కిసలాట జరిగినంత పనైంది. దీంతో పోలీసులు వచ్చి నియంత్రించారు. 400 కిలోమీటర్ల దూరం నుంచి కూడా ఈ ఉద్యోగాల కోసం ముంబైకి వచ్చిన అభ్యర్థులు కూడా ఉన్నారంటే నిరుద్యో గం యువతకు ఎంతటి శాపంగా మారిందో అర్థం చేసుకోవచ్చు. చదివిన చదువుకు తగిన ఉద్యో గం లేక ర్యాపిడో, స్విగ్గీ, జొమాటో వంటి సంస్థలకు డెలివరీ బాయ్స్‌గా వెళుతున్న వాళ్లు మన దేశంలో ఎందరో ఉన్నారు. ఈ ఒక్క ఘటనే కాదు. సరిగ్గా కొన్ని రోజుల క్రితం ఇలాంటి ఘటనే గుజరాత్ లోని బరుచ్ జిల్లాలోని అంక్లేశ్వర్‌లో వెలుగుచూసింది. 10 పోస్టుల కోసం 1,800 మందికి పైగా నిరుద్యో గయువత ఒక ప్రైవేట్ సంస్థముందు తొక్కుకుంటూ, తోసుకుంటూ కనిపించారు. అంతమంది ఒకేసారి తోసుకోవడంతో ఆఫీస్ రైలింగ్ కూలిపోయింది. అదష్టవశాత్తూ ఆ రైలింగ్ తక్కువ ఎత్తులో ఉండటం వల్ల ఎవరికీ ఏం కాలేదు. దేశంలోనే అభివద్ధి చెందిన ప్రాంతాలుగా చెప్పుకునే ముంబై, గుజరాత్‌లోనే నిరుద్యో గం ఈ స్థాయిలో ఉందంటే ఇక మిగిలిన రాష్ట్రా ల్లో నిరుద్యోగ యువత పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అయితే వైరల్ అవుతున్న ఈ వీడియోపై ఎయిర్ ఇండియా ఇంకా స్పందించలేదు.

**400 కి.మీ. ప్రయాణించి ఇంటర్వ్యూ కోసం వచ్చా....**

ఉద్యోగ ఇంటర్వ్యూ కోసం 400 కిలోమీటర్ల దూరం నుంచి వచ్చిన బుల్దానా జిల్లా (మహారాష్ట్ర)కు చెందిన ప్రథమేశ్వర్ మాట్లాడుతూ... ''నేను హ్యాండీమ్యాన్ పోస్టుకు దరఖాస్తు చేయడానికి వచ్చాను. వారు 22,500 జీతం అందిస్తున్నారు'' అని చెప్పాడు. ప్రథమేశ్వర్ బీబీఏ రెండో సంవత్సరం చదువుతున్నాడు. ఉద్యోగం వస్తే చదువు మానేస్తావా అని ప్రశ్నించగా... 'ఏం చేస్తాం... ఈ స్థాయిలో నిరుద్యోగం ఉంది... మరిన్ని ఉద్యోగావకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను' అని బదులిచ్చారు.

**బీఏ పూర్తి చేసిన డిగ్రీని కలిగి ఉన్న మరో ఔత్సాహికుడు ఏమన్నాడంటే...** తనకు హ్యాండీమ్యాన్ పని గురించి పెద్దగా తెలియదని, అయితే తనకు బతకడానికి ఉద్యోగం కావాలి అని చెప్పాడు. మరో అభ్యర్థి రాజస్థాన్‌లోని అల్వార్ నుంచి ముంబైకి వచ్చాడు. అతను ఎంకామ్ డిగ్రీని కలిగి ఉన్నాడు. కానీ ప్రాథమిక విద్య అవసరం ఉన్న ఈ ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకున్నాడు. 'నేను గవర్నమెంట్ జాబ్ ఎగ్జామ్స్ కి ప్రిపేర్ అవుతున్నాను, ఇక్కడ జీతం బాగుంటుందని ఎవరో చెప్పారు. అందుకే వచ్చాను' అని తెలిపాడు.

**మోదీ పాలనలో నిరుద్యోగ పరిస్థితి దారుణం: కాంగ్రెస్**

ముంబై విమానాశ్రయం వద్ద నిరుద్యోగులు వేల సంఖ్యలో బారులు తీరడంపై కాంగ్రెస్ పార్టీకి చెందిన ముంబై నార్త్‌సెంట్రల్ ఎంపీ వర్ష గైక్వాడ్ స్పందిస్తూ... మోదీ పదేళ్ల ఏలుబడిలో నిరుద్యోగ పరిస్థితి దారుణంగా మారిందని తెలిపారు. మన దేశ యువకులు రష్యా, ఇజ్రాయిల్ కోసం యుద్ధాలు చేయడానికి సైతం సిద్ధంగా ఉన్నారన్నారు. ''ఎక్కడైనా ఉద్యోగాల గురించి ప్రకటన వెలువడితే... వేలాది మంది వస్తున్నారు... తొక్కిసలాట జరుగుతుందనే భయం కలుగుతోంది'' అని ఆమె ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. హిందీ పోస్ట్‌లో పేర్కొంది.

## అప్పుల భారంతో కొట్టుమిట్టాడుతున్నా ఉచిత పథకాలా? : రౌత్

**ముంబయి :** లోక్‌సభ ఎన్నికల్లో అధికార పార్టీలకు ఎదురుదెబ్బ తగలడంతో రాష్ట్రం రూ.8 లక్షల కోట్ల అప్పుల భారంతో కొట్టుమిట్టాడుతున్నప్పటికీ మహారాష్ట్రలోని మహాయుతి ప్రభుత్వం ఉచితాలను ప్రకటిస్తోందని శివసేన (యుబిటి) నాయకుడు సంజయ్ రౌత్ గురువారం ఆరోపించారు. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే యువతకు ఉద్యోగ శిక్షణ, స్టయిఫండ్ పథకాన్ని ప్రకటించారు. దీనికి తాత్కాలికంగా 'లడ్కా భావు' యోజన అని పేరు పెట్టారు. అర్హులైన మహిళల కోసం ప్రభుత్వం నెలవారీ ఆర్థిక సహాయ పథకాన్ని ప్రవేశపెట్టిన కొద్ది రోజుల తర్వాత ఈ పథకాన్ని ప్రకటించారు. అయితే తాజాగా ప్రకటించిన పథకంపై గురువారం రౌత్ స్పందించారు. రాష్ట్ర బడ్జెట్‌లో ప్రకటించిన 'ముఖ్యమంత్రి మాఝీ లడ్కీ బహిన్' పథకం కింద, 21–60 సంవత్సరాల వయస్సు గల వివాహితులు, విడాకులు పొందినష నిరాశ్రయులైన మహిళలకు నెలకు రూ. 1,500 అందజేస్తారు, ఈ పథకానికి లబ్ధిదారుల కుటుంబ వార్షిక ఆదాయం రూ. 2.5 లక్షలకు పరిమితం చేశారు. 'మహిళలకు నెలకు రూ. 1,500 అందించడానికి మధ్యప్రదేశ్ ప్రభుత్వ (లాడ్లీ బెహనా) పథకాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం కాపీ చేయడగా, లడ్కా భావు పథకం కింద, 12వ తరగతి పాసైన పురుషులకు రూ. 6,000, నిరుద్యోగ గ్రాడ్యుయేట్లకు రూ. 10,000 లభిస్తాయి. మహిళలు రూ. 1500 ఎందుకు తీసుకోవాలి... ఈ మొత్తంతో వారు తమ ఇంటిని నడపగలరా అని రౌత్ ప్రశ్నించారు. రాష్ట్రానికి ఇప్పటికే రూ.8 లక్షల కోట్ల అప్పు ఉందని, ఇదేమీ చిన్న మొత్తం కాదని ఆయన అన్నారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు అధికార మహాయుతి కూటమి మహారాష్ట్రలో ప్రతిపక్షాలు 10 పార్లమెంటు స్థానాలను కూడా గెలుచుకోలేవని చెబుతుండేవి, అయితే మహా వికాస్ అఘాడీ(ఎంవిఎ) 31 స్థానాలను కైవసం చేసుకున్నట్లు ఆయన చెప్పారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్ష ఎంవిఎ 280 (మొత్తం 288 సీట్లలో) కైవసం చేసుకుంటుందని రౌత్ పేర్కొన్నారు. ఎంవిఎపై ఇంకా ఎలాంటి ఫార్ములా ఖరారు కాలేదని, ప్రస్తుతం మొత్తం 288 అసెంబ్లీ నియోజకవర్గాలను బేరీజు వేసుకుంటున్నామని, ఏ స్థానంలో ఎవరు పోటీ చేయాలనేది అంతా కలిసి కూర్చుని నిర్ణయిస్తామని చెప్పారు.

## పొత్తులే బిజెపి కొంప ముంచాయ్

### అజిత్ ఎన్‌సీపీతో పొత్తును ప్రజలు విశ్వసించలేదు

### లోక్‌సభ ఫలితాలపై ఆర్ఎస్ఎస్



**ముంబై:** లోక్‌సభ ఎన్నికల్లో పొత్తులే బిజెని దెబ్బతీశాయని కాషాయ పార్టీ సిద్ధాంత సంస్థ ఆర్ఎస్ఎస్ చెప్పుకొచ్చింది. అయితే వీధుల్లోని ప్రజల గొంతులను ప్రధాని మోదీ వినడం లేదని, మరోపక్క ఇతర పార్టీల నుంచి చేరికలు అసలుకే ఎసరు తెచ్చిపెట్టిందని తెలిపింది. లోక్‌సభ ఎన్నికలలో మహారాష్ట్రలో బిజెపిపేలవమైన పనితీరుకు ఎన్‌సీపీని నిందించడానికి ఆర్ఎస్ఎస్‌కు చెందిన మరాఠీ వారపత్రిక ప్రయత్నించింది. అజిత్ పవార్ నేతత్వంలోని పార్టీతో చేతులు కలిపిన తర్వాత ప్రజల మనోభావాలు పూర్తిగా కాషాయ బిజెపికి వ్యతిరేకంగా ఉన్నాయని పేర్కొంది. దాని ప్రకారం, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సీపీ) తో చేతులు కలిపే పార్టీ చర్యను తాము ఆమోదించడం లేదని బిజెపి సభ్యులు, దానితో సంభాషించిన ఇతరులు చెప్పారు. పార్టీ శ్రేణుల్లో నెలకొన్న అశాంతి కేవలం 'మంచుకొండ పర్వతం కొన' మాత్రమేనని పేర్కొంది. నిర్ణయాధికారం, పాలనలో సమన్వయం, పార్టీ కార్యకర్తలకు ఇచ్చిన ప్రాముఖ్యత మధ్య ప్రదేశ్‌లో లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి క్లీన్‌స్వీప్ చేయడంలో దోహదపడిందని కూడా తెలిపింది. లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రలోబిజెపిసీట్ల సంఖ్య 23 నుంచి తొమ్మిదికి తగ్గింది. దాని మిత్రపక్షం ఏక్‌నాథ్ షిండే నేతత్వంలోని శివసేన ఏడు స్థానాలను గెలుచుకుంది. మరో మహాయుతి పక్షం... అజిత్ పవార్‌కు చెందిన ఎన్‌సీపీ కేవలం ఒక్క సీటు మాత్రమే గెలుచుకోగలిగింది. శివసేన (యూబీటీ), ఎన్‌సీపీ (ఎస్‌పీ), కాంగ్రెస్‌తో కూడిన ప్రతిపక్ష మహా వికాస్ అఘాడి (ఎంవీఏ) 48 స్థానాలకు గాను 30 స్థానాలను గెలుచుకోవడం ద్వారా మెరుగైన పనితీరు కనబరిచింది. బిజెపికి చెందిన సైద్ధాంతిక సంస్థ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) కు అనుబంధ వారపత్రిక 'వివేక్' ముంబై, కొంకణ్, పశ్చిమ మహారాష్ట్ర నుంచి 200 మందికి పైగా వ్యక్తులపై అనధికారిక సర్వే ఆధారంగా ఒక కథనాన్ని ప్రచురించింది. లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి ఓటమికి గల కారణాలను అందులో పేర్కొంది. 'బీజేపీలో లేదా సంస్థలకు (సంఘ్ పరివార్) అనుబంధంగా ఉన్న దాదాపు ప్రతి వ్యక్తి ఎన్‌సీపీ (అజిత్ పవార్ నేతత్వంలోని) తో బిజెపి పొత్తు పెట్టుకోవడాన్ని తాను ఆమోదించడం లేదని ఉదహరించింది. ఒకరిపై ఒకరు చిన్న చిన్న ఫిర్యాదులతో సంబంధం లేకుండా హిందూత్వ ఉమ్మడి అనుసంధానం కారణంగా శివసేనతో బిజెపిపొత్తు ఎప్పుడూ సహజంగానే భావించబడింది. ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రేపై అప్పటి ఎంవీఏ మంత్రి ఏక్‌నాథ్ షిండే తిరుగుబాటును ప్రజలు అంగీకరించారు. ఇది ప్రభుత్వాన్ని పడగొట్టింది. ఆ తర్వాత షిండేకు బిజెపిమద్దతు ఇచ్చిందని, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో ఎమ్మెల్యేలు ఆయనకు మద్దతిచ్చి రాష్ట్ర ముఖ్యమంత్రిని చేశారని కథనం పేర్కొంది. ఒక సంవత్సరం తరువాత, అప్పటి ప్రతిపక్ష నాయకుడు అజిత్ పవార్ తన పార్టీ ఎమ్మెల్యేలు, కార్యకర్తల మద్దతును ప్రకటించి రాష్ట్ర ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా చేరారు. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ), శాసన సభ స్పీకర్ తరువాత ఆయన వాదనలను సమర్థించారు. అయితే ఎన్‌సీపీతో చేతులు కలిపిన తర్వాత సెంటిమెంట్‌లు పార్టీకి (బీజేపీ) పూర్తిగా వ్యతిరేకంగా ఉన్నాయి. ఎన్‌సీపీ కారణంగా రాజకీయ అంకగణితం దానికి విరుద్ధంగా ఉన్నప్పుడు పార్టీ భవిష్యత్తు ప్రణాళికలపై కూడా ప్రశ్న తలెత్తుతుంది' అని పేర్కొంది. గతంలో అతల్ బిహారీ వాజ్‌పేయి రూపంలో లేదా గోపీనాథ్ ముండే, ప్రమోద్ మహాజన్, నితిన్ గడ్కరీ, రాష్ట్ర స్థాయిలో లబ్ధి పొందిన నాయకులను తీర్చిదిద్దే సంస్థాగత ప్రక్రియను పూర్తిగా విస్మరించి, ఇతర పార్టీల నుంచి నాయకులను చేర్చుకునే దుస్థితి బిజెపికి వచ్చింది. దేవేంద్ర ఫడ్నవీస్. వారంతా వినయపూర్వకమైన పార్టీ కార్యకర్తలని, తర్వాత నాయకులుగా మారారని, ఈ విషయం తమకు ఎప్పటినుంచో తెలుసని కథనం పేర్కొంది. సోషల్ మీడియాలో హిందుత్వ ప్రచారం చేసే వారిపై కొందరు చర్యలు తీసుకోవడంతో పార్టీ కార్యకర్తల్లో కలవరం పెరిగింది. తమ అభిప్రాయాలకు పార్టీలో విలువ ఉంటుందా లేదా అనే ఆలోచన కూడా కార్యకర్తల్లో మొదలైందని తెలిపింది. జూన్ 4న లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత, ఆర్ఎస్ఎస్‌కు సంబంధించిన వారపత్రిక 'ఆర్గనైజర్' ఎన్నికల ఫలితాలు తమ 'బబుల్' లో సంతోషంగా ఉన్నందున, బిజెపి కార్యకర్తలు, చాలా మంది నాయకులకు 'అతి విశ్వాసం' ఉన్నవారికి వాస్తవ తనిఖీగా వచ్చాయని పేర్కొంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకాశాన్ని ఆస్వాదిస్తున్నారు కానీ వీధుల్లో గొంతులు వినడం లేదని వెల్లడించింది. ఆర్ఎస్ఎస్ బిజెపికి 'క్షేత్ర శక్తి' కానప్పటికీ, ఎన్నికల పనిలో వారి సహకారం కోరుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు దాని 'స్వయంసేవకులు' (వాలంటీర్లు) వద్దకు చేరుకోలేదని కూడా పత్రికలో ఒక కథనం పేర్కొంది.